తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
1-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 152 పేజీలు: 10+4 వెల: 6.50

# ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పండుగలు ప్రారంభం

## రూ.7,000ల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో తొలి పండుగ నేడు

### ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి మూడవ సంతకం
### చారిత్రాత్మక నిర్ణయం.. ఇకపై రూ.4000 పింఛను

"నేడు మీరు అందుకుంటున్న రూ.4000లో మన ప్రభుత్వ హయాంలో పెంచిందే రూ.2875 అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను"

"గత ప్రభుత్వం విడతల వారీ పెంపు అంటూ చేసిన మోసంతో ఒక్కొక్కరికి రూ.32000 నష్టం"





| జూలై నెల పింఛను | + | ఏప్రిల్, మే, జూన్ నెల పింఛను పెంపు | = | మొత్తం |
|---|---|---|---|---|
| రూ. 4000 | | రూ. 3000 | | రూ. 7000 |

### పేదలకు అండగా "ఎన్టీఆర్ భరోసా"

- 28 వర్గాలకు చెందిన 65,18,496 మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ
- దేశ చరిత్రలో తొలిసారిగా ఒకే రోజు పింఛన్ల కోసం రూ.4408 కోట్ల పంపిణీ
- పెరిగిన పింఛన్లతో ప్రభుత్వంపై ప్రతి నెల అదనపు భారం రూ.819 కోట్లు.
- గడచిన మూడు నెలలకు పెంచిన పింఛను కోసం చేస్తున్న ఖర్చు రూ.1650 కోట్లు
- వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు రూ.3000 నుంచి రూ.4000లకు పెంపు
- దివ్యాంగులకు ఎన్నడూ లేని విధంగా పింఛను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంపు
- తీవ్రమైన అనారోగ్యంతో వీల్ చైర్ లేదా మంచానికి పరిమితమైన వారికి పింఛను రూ.5 వేల నుంచి ఏకంగా రూ.15000లకు పెంపు
- కిడ్నీ, కాలేయం, తలసేమియా బాధితులకు రూ. 5 వేల నుండి రూ.10,000లకు పెంపు
- కుష్ఠువ్యాధి కారణంగా వైకల్యం పొందిన వారికి నెలకు రూ. 6 వేలు

## ఇకపై నెలనెలా 1వ తేదీన ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ

## మీ భద్రత – మా బాధ్యత



వెంకయ్య నాయుడిపై రూపొందించిన 'మహానేత' పుస్తకాన్ని ఆదివారం వర్చువల్‌గా ఆవిష్కరించిన ప్రధాని మోడీ

# పెన్షన్ల పంపిణీ

>> అధికారులు డౌన్లోడు చేసుకోవాలని చెప్పారు. ఫించన్ల పంపిణీకి గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు అవసరమైన ఇతర విభాగాల సిబ్బందిని కుడా వినియోగించుకోవాలన్నారు.

**నేడు పెనుమాకలో పెన్షన్లను పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై1వ తేదిన ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో పెనుమాకలో ఉదయం 6గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు, ప్రజలతో ముచ్చటిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65,18,496 మంది లబ్ధిదారులకు రూ.4,408 కోట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా స్వయంగా సిఎం కుడా ఫించన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు.



ఆదివారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వింటున్న కేంద్రమంత్రి జెపి నడ్డా. బిజెపి ఎంపి బన్సూరి స్వరాజ్ తదితరులు

# సమస్యలకు తక్షణ పరిష్కారం!

>> మలను ప్రోత్సహిస్తామన్నారు. అటవీ సంపదను కాపాడి, పచ్చదనాన్ని పెంచుతామని చెప్పారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. చలనచిత్ర రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతా మని వివరించారు. సిని పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, ఆ రంగంలో యువత ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని పవన్ కల్యాణ్ హామీని ఇచ్చారు. విశాఖ ఎజెన్సీలో మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభి వృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థకు మహర్దశను కల్పిస్తా మన్నారు. జూలై1 నుంచి తన సొంత నియోజక వర్గం పిఠాపుర వెళ్తున్నారు. జూలై1 నుంచి మూడవ తారీఖు వరకు ఆయన అక్కడే ఉంటారు. ఆదివారం ఉదయం హైదారాబాద్ నుంచిరాజమండ్రికి చేరుకుంటారు. రోడ్డు మార్గంలో గొల్లప్రోలులో ఫించను పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం చేబ్రోలు నివాసానికి చేరుకుంటారు. పిఠాపురం నాయకులతో, వీర మహిళలతో, స్థానిక ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. 2వ తేదిన కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుండి 11.30గంట వరకు పంచాయతీ శాఖ అధికారులతో, 11.30గంటల నుంచి 12.30 గంటల వరకు జలవనరులశాఖ అధికారులతో, 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అటవీ శాఖ అధికారులతో, 1.30గంటల నుండి 2గంటలకు వరకు రహదారుల పరిస్థితిపై పవన్ కల్యాణ్ సమీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం చేబ్రోలు నివాసానికి చేరుకుని జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం అవుతారు. మూడవ రోజు ఉదయం 10గంటలకు ఉప్పాడ సముద్రతీర ప్రాంతంలో కోతకు గురవుతున్న ప్రాంతాన్ని పవన్ కల్యాణ్ పరిశీలిస్తారు. మధ్యాహ్నం పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు పిఠాపురంలో సాయంత్రం 4గంటలకు వారాహి బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొంటారు. బహిరంగ సభ అనంతరం అక్కడి నుంచి విజయవాడ బయలుదేరి వెళ్తారు.

# అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి

>> అమ్మ పేరుతో తాను ఒక మొక్కను నాటానని.. మీరు కూడా తల్లి పేరుతో మొక్కను నాటంటి అని సూచించారు.

గత మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరిలో మాట్లాడిన ప్రధాని మోడీ.. అప్పుడు చెప్పినట్లుగా మళ్లీ మీ ముందుకు వచ్చినట్లు తెలిపారు. తమ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపించారని.. తాము దేశంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో రుతుపవనాల రాకతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. ఎన్నికల కారణంగా మన్ కీ బాత్ కార్యక్రమం కొన్ని నెలలపాటు ఆగిపోయిందని తెలిపారు. కానీ మన్ కీ బాత్ లక్ష్యం మాత్రం దేశంలో కొనసాగుతోందని వివరించారు. 2024 లోక్‌సభ ఎన్నికలు ప్రపంచంలోనే చాలా పెద్దవని.. సుమారు 65 కోట్ల మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో తాను కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు.

జూన్ 30 చాలా ప్రాధాన్యం ఉన్న రోజు అని.. మన గిరిజన సోదర సోదరీమణులు 'హూల్ దివస్'గా జరుపుకుంటున్నారని ప్రధాని మోడీ తెలిపారు. వీర్ సిధు, కాన్హూలకు సంబంధించిన రోజు అని.. వారు బ్రిటిష్ వారి వివక్ష చట్టాలు, నిబంధనలను వ్యతిరేకిస్తూ సంతాలి ప్రజల కోసం తీవ్రమైన పోరాటం చేశారని నరేంద్ర మోడీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. 'చీర్ 4 భారత్' హ్యాష్ ట్యాగ్‌తో ఆటగాళ్లను ప్రజలు ప్రోత్సహించాలని ప్రధాని సూచించారు.

# శంషాబాద్ విమానాశ్రయ కస్టమ్స్ అధికారులపై సిబిఐ కేసు

## విదేశీ కరెన్సీ అక్రమ మార్పిడి గోల్‌మాల్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** ప్రపంచం లోని అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా పేరుగాంచిన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమాలను నిరోధించేందుకు వున్న కస్టమ్స్ అధికారుల గోల్‌మాల్ వ్యవహారాలపై సిబిఐ కేసు నమోదు చేసింది. గత మార్చి నెల 16వ తేదీన అక్రమంగా విదేశీ కరెన్సీని ఇక్కడి కస్టమ్స్ అధికారులు కొందరు నేరగాళ్ల నుంచి జప్తు చేయగా వీటిలో కొంతమేర అధికారులు కాజేసినట్లు సిబిఐ విచారణలో తేలింది.

విమానాశ్రయంలోని సిటీ సైడ్ అరై వల్ ఏరియాలో నలుగురు వ్యక్తులు విదేశీ కరెన్సీ, స్వదేశీ కరెన్సీని అక్రమంగా కలిగివు న్నందుకు అరెస్టు చేయడం తెలిసిందే. మొదట కస్టమ్స్ విభాగంలో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్న ఓం ప్రకాష్ దత్తా, సంజయ్ పాల్ అనే ఇద్దరు పలు దేశాలకు చెందిన కరెన్సీని మార్పిడి చేస్తుండగా సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం విదితమే. పట్టుబడ్డ విదేశీ కరెన్సీలో యూఎస్‌డి, సౌదీ రియాల్స్, దిర్హామ్, ఒమన్ రియాల్స్, సింగపూర్ డాలర్, కువైత్ దినార్‌లు వున్నాయి.

ఇదే సమయంలో పాతబస్తీలోని బహదూర్ పురాకు చెందిన గులాం అలీ, అతని కుమారుడు సాజిద్‌లు నాలుగు లక్షల నాలుగు వేల రూపా యల భారత కరెన్సీని తీసుకువెళుతుండగా ప ట్టుబడ్డారు. కాగా సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది విదేశీ, స్వదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు.

# ఉపేంద్ర ద్వివేది

>>విధులునిర్వహించారు. పాఠశాలస్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా ఇండియన్ మిలిటరీ అకాడమీ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో రాణించారు. ఫిజికల్ ట్రైనింగ్ కోర్సులో బంగారుపతకం అందుకున్నారు. కాశ్మీర్‌లోయలో, రాజస్థాన్ ఎడారుల్లో ఉగ్రవాద వ్యతిరేకకార్యకలా పాలలో బెటాలియన్‌కు నాయకత్వం వహించారు. ఈశాన్య ప్రాంతంలో కమాండ్ నియామకాలు చేపట్టారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు తగ్గించే వ్యూహాలు అమలుచేసారు. భారత సైన్యం అత్యాధునిక ఆయుధాలతో ఆధునీకరించేందుకు కృషిచేసారు. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన సునీతా ద్వివేదిని ఆయన వివాహంచేసుకున్నారు. సునీతా ద్వివేది భోపాల్‌లోని దివ్యాంగ చిన్నారులకోసం ఆరుషి అనే సంస్థను స్థాపించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. కాగా పదవీవిరమణచేసిన ఆర్మీచీఫ్ ఝనరల్ మనోజ్‌పాండే కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుంచి ఆర్మీచీఫ్ అయిన మొదటి అధికారి. ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. జనరల్‌పాండే 1982 డిసెంబరులో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్‌లో నియమితుడయ్యాడు.

జమ్ముకాశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వెంట పల్లన్‌వాలా సెక్టార్‌లో ఆపరేషన్‌పరాక్రమ్ సమయంలో ఆయన ఇంజనీర్ రెజిమెంట్‌కు నేతృత్వం వహించారు.

# కాఫీ..భేష్

>> **టీ20 టీమ్‌కు అభినందనలు**

భారత్ టీ20 టీమ్ 17 ఏళ్ల తరువాత ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2007లో టీ20 కప్‌ను ఎటువంటి అంచనాలు లేకుండా పోటీలో దిగి, అజేయంగా ఫైనల్స్ దక్షిణాఫ్రికాపై విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. రోహిత్ శర్మ కేప్టెన్‌గా టీమ్‌ను విజయం దిశగా నడిపించారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు టీ-20 టీమ్‌ను అభినందించారు. ఇది దేశంమంతటికి గర్వకారణమన్నారు. క్రికెట్‌తో సహా అన్ని క్రీడలు, ఆటగాళ్ళకు అండగా నిలుస్తామన్నారు.

# నోటిఫికేషన్?

>>నోటిఫికేషన్ 6100 ఉపాధ్యాయ టీచరు పోస్టులు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. తాజాగా కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డిఎస్సీని ప్రకటించింది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించని వారు. ఈ టెట్ ప్రకటన తరువాత బిఇడి, డిఇడి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నందున మెగా డిఎస్సీతో పాటు టెట్ కుడా ప్రభుత్వం నిర్ణయించింది. టెట్, మెగా డిఎస్సీకి ఒకే సారి కొంచెం తేదీల మార్పుతో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మొదట టెట్ నిర్వహిస్తారు. తరువాత డిఎస్సీకి సన్నద్ధమయ్యేందుకు 30 రోజులు సమయం ఇవ్వాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అనంతరం డిఎస్సీ పరీక్ష ఉంటుంది. జూలై1 మెగా డిఎస్సీ, టెట్‌కు ప్రకటనలు ఇచ్చేందుకు అధికారులు రంగం సిద్ధం చేసారు. గత డిఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు రుసుములు చెల్లించాల్సిన అవసరం లేనప్పటికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక సోమవారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

# నేడు విడుదల

>> చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చుని వివరించారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6వరకు గత ప్రభుత్వం టెట్ నిర్వహించగా 2.35లక్షల మంది హజరైతే, వారిలో 1,37,903 మంది అర్హత సాధించారు. ప్రభుత్వం గత ప్రభుత్వం జారీచేసిన డీఎస్సీని రద్దు చేసింది. కొత్తగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో తాజా బిఇడి, డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు ఇటీవల టెట్‌లో ఫెయిలైన వారికి అవకాశం కల్పిస్తూ కొత్తగా టెట్ నిర్వహించాలని నిర్ణయించారు.

# రాజధాని పనుల్లో వేగం

>> లంటూ ప్రకటన చేయటంతో అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు, పలు బ్యాంకింగ్ సంస్థలతో పాటు అనేక సంస్థలు వాటి నిర్మాణా ప్రారంభాలను వాయిదా వేసుకున్నాయి. దీంతో ఏఒక్క కేంద్ర, రాష్ట్ర సంస్థతో పాటు ఇతర ఏ సంస్థలు కూడా వాటి నిర్మాణాలను 2019 నుండి 2024 మధ్య కాలంలో రాజధాని అమరావతిలో ప్రారంభించలేదని అధికారులు తెలిపారు. మరల 2024లో ఎన్నికలు రావటం సిఎంగా చంద్రబాబు రావటంతో రాజధాని నిర్మాణ పనులలో వేగం పుంజుకుంది. దీనికి ప్రధాన కారణం రాజధాని అమరావతిలో నెల కొల్పే సంస్థలకు ప్రత్యేక సదుపాయాలతో పాటు మౌలిక వసతులు కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దం ఉందని అనేక సంస్థలకు లేఖలు రాయడం జరిగింది. దీంతో రాజధానిలో సంస్థలు నెలకొల్పటానికి అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు ముందుకు వస్తున్నాయని అధికారులు తెలుపుతున్నారు. అందులో భాగంగా కేంద్ర నిధులతో రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణ పనుల్లో వేగం పుంచుకుంది. ఆర్‌బిఐ, సిబిఐ, ఎఫ్‌సిఐ, టుల్‌డిజైన్ లాంటి అనేక సంస్థలు వాటి నిర్మాణాలను ప్రారంభించటానికి ముందుకు వస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. 2019లో ఎన్నికల రావడం ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావటం మూడు రాజధానులలంటూ ఏ ఒక్క రాజధానిని నిర్మించలేదు, అభివృద్ధి చేయలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అలాగే రాజధాని అమరావతికి కూడ కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని, దీంతో రాజధాని ప్రాంతంలోని ప్రజలు, రాజధానికి పనుల కోసం వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు, సమస్యలు ఏదుర్కొన్నారని, దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వ పాలకులేనని ప్రజలు విమర్శిస్తున్నారు. అయితే ఇప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. రానున్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని, రాజధాని అమరావతిని కూడా అభివృద్ధి చెస్తారని రాజధాని కోసం భూముల్చిన రైతులతో పాటు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేటినుంచి అమలు

>> పరిధితో సంబంధం లేకుండా ఏపోలీస్‌స్టేషన్‌లో అయినా ఫిర్యాదుచేయవచ్చు. బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్‌ఐఆర్ కాపీలను ఉచితంగా పొందే వీలుంది. వీటితో పాటు పోలీస్ రిపోర్టు ఛార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14రోజుల్లోగా పొందవచ్చన్నారు. అరెస్టుసందర్భాల్లో బాధితుడు తమ సన్నిహితులు బంధువులకు ఆ పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా తక్షణ సాయం పొందేందుకు వీలుకలుగుతుంది. అరెస్టుకు సంబంధించినవివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు జిల్లా హెడ్‌క్వార్టర్లలో బహిరంగ ప్రదర్శనచేస్తారు. తద్వారా అరెస్టుసమాచారం బాధితుల కుటుంబీకులు స్నేహితులు తేలికగా తెలుసుకునే వీలుంటుంది. కేసు దర్యాప్తును పటిష్టంగా నిర్వహించేందుకు గాను తీవ్రమైన నేరాల్లో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా ఘటనా స్థలాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. దీనితోపాటు సాక్ష్యాలను తారుమారుచేయడాన్ని నిరోధించేందుకు నేరంజరిగినప్రాంతంలో ఆధారాలను సేకరించే క్రమాన్ని తప్పనిసరిగా విడియో చిత్రించాలి. చిన్నారులు మహిళలపై జరిగే నేరాల్లో సాధ్యమైనంత త్వరగా దర్యాప్తుచేయాలని కొత్తచట్టాలు పేర్కొంటున్నాయి. పిల్లలు, మహిళలపై నేరాల్లో బాధితులకు చికిత్స లేదా పూర్తి వైద్యం ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ఆపద సమయంలో వారి ఆరోగ్యసంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు త్వరగా కోలుకోవాలనేది చట్టం ఉద్దేశ్యం. ఆన్‌లైన్‌లోనే సమన్లు జారీచేయడం, తద్వారా పేపర్‌వర్క్‌ను తగ్గించి అన్ని భాగస్వామ్య పక్షాలమధ్య సమాచారం అందించేలా ఈచట్టాన్ని రూపొందించారు. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మహిళా మేజిస్ట్రేట్‌ముందు నమోదుచేయాల్సి ఉంటుంది. వారులేనిపక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరిచాలి. కేసు విచారణలో అనవసర జాప్యం నివారించడానికి కోర్టులు గరిష్టంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరుచేస్తాయి. సాక్షుల భద్రతను వారి సహకారం దృష్టిలో ఉంచుకుని సాక్షుల పరిరక్షణ పథకం అన్ని రాష్ట్రాలు విధిగా అమలుచేయాలి. అత్యాచారంనేరాల్లో కేసులబాధితురాలి వాంగూ నమలాన్ని ఆడియో, విడియో ద్వారా పోలీసులు వాంగ్మూలం నమోదుచేయాలి. మహిళలు దివ్యాంగులు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్లలోపు పిల్లలు 60 ఏళ్లకంటే ఎక్కువ వయసున్న వారు పోలీస్‌స్టేషన్‌కువెళ్లడంనుంచి మినహాయింపు ఉంటుంది. వారు నివాసం ఉన్నచోటే పోలీసుల సాయం పొందవచ్చు. స్వల్పనేరాలకు సంబంధించి నేరస్తులకు సమాజసేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. తమ తప్పిదాలు తెలుసుకోవడంతో పాటు సామాజికబాధ్యతను పెంపొందించేవిధంగా వీటిని రూపొందించారు. న్యాయవ్యవస్థపై విశ్వాసం పెంచడంతోపాటు వేగంగా కేసుల పరిష్కారం అందించే లక్ష్యంతో ఆనాటి ఐపిసి, సిఆర్‌పిసి, ఐఇఎ చట్టాలస్థానంలో భారతీయ న్యాయసంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియమ్ 2023 పేరుతో మూడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

## వారం - వర్జ్యం

తేది : 01-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
దశమి ఉ.10.26,
అశ్వని ఉ.6.25, భరణి తె.5.27
వర్జ్యం మ.3.38-5.10
దు.మ.12.45-1.38, 2) మ.3.23-4.16
శుభసమయం : ఉ.9.00-9.40,
2) 5.30-6.20
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృషభం :** కొత్త వ్యక్తులు పరి చయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయం అందిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. మిత్రుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**సింహం :** సంతానం నాకు నూతన ఉద్యోగ లాభం పొందుతారు. యత్న కార్యసిద్ధి.

**కన్య :** బంధువులలో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. శ్రమ పెరుగుతుంది.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు.

**వృశ్చికం:** పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**కుంభం :** పాత బాకీలు వసూలవుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/06/24

| DAY - SINGAM SERIES Dr No:245 | DAY - KUIL SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.100000/- 965422 | 1st Prize Rs.100000/- 215314 |
| 2nd Prize Rs.7000/- 26120 | 2nd Prize Rs.7000/- 68668 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01630 08044 26013 44528 45501 | 16239 21028 22784 27801 28131 |
| 51034 51460 63937 88763 94836 | 59033 73346 73579 78708 99991 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0320 1404 1490 3299 4847 5229 6526 | 0091 0863 2661 3313 3979 4051 4808 |
| 7763 7952 9961 | 5960 6872 8832 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0563 0727 2998 3986 4311 4878 7295 | 0674 1747 3706 5240 5381 8500 8949 |
| 7829 7830 8506 | 9492 9624 9760 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1246 3080 4864 5735 7519 9065 | 0279 2347 3870 4920 6085 7585 9287 |
| 0105 1325 3120 4901 5747 7549 9102 | 0320 2465 3927 5007 6113 7871 9289 |
| 0148 1533 3489 4936 5803 7705 9139 | 0621 2507 4128 5110 6270 7910 9297 |
| 0209 1581 3551 5010 5858 7727 9219 | 0700 2605 4201 5337 6302 8079 9362 |
| 0313 1594 3554 5019 5932 7816 9247 | 0740 2675 4309 5366 6387 8143 9363 |
| 0346 1752 3675 5031 6127 7974 9545 | 0783 2683 4355 5371 6533 8303 9453 |
| 0447 1784 3743 5139 6244 8079 9568 | 0940 2706 4452 5442 6550 8658 9579 |
| 0499 1970 3882 5445 6506 8133 9612 | 1203 2766 4471 5519 6558 8786 9630 |
| 0525 2074 3947 5465 7009 8402 9706 | 1614 3056 4489 5712 6635 8811 9769 |
| 0560 2112 4262 5488 7098 8432 9837 | 1907 3058 4497 5807 6846 8921 9858 |
| 0944 2139 4263 5503 7158 8434 | 1968 3198 4624 5832 6900 9038 |
| 1108 2310 4302 5541 7234 8666 | 1975 3375 4664 5839 6946 9081 |
| 1146 2336 4352 5558 7366 8738 | 1994 3402 4669 5846 7197 9169 |
| 1154 2464 4830 5563 7400 8986 | 2058 3763 4722 5974 7425 9201 |
| 1187 2610 4831 5575 7420 9031 | 2188 3865 4738 6007 7428 9277 |

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:30/06/24

| DAY - ROSA SERIES Dr No:245 | DAY - DEAR SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.100000/- 481599 | 1st Prize Rs.100000/- 761650 |
| 2nd Prize Rs.7000/- 25455 | 2nd Prize Rs.7000/- 05452 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01131 06149 20957 58962 60697 | 09486 18806 31157 40980 49494 |
| 74493 76711 79025 83057 92321 | 72155 86504 88417 91081 93336 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0201 0438 2326 2445 2723 3588 3732 | 0776 1380 1938 2844 5934 6060 6349 |
| 4023 5790 8942 | 6373 7596 8306 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1043 2142 2800 2929 3268 3915 6028 | 1376 1618 2561 3291 5548 8113 8180 |
| 6678 6932 9233 | 8434 8467 9225 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1238 2518 3807 5687 7581 8878 | 0046 1742 3307 4419 6259 7637 8861 |
| 0055 1242 2588 3853 5731 7660 8906 | 0080 1748 3380 4581 6299 7768 8954 |
| 0061 1275 2812 3993 5763 7953 8937 | 0182 1815 3648 4739 6379 7777 8962 |
| 0273 1287 2825 4092 6118 7977 9069 | 0464 1823 3684 4843 6387 7828 9036 |
| 0304 1311 2882 4116 6328 7994 9226 | 0600 1922 3743 4897 6576 7920 9040 |
| 0306 1428 2930 4131 6437 8127 9231 | 0768 1963 3808 5062 6632 8002 9205 |
| 0500 1538 3014 4167 6640 8187 9320 | 0824 1969 3862 5445 6822 8222 9228 |
| 0564 1575 3200 4256 6702 8242 9402 | 1108 2001 3871 5462 6884 8227 9518 |
| 0580 1775 3287 4289 6800 8286 9508 | 1170 2021 3890 5464 6933 8405 9553 |
| 0609 1882 3303 4312 6851 8331 9908 | 1191 2048 4062 5519 6938 8408 9733 |
| 0777 2044 3477 4708 6900 8411 | 1198 2297 4177 5576 7033 8450 |
| 0839 2094 3564 4888 7061 8695 | 1253 2457 4213 5705 7094 8461 |
| 0873 2139 3605 5032 7396 8725 | 1540 2684 4288 5744 7341 8615 |
| 0893 2340 3651 5447 7469 8766 | 1562 2910 4331 5849 7448 8680 |
| 1166 2371 3704 5496 7564 8796 | 1666 3058 4385 6088 7612 8696 |

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/06/24

| DAY - THANGAM SERIES Dr No:245 | DAY - VAIRAM SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.100000/- 131147 | 1st Prize Rs.50000/- 647742 |
| 2nd Prize Rs.7000/- 03101 | 2nd Prize Rs.7000/- 20742 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 31056 33048 47560 47679 67497 | 06664 12467 15545 40778 65315 |
| 71428 73170 76415 93251 94152 | 66539 72830 82129 92927 97791 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0281 3355 3506 4368 5498 5802 6091 | 0307 1817 2083 5214 5409 6514 6963 |
| 6576 8634 8655 | 7445 7929 9681 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1152 1162 2769 5763 5936 6652 8846 | 0857 2791 2866 4308 5455 5459 6577 |
| 8888 9235 9306 | 8323 8953 9252 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1385 2842 4340 5693 7399 8897 | 0359 1935 3453 5172 6544 7795 9357 |
| 0053 1429 2854 4412 5808 7507 8941 | 0614 1965 3547 5203 6886 7796 9438 |
| 0107 1441 2878 4534 6193 7569 8994 | 0674 2175 3566 5338 6903 8173 9476 |
| 0120 1486 3238 4566 6210 7596 9356 | 0846 2359 3650 5444 6969 8250 9590 |
| 0381 1616 3380 4752 6222 7707 9377 | 1031 2488 3758 5561 6997 8383 9654 |
| 0501 1806 3425 4812 6477 7741 9600 | 1119 2599 3811 5569 7075 8417 9706 |
| 0541 1846 3569 4933 6587 7983 9617 | 1139 2616 4055 5630 7129 8580 9784 |
| 0581 2072 3657 5053 6605 8076 9743 | 1338 2699 4072 5719 7201 8595 9889 |
| 0713 2145 3794 5149 6619 8135 9752 | 1448 2722 4083 6034 7277 8728 9976 |
| 0770 2293 3864 5153 6713 8406 9975 | 1473 2731 4217 6065 7338 9158 9989 |
| 0816 2370 3867 5352 6865 8589 | 1554 2924 4496 6069 7522 9170 |
| 0835 2507 3955 5408 7017 8728 | 1625 2938 4509 6241 7544 9186 |
| 0902 2528 4018 5410 7147 8765 | 1754 3091 4625 6269 7663 9268 |
| 1189 2649 4116 5524 7225 8766 | 1861 3329 4749 6475 7759 9270 |
| 1269 2714 4337 5562 7275 8814 | 1889 3363 4855 6509 7794 9297 |

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/06/24

| DAY - NALLANERAM SERIES Dr No:245 | DAY - MANI SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.50000/- 529755 | 1st Prize Rs.50000/- 893248 |
| 2nd Prize Rs.7000/- 11399 | 2nd Prize Rs.7000/- 75081 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06687 09546 20141 21283 21689 | 01992 18100 33288 44757 63999 |
| 39563 49843 75288 80546 97002 | 75307 85944 87682 90630 96180 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0121 0244 1524 1945 5304 5641 7064 | 1480 2875 4978 5174 5699 6049 6495 |
| 8708 9245 9405 | 6754 8360 9883 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1943 2196 5055 5136 5661 6630 6885 | 1263 2692 2788 4431 4884 4900 5303 |
| 6917 7071 8892 | 5327 6099 7959 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 0876 2837 5070 6324 7968 9229 | 0009 1462 3106 4396 5763 7914 9588 |
| 0129 0916 2844 5208 6525 8016 9247 | 0155 1504 3153 4408 5912 8018 9621 |
| 0140 0924 2974 5237 6619 8081 9469 | 0204 1610 3366 4465 6164 8201 9678 |
| 0172 0995 3471 5261 6708 8330 9483 | 0290 1620 3630 4485 6250 8328 9687 |
| 0275 1057 3537 5263 6857 8594 9486 | 0355 1974 3700 4658 6268 8420 9741 |
| 0336 1081 3566 5394 6882 8789 9570 | 0484 2305 3711 4855 6371 8722 9752 |
| 0353 1105 3610 5478 6908 8801 9571 | 0566 2407 3910 4958 6406 8770 9777 |
| 0408 1234 3839 5548 7003 8851 9590 | 0647 2569 3914 4970 6480 8835 9782 |
| 0554 1381 4003 5554 7334 8877 9744 | 0727 2596 3966 5152 6537 9036 9823 |
| 0581 1447 4351 5739 7370 8978 9781 | 0998 2614 4033 5315 6540 9275 9845 |
| 0687 1604 4448 5952 7373 9020 | 1020 2838 4129 5422 6749 9364 |
| 0748 1835 4702 5974 7386 9102 | 1059 2867 4141 5531 7082 9375 |
| 0750 2209 4908 5984 7415 9116 | 1089 2914 4214 5551 7596 9444 |
| 0761 2453 5038 6121 7733 9203 | 1124 2988 4300 5707 7624 9481 |
| 0830 2470 5046 6266 7915 9228 | 1132 3041 4356 5756 7686 9547 |

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/06/24

| DAY - KUMARAN SERIES Dr No:245 | DAY - VISHNU SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.50000/- 624897 | 1st Prize Rs.50000/- 948423 |
| 2nd Prize Rs.7000/- 54815 | 2nd Prize Rs.7000/- 65362 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21223 39780 41261 49018 49238 | 10845 15375 21370 29181 34930 |
| 61483 69353 72339 93807 98609 | 46599 48915 50446 71531 84605 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3715 5217 5943 6298 6637 7043 8262 | 1571 1987 2472 2862 3153 3495 3726 |
| 8381 8386 8416 | 5940 6417 9687 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0139 0155 0393 1510 2359 3306 5467 | 0770 0801 4092 4178 4728 5525 5634 |
| 5979 9728 9913 | 6852 7447 7558 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1845 3201 4279 6296 7620 9239 | 0066 1648 3472 4091 6354 7688 8955 |
| 0116 1965 3433 4490 6300 7693 9309 | 0117 1665 3504 4210 6572 7743 9007 |
| 0211 2121 3475 4557 6622 7708 9349 | 0242 1692 3525 4347 6729 7861 9038 |
| 0212 2178 3505 4623 6691 7907 9418 | 0294 1986 3616 4552 6735 7948 9047 |
| 0333 2180 3514 4754 6827 8086 9616 | 0431 2128 3682 4972 6766 8022 9536 |
| 0517 2203 3594 4862 6906 8323 9631 | 0684 2254 3720 5223 6868 8077 9597 |
| 0687 2226 3730 5427 7010 8373 9670 | 0776 2326 3758 5254 6899 8260 9696 |
| 0782 2255 3854 5524 7018 8478 9678 | 0945 2438 3820 5366 6961 8443 9798 |
| 1137 2277 3990 5623 7079 8570 9743 | 1029 2724 3821 5419 7055 8476 9850 |
| 1166 2348 4035 5625 7285 8608 9945 | 1038 2732 3896 5432 7188 8534 9909 |
| 1282 2387 4086 5641 7299 8653 | 1164 3201 3955 5460 7418 8538 |
| 1473 2428 4103 5696 7308 8691 | 1262 3216 3961 5558 7530 8611 |
| 1509 2660 4139 5751 7450 8922 | 1278 3297 4008 5885 7532 8640 |
| 1723 3116 4208 6019 7480 9156 | 1445 3329 4027 5929 7589 8686 |
| 1735 3187 4211 6268 7598 9191 | 1514 3393 4087 6300 7596 8841 |

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/06/24

| SWARNALAXMI SERIES Dr No:245 | DAY - LION SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.50000/- 672805 | 1st Prize Rs.50000/- 371338 |
| 2nd Prize Rs.7000/- 94220 | 2nd Prize Rs.7000/- 82437 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15697 26114 26631 37178 37748 | 14640 25258 36265 36795 47680 |
| 48672 59263 61263 72272 83341 | 58564 69535 71371 82599 93790 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0637 0893 1357 1953 2533 3248 4760 | 0879 1562 2156 2362 3322 3595 4374 |
| 6172 7719 8288 | 4445 4698 5074 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0276 0612 1792 3007 5965 6283 6960 | 0517 0713 0759 3383 4038 6814 7012 |
| 6977 8754 9785 | 7045 7198 9331 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0022 1701 2666 4597 5416 7271 8918 | 0047 1782 3293 4686 5867 7095 9014 |
| 0220 1828 2769 4787 5586 7395 8986 | 0155 1995 3386 4754 5913 7103 9114 |
| 0407 1878 2829 4796 5696 7739 9064 | 0243 2040 3698 4945 5920 7507 9379 |
| 0544 1902 3066 4825 5940 7801 9077 | 0309 2088 3708 5064 5947 7599 9462 |
| 0680 1979 3099 4828 6041 7834 9153 | 0619 2169 3827 5078 6161 7713 9506 |
| 0785 2125 3408 4849 6242 7971 9166 | 0789 2274 3857 5093 6320 7935 9528 |
| 0827 2135 3538 4937 6280 7991 9292 | 0793 2317 3959 5195 6359 8006 9534 |
| 0892 2165 3652 5005 6332 8048 9752 | 0802 2406 3998 5321 6601 8134 9751 |
| 0974 2242 3697 5053 6406 8183 9825 | 1007 2412 4076 5394 6620 8165 9791 |
| 1222 2269 3767 5130 6850 8231 9951 | 1014 2444 4105 5513 6702 8211 9905 |
| 1226 2368 3794 5282 6873 8313 | 1039 2563 4177 5594 6746 8425 |
| 1498 2369 3828 5349 6981 8400 | 1239 2616 4229 5605 6748 8592 |
| 1563 2421 4030 5376 6997 8638 | 1439 2739 4263 5655 6774 8623 |
| 1627 2534 4470 5385 7108 8787 | 1558 2775 4323 5747 6912 8842 |
| 1675 2549 4535 5404 7198 8838 | 1700 3173 4639 5807 6928 8864 |

ఆదివారం గత వారంలోని వార్తలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

1-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 152 పేజీలు: 10+4 వెల: 6.50

పూరీ జగన్నాథుని రథయాత్రకు 315 రైళ్లు 5లో

అధికార లాంఛనాలతో డిఎస్ అంత్యక్రియలు 7లో

## అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి



### 'మన్ కి బాత్'లో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

### తల్లిని గుర్తుచేసుకొని ప్రధాని భావోద్వేగం

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 111వ ఎపిసోడ్‌లో పలు అంశాలపై మాట్లాడారు. అయితే చివరి 110 ఎపిసోడ్ ఫిబ్రవరిలో ప్రసారం కాగా.. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గత కొన్ని నెలలుగా ఈ కార్యక్రమం నిలిచిపోయింది. తర్వాత ఇన్ని రోజులకు తాజాగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోడీ పాల్గొన్నారు. ఈ క్రమంలోనే గతంలో మరణించిన తన తల్లి హీరాబెన్‌ను గుర్తుచేసుకున్న ప్రధాని ఎమోషనల్ అయ్యారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ కొత్త ప్రచారాన్ని చేపట్టారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో కొత్త ప్రచారం చేపడుతున్నట్లు చెప్పారు. >>2

# ఇంటింటికి పెన్షన్ల పంపిణి

### • రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఆరంభం • 65,18,496 మందికి రూ. 4,408 కోట్లు పంపిణి • పెనుమాకలో లబ్ధిదారులకు స్వయంగా పింఛను అందజేయనున్న సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జూలై1వ తేదిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీని ఎలాంటి పొరపాట్లుకు ఆస్కారం లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఆదివారం సీఎంవో కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో జూలై1వ తేదిన 65లక్షల18వేల496 మంది వివిధ ఫించన్‌దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్ల పంపిణీకి సంబంధించి రూ.4వేల 399.89 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఫించన్ల పంపిణీ ఇతర విభాగాల సిబ్బంది సేవలను కుడా వినియోగించుకునేలా జిల్లా ఎంపిడివో,మున్సిపల్ కమీషనర్లుకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.ఈ ప్రభుత్వం మొదటి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం కాబట్టి ఫించన్ల పంపిణీలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లుకు లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.

జూలై1వ తేదిన అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఉదయం 6గంటలకు మొదటి ఫించన్ పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు.ఫించన్ సొమ్ముతో పాటు తాను ప్రజలకు రాసిన లేఖను లబ్ధిదారులకు అందించాలన్నారు.జూలై1వ తేదిన నూరుశాతం ఫించన్ల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకుని 95శాతానికిపైగా ఫించన్ల పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ఫించన్ల పంపిణి ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట,గంటకు పర్యవేక్షించాలని ఆదేశించారు.గత ఏప్రిల్,మే,జూన్ మాసాలకు ఆయా కేటగిరిల్లో ఫించన్‌దారులకు పెంచిన ఫించన్ మొత్తం బకాయిలను కూడా కలిపి జూలై నెలకు సంబంధించిన రూ.4వేలు అందిస్తామన్నారు.ఈ విధంగా పెన్షన్‌దారులకు జూలై1వ తేదిన రూ.7వేలు అందుతాయన్నారు. ఆగస్టు1 నుంచి నెలకు రూ.4వేలు అందుతాయన్నారు.ఫింఛను పంపిణీకి సంబంధించి ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం నూతన యాప్‌ను పంపడం జరిగింద న్నారు. దానిని అందరు ఫించన్ పంపిణీ >>2

# సమస్యలకు తక్షణ పరిష్కారం!

### ప్రజావాణిలో స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

### నేటి నుండి మూడు రోజులు పిఠాపురం ప్రాంతంలో పర్యటన



ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కార దిశలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిమగ్నమై పనిచేస్తున్నారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పవన్ కల్యాణ్ విజయవాడలోని తమ క్యాంపు కార్యాలయంలోను,మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ప్రజావాణి పేరట ప్రజలనుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు.వాటిలో అత్యవసర అంశాలపై ఆయన వెంటనే స్వయంగా రంగంలోకి దిగి అప్పటికి పరిష్కారం చేస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కార దిశలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమస్యలతో ప్రజలు పోటెత్తడంతో స్వయంగా రంగంలోకి దిగారు. జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే..మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే.. మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తున్నారు.విజయవాడ,మంగళగిరిలోని ఆయన కార్యాలయాల్లో వినతులను అధికారులు,తన వ్యక్తిగత సిబ్బంది ద్వారా స్వీకరణ కొనసాగించారు.ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నుంచి 1143 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది. కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో తాము బోధనలో ఉన్నామని తెలిపారు. 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని ఔట్ నర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థకు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అని పేరు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలోనే డ్రాయింగ్ క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఘం కోరింది.


గ్రామీణాభివృద్ధికి మనం ప్రాధాన్యతను ఇస్తున్నామంటే, ఎక్కడెక్కడ ఏ అవసరత ఉందో ముందుగానే మనకు కచ్చితమైన సమాచారం ఉండాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి లేదనేమాట రాకూడదన్నారు.ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఉపాధిహామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు. పనిదినాల హెచ్చింపు, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా సవాల్‌గా స్వీకరించి పరిష్కరించాలన్నారు.ఉపాధి హామీ నిధుల సద్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పవన్ వెల్లడించారు.జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు మంచినీరు అందించేందుకు కృషిచేస్తానన్నారు. గ్రీన్‌ఎనర్జిని ఉపయోగించుకునేలా పరిశ్ర >>2



## కొత్త ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ,జూన్ 30:** భారత ఆర్మీస్టాఫ్ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 మేలో జనరల్ మనోజ్ పాండే ఆర్మీచీఫ్‌గా బాధ్యతలుచేపట్టగా ఆయన ఇటీవలే రిటైర్ అయ్యారు. ద్వివేది ఇదివరకూ ఆర్మీ స్టాఫ్‌చీఫ్‌గా పనిచేసారు. పరమవిశిష్ట, అతివిశిష్ట సేవా పతకాలు మూడు జనరల్ ఆఫీసర్‌కమాండింగ్ ఇన్‌ఛార్జ్ కమెండేషన్ కార్డులు ఆయనను వరించాయి. ద్వివేది మధ్యప్రదేశ్ నివాసి. ఆయన రేవా సైనిక్‌స్కూలులో చదువుకున్నారు. 1981 జనవరిలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలోచేరారు. 1984 డిసెంబరులో జమ్ముకాశ్మీర్ రైఫిల్స్ 18వ బెటాలియన్‌లో నియమితులయ్యారు. తర్వాత కాశ్మీర్‌లోయలో కమాండర్‌గా >>2

## కొత్త నేరచట్టాలు నేటినుంచి అమలు



### జీరో ఎఫ్ఐఆర్ అమలుకు ప్రాధాన్యం

### ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదులు, ఎలక్ట్రానిక్ వ్యవస్థలోనే సమన్లు

### నేరం జరిగిన ప్రాంతం విడియో చిత్రీకరణ

### ఆధునిక టెక్నాలజీ ఆధారిత మార్పులతో కొత్త చట్టాలు

**న్యూఢిల్లీ,జూన్ 30:** సామ్రాజ్యవాదుల కాలంనాటి బూజుపట్టిన చట్టాలస్థానంలో కొత్తచట్టాలను తెస్తామని చెపుతున్న నరేంద్రమోడీప్రభుత్వం వాడుకలో ఉన్న పలు చట్టాలకు సవరణలు, మార్పులుచేర్పులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగానే సాక్ష్యం చట్టం, సిఆర్‌పిసి, ఐపిసి చట్టాలకు పదునుపెట్టి అనేక సవరణలు తెచ్చింది. ఉభయసభల్లో వాటినిఆమోదింపచేసుకున్న ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రపతి కూడా ఆమోదముద్రవేయడంతో చట్టరూపంలోకి వచ్చాయి. బ్రిటిష్ వలసపాలననాటి చట్టాల స్థానంలో ఇటీవల కొత్తగా తీసుకొచ్చిన ఈ నేర న్యాయచట్టాలు జులై ఒకటినుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తున్నాయి. జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు ఎలక్ట్రానిక్ రూపంలోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగినప్రదేశాన్ని తప్పనిసరిగా విడియో చిత్రీకరించడం వంటివి కీలక అంశాలు ఇందులో ఉండనున్నాయి.

ఈ కొత్త చట్టాలప్రకారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లనవసరంలేకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసే వీలు కలుగుతుంది. దీనివల్ల తేలికగా వేగంగా సమస్యను తెలియజేయడంతోపాటు పోలీసుల స్పందనను సులభతరంచేస్తుంది. ఏదైనా ఘటనకు సంబంధించిన సమాచారం ఏ పోలీస్‌స్టేషన్‌కైనా ఆన్‌లైన్‌లో చేరవేయవచ్చు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఏ వ్యక్తి అయినా పోలీస్ స్టేషన్ >>2



2016లో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ అరకు కాఫీ సేవిస్తున్న దృశ్యం(ఫైల్)

# అరకు కాఫీ..భేష్

### ప్రధానికి నచ్చిన ఈ కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి తెస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి లభించే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోడీని ఈ కాఫీ ఆకట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ మరో సారి అరకు కాఫీ ఆస్వాదించేందుకు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.గిరిజనులు పండించే అరకు గొప్పతనం గుర్తు చేసుకుంటూ ప్రధాని నరేంద్రమోడీ సామాజిక మాధ్యమం ఎక్స్(ట్వీటరు) పోస్టు పెట్టారు.2016లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి విశాఖలో అరకు కాఫీ రుచి చూసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు.మోడీ ట్వీట్‌పై స్పందించిన చంద్రబాబు అరకు కాఫీని గిరిజన సోదరీమణులు ప్రేమ,భక్తితో పండిస్తారని పేర్కొన్నారు. ఇది గిరిజన సాధికారత, ఆవిష్కరణలు సమ్మేళాని సూచిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అపరమితమైన సామర్థ్యానికి ప్రతిబింబమని స్పష్టం చేసారు.దీన్ని గుర్తించి మేడ్ ఇన్ ఆంధ్ర ఉత్పత్తిని ఆమోదించి నందుకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు.

సిఎం చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో అరకు కాఫీకి అంతర్జాతీయ బ్రాండ్ కల్పించే దిశలో చర్యలు చేపట్టారు.ఇటీవల ఎన్నికల ప్రచార సందర్భంలో అరకు కాఫీకి అత్యంత గుర్తింపు లభించే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు, ఈ దశలో ఎప్పుడో 8 ఏళ్లనాటి అంశాన్ని గుర్తించుకుని మోడీ అరకు కాఫీపై ట్వీట్ చేయడం పట్ల చంద్రబాబు ఎంతో ఉత్సాహన్ని,ఆనందాన్ని వ్యక్తం చేసారు. >>2

# రాజధాని పనుల్లో వేగం



### భూములిచ్చిన రైతుల్లో ఆనందం

### సంస్థలు నెలకొల్పాలంటూ ఆహ్వానాలు

### రాజధానిలో మౌలిక వసతులు, నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

**సచివాలయం. జూన్ 30, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి పనుల్లో వేగం పుంజుకోవటంతో రాజధాని కోసం భూముల్చిన రైతుల్లో ఆనందంతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారంచేసిన రోజునుండే రాజధాని అమరావతిలో వెలుగులు మొదలైయ్యాయి. 2014 నుండి 2019 వరకు సీఎంగా ఉన్న చంద్రబాబు రాజధాని నిర్మాణంలో భాగంగా అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థల నిర్మాణాల కోసం భూ కేటాయింపులు చేశారు. అయితే వాటిలో కొన్ని సంస్థలు అప్పుడే పనులు ప్రారంభించగా మరి కొన్ని సంస్థలు నిర్మాణాలను ప్రారంభించటానికి ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. 2014 నుండి 2019 వరకు సిఎంగా ఉన్న చంద్రబాబు రాజధాని నిర్మాణం కోసం రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, జడ్జీల క్వార్టర్ నిర్మాణాలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రులు, ఐఎఎస్, ఐపిఎస్, ఉద్యోగుల క్వార్టర్ నిర్మాణాలతో పాటు అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణాలను ప్రారంభించారు.

ఈ నిర్మాణాలు దాదాపు 70 నుండి 80 శాతంకు పైగా 2019 లోపే పూర్తయిన్నట్లు అధికారులు తెలిపారు. వీటితో పాటు అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు, జాతీయ బ్యాంకులకు, విద్యా సంస్థలకు కూడా భూకేటాయింపులు చేశారు. అలాగే విజయవాడ నుండి రాజధానికి, గుంటూరు నుండి రాజధానికి రావటానికి కావల్సిన పెద్దపెద్ద నాలుగు లైన్ల రహదారుల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. అలాగే రాజధానిలో ఒక సంస్థ నుండి మరొక సంస్థకు వెళ్లే అనుబంధ రోడ్ల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. అయితే వీటిలో రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు వంటి కొన్ని సంస్థల నిర్మాణాలతో పాటు మరి కొన్ని సంస్థల కార్యాలయాలు పూర్తి కావటంతో వాటి కార్యకలాపాలు 2019కి ముందు నుంచే కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. 2019లో ఎన్నికల రావటం సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకిరావటం, మూడు రాజధాను >>2

# నేడు మెగా డిఎస్సీ నోటిఫికేషన్?

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సీఎం జగన్ ప్రభుత్వం ఇచ్చిన డిఎస్సీ ప్రకటన రద్దయింది.ఆ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అధికారంలోకి రావడంతోనే చంద్రబాబు ప్రభుత్వం మెగా డిఎస్సీతో పాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన వెంటనే మెగా డిఎస్సీ నిర్ణయంపై చంద్రబాబు తొలి సంతకం చేసారు.ఇందుకు మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ క్రమంలో జూలై1న మెగా డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తోంది. దీంతో గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం ఇచ్చిన డిఎస్సీ >>2

## టెట్ నోటిఫికేషన్ నేడు విడుదల

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఎపీటెట్ 2024) విడుదలకు రంగం సిద్ధమైంది. జూలై1న టెట్ నోటిషికేషన్ విడుదల చేసి, 2వతేది నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులెటిన్, షెడ్యూల్, సిలబస్‌తో పాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షపై అభ్యర్థులకు తగిన సూచనలు, విధి, విధానాలను ఎడ్యుకేషన్ ఆఫీషియల్స్ ఖరారు చేసారు.

ఈ సమాచారాన్ని జూలై2 నుంచి సంబంధిత వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు సమాచారం కోసంకమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు >>2

## సిఎం అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా



**విజయవాడ, జూన్30, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ప్రస్తుతం కార్తికేయ మిశ్రా కేంద్రం ఆర్థిక శాఖలో డైరెక్టర్‌గా ఉన్నారు. దీంతో ఆయన్ను ఎపి సర్వీసుకు పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖరాసారు. లేఖపై డిపిఓటి స్పందించింది.కార్తీకేయ మిశ్రాను ఎపి క్యాడర్‌కు పంపుతూ నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వంలో సిఎంఒలో పనిచేసిన ఉన్నత అధికార యంత్రాం గాన్ని కూటమి ప్రభుత్వం బదిలీ చేయడం,జీఏడీకి అప్పగించడం చేసింది.ఆయా స్థానాల్లో నూతన అధికారులను నియమిస్తుంది.

వార్త

మనం సాధించాలి అనుకున్న విషయాలు మర్చిపోవడమే మనం చేసే అతిపెద్ద నేరం.

-పాల్

# రాజకీయ విషవలయంలో బ్యూరోక్రసీ!

**సదరు ప్రతిపక్ష పార్టీలే తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ గగ్గోలే పునరావృతమవుతుంది. రెండు సందర్భాల్లో పాలకులు బాగానే ఉంటారు. బలయ్యేది మాత్రం కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నతస్థాయిలో వివిధ విభాగాల అధిపతులుగా కొనసాగుతున్న బ్యూరోక్రట్లు మాత్రమే. ఈ కఠోర సత్యాన్ని పరిగణనలోకి తీసుకుంటూ బ్యూరోక్రట్లు నిబంధనలకు బద్ధులై నిజాయితీతో, నిబద్ధతతో విధి నిర్వహణను కొనసాగిస్తూ నిజమైన ప్రజాసేవలకులుగా ఉండాలి.**



డాక్టర్ నీలం సంపత్

ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన పాలనావ్యవస్థగా కొనసాగుతున్న ప్రజాస్వామ్యవ్యవస్థ మూడు ముఖ్యమైన మూలస్తంభాలపై నిర్మించబడుతోంది. అందులో మొదటిదీ, అత్యంత ప్రాధాన్యత కలిగినదే శాసన వ్యవస్థ. దీని ద్వారా రూపొందించబడిన మంత్రివర్గంతోడుగా ఇది విశాలమైన ప్రజల సంక్షేమం, అభివృద్ధికరమైన అనేక చట్టాలను రూపొందించాల్సిన బాధ్యతను త్రికరణ శుద్ధిగా నిర్వర్తిస్తుంది. అయిదే సదరు చట్టాల రూపకల్పనకూ, క్షేత్రస్థాయిలో వాటిని త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వ్యవస్థ రెండో ముఖ్యమైన అంగంగా గుర్తించబడిన కార్యనిర్వాహక వ్యవస్థదేనన్న సత్యాన్ని రాజ్యాంగం స్పష్టీకరిస్తోంది. వివిధ మంత్రిత్వశాఖలకు అఖిల భారత సర్వీసులకు చెందిన అధికారులు కేబినెట్ కార్యదర్శులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ విధానాలను రాజ్యాంగ నిబంధనలననుసరించి రూపొందించిన ప్రామాణిక మార్గదర్శకాల కనుగుణంగా త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిందే. ఆయా రాష్ట్రాల సచివాలయాలలో విభాగాల అధిపతులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వవిధానాలను అమలు పరుస్తారు. వీరికితోడుగా, అదనంగా అన్నిజిల్లాల కార్యనిర్వాహక న్యాయమూర్తులుగా ఐఎయస్ అధికారులు జిల్లా కలెక్టర్లుగా అఖిల భారత సర్వీసుల నియమాలననుసరించి అధికార, విపక్షమనే తేడా లేకుండా, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావివ్వకుండా క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రజలను లబ్ధిదారులుగా గుర్తించి ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వారికి చేరవేయాల్సిందే. పై రెండుశాఖల పనితీరుని కాలానుగుణంగా న్యాయోక్తంగా విశ్లేషిస్తూ రాజ్యాంగ నిబంధనలననుసరించి వాటికి అవసరమైన సలహాలను, సూచనలను ఇచ్చే బాధ్యతను మూడో ముఖ్యమైన మూలస్తంభమైన న్యాయ వ్యవస్థ నిర్వర్తిస్తుంది. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విడిపోకముందు దశాబ్దాలపాటు ప్రభుత్వ పాలనకు వెన్నెముకగా కొనసాగిన అనేక మంది ఐఎయస్ అధికారులు ప్రభుత్వ పాలనకు సంబంధించి రాజ్యాంగం నిర్దేశించిన ప్రామాణిక మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలుపరిచే క్రమంలో రోబోట్‌లా వ్యవహరిస్తూ అధికార, విపక్ష పార్టీలతోపాటు పత్రికలూ,ప్రసార సాధనాల గౌరవాన్ని పొందగలిగేవారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఎనలేని శ్రద్ధ చూపిన క్రమంలో ప్రజలే అంతులేని అభిమానంతో సదరు అధికారులు పనిచేసిన ప్రాంతాలలో రాజకీయ పార్టీల నేతలను కాదని, వారి పేరుతో వీధులనూ, కాలనీలనూ, వీధి కూడళ్లలో వారిశిలా విగ్రహాలను సైతం ఏర్పాటు చేసుకుని నేటికీ గౌరవిస్తున్నారు. వారి మహోన్నత వ్యక్తిత్వాన్ని, పాలనా సామర్థ్యాన్ని, నీతి,నిజాయితీలతో కూడిన ఆదర్శవంతమైన జీవనాన్ని అధికార పార్టీలతోపాటు, విపక్ష పార్టీలు సైతం కొనియాడేవి. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలోని విద్యాధికులైన యువతీ,యువకులు సదరు అధికారులని ఓ రోల్‌మోడల్‌గా భావిస్తూ తాము అలాంటి అధికారులుగా కొలువులను సంపాదించుకొని ప్రజల మనస్సుల్లో శాశ్వతస్థానాన్ని సంపాదించుకోవాలని కలలుగనే వారు. సుమారు ఓ పదిహేను ఇరవై సంవత్సరాల క్రితం నుండి అధికారంలో కొనసాగుతున్న రాజకీయ పార్టీల పెద్దలూ వారి కుటుంబ సభ్యులపై అనేక ఆర్థిక అవినీతికి సంబంధించిన ఆరోపణలు వెల్లువెత్తడం ప్రారంభమైంది. ప్రభుత్వ పాలనను పరోక్షంగా అనుచితంగా ప్రభావితం చేయడం ద్వారా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వసంపదను పాలకులు,వారి అనుయాయులు, కుటుంబ సభ్యులు కొల్లగొడుతున్నారనీ, అందుకు కారణం అత్యున్నతస్థాయిలో సదరు పాలకులకు ఐఎఎస్ స్థాయి అధికారులు సహకరించడమేనన్న ఆరోపణలతో పాటు దానికి వారికి కూడా క్విడ్‌ప్రోకో లభ్యమవుతుందేమోనన్న పుకార్లు శికార్లు



చేస్తున్న నేపథ్యంలో అందులోని నిజానిజాలను వెలికితీయాల్సిందేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. ఉదాహరణకు పొరుగు రాష్ట్రంలో బెరైటీస్ గనుల కుంభకోణంతోపాటు ఇతర అనేక కుంభకోణాలలో పీకల్దాకా మునిగిన ఆనాటి ప్రభుత్వాధినేత కుటుంబ సభ్యులు,ముఖ్య అనుచరులతోపాటు ప్రభుత్వంలో ముఖ్య కార్యదర్శిస్థాయి మహిళా ఐఎఎస్ అధికారి సైతం జైలు పాలవడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిభజన జరిగి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఏర్పాటు జరిగిన తర్వాత గత పదిసంవత్సరాలలో రెండు రాష్ట్రాలలో అత్యున్నతస్థాయి ఐఎఎస్ అధికారులు అధికారంలో ఉన్న రాజకీయపార్టీలకు తొత్తులుగా మారి పాలనా నిబంధనలకు మసిబూసి మారేడుకాయ చేస్తూ అధికార పార్టీల నేతలకూ వారి కుటుంబ సభ్యులకూ వందల, వేల కోట్ల రూపాయల లబ్ధిని చూకూరుస్తూ అందులో తమ వాటా తాము వెనకేసుకుంటున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వీరి ఆరోపణలు నిజమేనేమోనన్న విధంగా ఒక ఐఎయస్ అధికారి బహిరంగంగా ప్రభుత్వాధినేతకు పాదాభివందనం చేయడంతోపాటు స్వచ్ఛంద పదవీ విరమణ చేసి నేరుగా అధికారంలో ఉన్న రాజకీయపార్టీలో చేరిచట్టసభలో స్థానాన్ని కానుకగా పొందడం గమనార్హం. దానికితోడు పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగిన ప్రభుత్వాధినేతకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు మరికొంత మంది ఐఎయస్‌లు అఖిల భారత సర్వీసుల మార్గదర్శకాలను తోసిరాజంటూ సైతం తోడుగా కొనసాగడం ద్వారా అనేక ఆర్థిక అవకతవకలకు వాహకాలుగా మారినారంటూ ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆరు మాసాల క్రితం రాష్ట్రంలో అధికార మార్పిడి జరగగానే గత పదేళ్లకాలంలో పాలకులతో సాన్నిహిత్యాన్ని కొనసాగించిన ఐఎయస్‌లను కీలక శాఖల నుండి బదలీ చేయడం తెలిసినదే. మరోవైపు నిన్నటికి నిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత గతప్రభుత్వం తొత్తులుగా వ్యవహరించినారనే నెపంతో ఓ మహిళా ఐఎయస్ అధికారితోపాటు మరో ఇద్దరు సీనియర్ ఐఎయస్ అధికారులకు రాష్ట్రముఖ్యమంత్రి కనీసం ప్రోటోకాల్ ప్రకారం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా బదలీల్లో భాగంగా వారిని జీఎడికి రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలనివ్వడాన్ని గమనించినప్పుడు అది వారు చేజేతులా చేసుకున్న స్వయంకృతాపరాధపు ఫలితమేనంటూ ఐఎయస్ ఆఫీసర్లలో ఓవర్గం లోలోపల మదనపడుతోంది. రాజ్యాంగ రీత్యా ఓ విభాగానికి లేదా ఓజిల్లాకు మకుటం లేని మహారాజులా వెలగాల్సిన సదరు అధికారులకు ఈ పరిస్థితి రావడం దురదృష్టకరమే. చట్టసభల కూర్పుమారుతోంది. ఒకప్పుడు స్వాతంత్ర్య సమరయోధులు, విద్యావంతులు, సమాజ సేవకులు కొలువుతీరిన చట్టసభల్లో నేడు కోటీశ్వరులు, నేరచరిత్ర కలిగినవారే చట్టసభల్లో మెజారిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. పార్టీ మార్పిడిలను ప్రోత్సహించడం ద్వారా అధికార పక్షం ప్రతిపక్షాన్ని నిర్వీర్యంగా మారుస్తోంది. చట్టసభల్లో చర్చలకు ఆస్కారమే లేకుండాపోతుంది. చట్టాల రూపకల్పనలోనే సమస్యలెదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సదరుచట్టాలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా అమలుపరచాల్సిన బాధ్యతను నిర్వర్తించాలి. బ్యూరోక్రసీ అఖిల భారత సర్వీసుల మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలుపరుస్తూ తమ విధినిర్వహణను కొనసాగించే క్రమంలో అధికారంలోకి వచ్చినవారు శాశ్వతం కాదు. చట్టసభే శాశ్వతమనే సత్యాన్ని గుర్తించివ్యవహరించాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం రూపొందించే అన్నిపథకాలను నిష్పక్షపాతంగా అమలు చేసే క్రమంలో ఎలాంటిరాజకీయ ఒత్తిళ్లకుతావివ్వకుండా రాజ్యాంగనిబంధనలకే జవాబుదారీగా వ్యవహరించాలి. ఈ నేపథ్యంలో ఐఎయస్ హోదాకున్న గుర్తింపును, గౌరవాన్ని కాపాడుతూ రాజ్యాంగ నిబంధనలే తమ పంచ ప్రాణాలుగా తమ దైనందిన వృత్తిపరమైన జీవితాలను కొనసాగించాలి. వేల కోట్ల రూపాయల నిధుల కేటాయింపులో ఆయా ప్రాంతాల, ప్రజల వెనుకబాటు తనమే ప్రాతిపదికగా నిర్ణయాలు తీసుకునే క్రమంలోగాని, సదరు నిధులను లాభానుభోక్తులకు పంపిణీ చేసే క్రమంలో కానీ,ఆ నిధులన్నీ ప్రజలవే, తాము వాటికి కేవలం ధర్మకర్తలమనే నిజాన్ని మరిచిపోరాదు. పాలకపక్షాలే కార్యనిర్వాహక వ్యవస్థలోని అత్యున్నతస్థాయి బ్యూరోక్రట్ల తోడ్పాటుతో వేలకోట్ల రూపాయల కుంభకోణాలకు ఊపిరులూదుతున్నాయంటూ ప్రతిపక్షపార్టీలు గగ్గోలు పెడుతుండడం బహిరంగ రహస్యమే. అయితే సదరు ప్రతిపక్ష పార్టీలే తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత అధికారంలోకివచ్చిన తర్వాత ఈ గగ్గోలే పునరావృతమవుతుంది. రెండు సందర్భాల్లో పాలకులు బాగానే ఉంటారు. బలయ్యేది మాత్రం కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నతస్థాయిలో వివిధ విభాగాల అధిపతులుగా కొనసాగుతున్న బ్యూరోక్రట్లు మాత్రమే. ఈ కఠోరసత్యాన్ని పరిగణనలోకి తీసుకుంటూ బ్యూరోక్రట్లు నిబంధనలకు బద్ధులై నిజాయితీతో,నిబద్ధతతో విధి నిర్వహణను కొనసాగిస్తూ నిజమైన ప్రజాసేవలకులుగా ఉండాలి. ●

# చైనా నోట 'పంచశీల'!

ఇరుగుపొరుగునసే ఉన్న దేశాల అంతర్గత వ్యవహారాల్లో ఒకరికొకరు జోక్యం చేసుకోకూడదన్న లక్ష్యంతో ఎప్పుడో 70 ఏళ్లక్రితం జరిగిన పంచశీల ఒప్పందాన్ని చైనా పాలకుడు జిన్‌పింగ్ ఇప్పుడు వల్లె వేస్తున్నారు. ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు ఎట్టి పరిస్థితుల్లోను జోక్యం చేసుకోకూడదన్న లక్ష్యంతో భారత్ చైనాల మధ్య ఈ ఒప్పందం జరిగింది. 1954లో ఇరుదేశాల అప్పటి ప్రధానమంత్రులు జవహర్‌లాల్‌నెహ్రూ, చౌఎన్‌లైలు ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు. 1960లో దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ ప్రారంభించిన అలీనోద్యమంతో ఈ విధానాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఇప్పటికీ సరిహద్దు వివాదాలతో అంటకాగుతున్న చైనాకు ఇప్పుడు పంచశీల ఒప్పందం గుర్తుకురావడం భారత్‌కు ఆశ్చర్యం కలిగించే అంశమే. అటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, భూటాన్ సరిహద్దుల నుంచి ఉత్తరాఖండ్ వైపు కూడా తనదైన శైలిలో సైన్యంతో ఆక్రమణ, విస్తరణ వాదాలకు తెగబడుతున్న చైనాకు హఠాత్తుగా పంచశీల గుర్తుకురావడం విచిత్రంగాను ఒకవిధంగా అబ్బురపరిచేదిగాను ఉంది. నిజానికి చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు వివాదం ఇప్పటికీ తెగలేదు సరికదా పరిష్కారానికి చైనా మోకాలొడ్డుతూనే వస్తోంది. పైగా భారత్‌కు పొరుగునసే ఉన్న చిన్న దేశాలను మచ్చిక చేసుకుని వాటిని సైతం రెచ్చగొడుతోంది. ఈక్రమంలోనే అటు నేపాల్, ఇటు పాకిస్థాన్, మరోపక్క శ్రీలంక, మాల్దీవులను తన వైపు తిప్పుకునేందుకు శతవిధాల ప్రయత్నించిన చైనా పాలకులకు ఇప్పుడు హఠాత్తుగా పంచశీల గుర్తుకురావడంలో ఆంతర్యం ఏమిటి? చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేకించి పంచశీలను ప్రస్తావించడంలో అర్థం ఏమిటన్న అంశంపైనే ఇప్పుడు భారత్ విదేశాంగ నిపుణుల్లో చర్చ మొదలయింది. నిజానికి పంచశీల ఒప్పందానికి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిన్‌పింగ్ పాల్గొని ఈ వ్యాఖ్యలు చేసారు. ఇదొక చారిత్రక పరిణామం అని, శాంతి వృద్ధికి ఈ ఐదు సూత్రాలు ఎంతో ఊతం ఇచ్చాయని, చైనా భారత్, చైనా మయన్మార్ ప్రకటనల్లోనూ ఈ సూత్రాలను మా నాయకత్వం చేర్చిందని, దేశాల మధ్య బలమైన సంబంధాలకు వీటిని ప్రాథమిక నిబంధనలుగా చేర్చాలని ఆనాడు ఈ రెండుదేశాలు సంయుక్తంగా పిలుపు నిచ్చిన అంశాన్ని జిన్‌పింగ్ తన సందేశంలో ఉటంకించారు. వాస్తవానికి ఈ ఒప్పందం మొట్టమొదటి సారిగా ఆసియాలోనే పుట్టింది. తర్వాత ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. 1960లో ప్రారంభం అయిన అలీనోద్యమానికి ఈ ఐదుసూత్రాలే మార్గదర్శకం అయ్యాయి. అంతర్జాతీయ సంబంధాలు, అంతర్జాతీయ చట్టాలకు ఈసూత్రాలు ఒకప్రమాణం నిర్దేశిస్తున్నాయని, ప్రపంచ భద్రతకోసం మేం తీసుకొస్తున్న గ్లోబల్ సెక్యూరిటీ కార్యాచరణలో కూడా ఈ సూత్రాలను అనుసరించాలని భావిస్తున్నట్లు చైనా అధినేత పేర్కొనడం మరో కొత్తవ్యూహంతో ఉన్నారన్న అంశాన్ని స్ఫూరణకు తెస్తోంది. వాస్తవానికి పంచశీల్ అంటే సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను పరస్పరం గౌరవించుకోవాలి. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదు. దాడులు, ఆక్రమణలకు దిగకూడదు. వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలి. అంతర్జాతీయ సంబంధాల్లో పరస్పర గౌరవం, సహకారం కోసం కృషిచేయడం పొరుగుదేశాలతో శాంతియుత సహజీవనం నెలకొనే దిశగా పాలనా యంత్రాంగాన్ని ప్రోత్సహించడం వంటి సూత్రాలే ఈ పంచశీల్ పీఠిక అని చెప్పాలి. నిజానికి ఈ ఐదు సూత్రాల్లో ఏఒక్క అంశాన్ని కూడా చైనా పాటించదనే చెప్పాలి. అటు తైవాన్‌పై సైనిక చర్యలతోకానీ, ఇటు భూటాన్‌ను కానీ, అరుణాచల్‌ప్రదేశ్ పరంగా కానీ చైనా అనుసరిస్తున్న విధానంచూస్తే ఈ పంచశీల్ చైనాకు అక్కరకురాదని, పైగా ఖాతరు చేయడంలేదనే ద్యోతకమవుతుంది. ఒకవేళ ఈ పంచశీల సూత్రాలను గౌరవిస్తున్న దేశమే అయితే 1961లో ఎందుకు యుద్ధానికి దిగింది?ఆ తర్వాత కూడా భారత భౌగోళిక సరిహద్దుపైనే ఎందుకు గురిపెట్టింది? ఇప్పటికీ ఈ సైనికచొరబాట్లు ఎందుకు కొనసాగుతున్నాయి? ఇదంతా చైనా పంచశీల సూత్రాలను గౌరవిస్తున్నామని పైపైకి చెపుతూ లోలోపల తనకుతంత్రాలను కొనసాగించడానికేనా అన్న అనుమానాలు ఏదేశపాలకులకైనా కలగక మానవు. డోక్లాం ట్రైజంక్షన్ నుంచి తూర్పులడక్ ప్రాంతంలో జరిగిన సైనిక పరస్పర దాడులు ఇప్పటికీ అదే ఉద్రిక్తతలతో కొనసాగుతున్నాయి. అయితే భారత బలగాల సామర్థ్యముందు అన్నీ దిగదుడుపేఅయ్యాయి. ఇప్పటికి 20 పర్యాయాలుగా చర్చలు జరిగినా వాస్తవాధీనరేఖ వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పటికీ సద్దుమణగలేదు. ఈ పరిణామాల క్రమంలో ఇప్పుడు హఠాత్తుగా పంచశీలసూత్రాలను చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్ నెమరువేయడం చూస్తుంటే కొత్తవ్యూహానికి పదును పెడుతున్నారని తెలుస్తోంది. అయితే ఈవ్యూహం దౌత్యపరంగానా లేక రాజకీయపరంగానా అన్నది మాత్రం డ్రాగన్ అధ్యక్షుడికే తెలియాలి. ఓపక్క వరుస వెంబడి ఆక్రమణలను ప్రోత్సహిస్తూ మరోపక్క ఐక్యరాజ్యసమితిలో మనకు మోకాలొడ్డుతున్న చైనా వైఖరి కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత మారిందా లేక మారాల్సిన పరిస్థితి వచ్చిందనే చెప్పొచ్చు. ఈ నేపథ్యంలోనే పంచశీల సూత్రాలు ప్రపంచానికి మార్గదర్శి,దిక్సూచి అంటూ చైనాఅధినేత జిన్‌పింగ్ చేసిన వ్యాఖ్యలు ఆయనలో ఉన్నరాజకీయ చాతుర్యం మరో కోణాన్ని స్పష్టం చేస్తున్నాయని చెప్పుకోవాల్సిందే.

వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.



జాన్‌సావంత్

విధుల నిర్వహణ మార్గమే పేరు ప్రతిష్టల సంపాదనకు దారితీస్తుంది.



మహాత్మాగాంధీ

# స్కిల్ డెవలప్‌మెంటే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం

అంబీర్ శ్రీకాంత్

ఉద్యోగ ఉపాధి కల్పన అనేది రాజకీయ నినాదంగా ఉండిపోతున్నది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందని ద్రాక్షగానే దాదాపుగా ఉంటున్నాయి. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లేకపోవడంతో రాజకీయ పార్టీలు కుల ప్రాతిపదికన రిజర్వేషన్ కోటాలకోసం ప్రజల మధ్య పోటీని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి ఉద్యోగాల విషయంలో నిరుద్యోగ యువత తమలో తాము పోట్లాడుకునేలా చేస్తున్నారు. సమస్య మూలాన్ని తొలగించకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం సాధ్యంకాదు. ప్రైవేట్ ఉద్యోగ,ఉపాధి కల్పన విషయం ప్రభుత్వాలు చొరవ చూపిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఎంప్లాయిమెంట్ అయితే జనరేట్ కావడం లేదు. దీనికి ప్రధాన కారణం నైపుణ్యాలోపాలే. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతీ యువకులలో ఇండస్ట్రీకి సరిపోయే స్థాయిలో స్కిల్స్ లేకపోవడం. దీనికి ప్రభుత్వాలు తమవంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఎపిలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ నైపుణ్య గణన చేపడుతున్నట్లు ప్రకటించింది. అది ఆహ్వానించదగిన విషయం. ఎందుకంటే యువతలో ఏ మేరకు ఏయే విషయాల్లో స్కిల్స్ ఉన్నాయి. అనే విషయాలు తెలుసుకున్నట్లయితే వారికిఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. ఏ మేరకు వారిని ట్రెయిన్ చేయొచ్చు అనేది తెలుతుంది. ఫలితంగా ఉపాధికల్పనకు కొంత మేరకైనా అడుగులు పడతాయి. 'విద్యార్థుల ఎగుమతి, నిరుద్యోగుల దిగుమతి చేయగల చదువుల రేవులు యూనివర్సిటీలు అని ఒక కవిఏనాడో చెప్పారు. అది అక్షరసత్యంగా నిరూపితమవుతూనే ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. ప్రతి ఒక్కరూ తమకు మంచి వేతనంతో కూడిన సురక్షితమైన ఉద్యోగాలు కావాలని కోరుకుంటున్నారు. కానీ అందుకు తమవద్ద కావలసిన నైపుణ్యం ఉందా? అనే ప్రశ్నను తమకు తాము వేసుకోలేకపోతున్నారు. పైగా చక్కటి సాలరీతో కూడిన ఉద్యోగాలు లేవని అంటున్నారు. భారతీయ జనాభాలో మూడింట రెండొంతుల మంది పనిచేసే వయస్సులోఉన్నారు. వారికి వేతనంతో కూడిన పని దొరకక వారి శక్తి పూర్తిగా వృథా అవుతోందని ఓ సర్వేలోతేలింది. ఫలితంగా వారు ఆర్థికవ్యవస్థలో భాగం కాలేకపోతున్నారు. యువతకు నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. యేటా దాదాపు 50లక్షల మంది యువత శ్రామిక శక్తిలో చేరుతున్నారు. కానీ వారిలో చాలామందికి వేతనంతో కూడిన పనిదొరకడం లేదు. తాజా సర్వేప్రకారం దేశంలో 15-29 యేళ్ల మధ్యఉన్న ప్రతి ఆరుగురిలో ఒక నిరుద్యోగులుగా ఉన్నారు. నిరుద్యోగులందరిలో సెకండరీ పాఠశాలపూర్తి చేసిన యువత నిష్పత్తి 2000లో 54 శాతం ఉండగా, అది 2022 నాటికి 66 శాతానికి పెరిగింది. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం క్లరికల్ ఉద్యోగాల్లో కొన్ని వందల ఖాళీలను భర్తీ చేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించగానే వేలాది మంది గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, పిహెచ్‌డి చేసిన వాళ్లు కూడా అప్లయ్ చేసుకుంటున్నారు. మరోవైపున లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతూనే వృథాగా ఏళ్లు గడుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే యేటా ఉద్యోగాల సృష్టి కంటే తగ్గుతున్నవే ఎక్కువ. ●

## ప్రజావాక్కు



### మొబైల్ టారిఫ్‌ల మోత

మొబైల్ వినియోగం నేడు తప్పనిసరైంది. ప్రతి ఒక్కరి చేతిలోనూ మొబైల్ ఉండక తప్పడంలేదు. దేశంలో రిలయన్స్‌జియోకు 459.81మిలియన్లు, భారతి ఎయిర్‌టెల్‌కు 381.73మిలియన్లు, వొడాఫోన్ ఐడియాకు 223.05 మిలియన్లు, బిఎస్‌ఎన్‌ఎల్‌కు 91.96మిలియన్ల వినియోగదారులు ఉన్నారు. ప్రధాన కంపెనీలన్నీ జులై 3 నుంచి టారిఫ్‌లు పెంచుతున్నట్లు ప్రకటించాయి. రిలయన్స్ జియోటారిఫ్‌లు 12-27శాతం పెంచగాఎయిర్టెల్ 10-21 శాతం పెంచింది. వొడాఫోన్ ఐడియా 11-24 శాతం పెంచాలని నిర్ణయించింది. పెరిగిన ధరలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. నేడు ప్రతి కుటుంబంలోనూ రెండు మూడుమొబైల్ ఫోన్లను వాడుతున్నారు. పెరిగిన ఛార్జీలు వినియోగదారులకు భారాన్ని మోపాయి. పెరిగిన ఛార్జీలతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### చావు తప్పి కన్నులొట్టబోయి

అయోధ్యలో రాములవారి విగ్రహప్రతిష్ట చేశామని లోక్‌సభ ఎన్నికల్లో ఈ అంశం తమకు కలిసొస్తుందని ఉత్తరప్రదేశ్‌లో అన్ని స్థానాలలో గెలుస్తామని బిజెపి నాయకులు ఆశపడ్డారు. అయితేవారిఆశను అడియాశచేసింది సమాజ్‌వాది పార్టీ. ఎవరూఊహించని రీతిలో ఆపార్టీ పుంజుకొని బిజెపిని దెబ్బ తీసింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే కాదు మరికొన్ని రాష్ట్రాలలో కూడా బిజెపి చాలా చోట్ల ఓటమిపాలయింది. ఈ కారణంతో ఆ పార్టీతమ లక్ష్యాన్ని చేరుకోలేక చతికిలబడిపోయింది. కనీసంబొటాబొటి మెజార్టీనైనాసాధించలేకపోయింది. ప్రభుత్వ ఏర్పాటుకు మిత్రపక్షాలపై ఆధారపడవలసి వచ్చింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### జీతాలు చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లో రెగ్యులర్ టీచర్స్‌కు 010 పద్దు జీతాలు చెల్లించే తుది సాంకేతిక ప్రక్రియకు గౌరవ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆమోదించాలి. సుమారుగా 11 సంవత్సరాలుగా చేస్తున్న మోడల్ స్కూల్స్ స్టాఫ్ న్యాయమైన విజ్ఞప్తిని పరిశీలించి మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్‌లో జీతాలు చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న ప్రాతినిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి.

-బి.సురేష్, విజయవాడ

### ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించాలి

కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలోని చింతకుంట గ్రామ పంచాయతీలోని రాజీవ్ గృహకల్పలోని లబ్ధిదారులు జీరోకరెంట్ బిల్లులకోసం దరఖాస్తుదారులు బారులు తీరుతున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తులు సమర్పించిన జీరో బిల్లు రావడం లేదని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సివస్తోందని దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. 200 యూనిట్లలోపు తిరిగిన బిల్లులు రావడం ఏంటని, జీరో బిల్లులు అందరికా కొందరికా? అని మండిపడుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తుల సమయంలో గ్రామసభలు నిర్వహించి పూర్తి సమాచారం తీసుకొని, అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం వలన జీరో బిల్లులకు అర్హులు కాలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజాపాలన దరఖాస్తు కొరకు కూడా ఉచిత జీరో కరెంటు బిల్లురావడం లేదని మరలదరఖాస్తు చేయాలంటున్నారని ఆందోళన చెందుతున్నారు. గంటల తరబడి క్యూలైన్‌లో వేచిఉండి ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టుకున్న అధికారులు స్వీకరిస్తున్నారు గాని నమోదు చేయడం లేదు.

-సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్ జిల్లా

### ప్రాచీన సంపదను వెలికితీయాలి

మనదేశంలో రాజులకాలంలో బ్రిటిష్ వారి కాలంలో నిధులు, నిక్షేపాలు భూగర్భంలో నిక్షిప్తం చేశారు. అదంతా వెలికి తీస్తే మనదేశంలో పేదరికంపోతుంది. అలాగే భూగర్భంలో ఉండే ప్రయోజనం ఏముంది. కావునా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై ఫోకస్‌పెట్టాలి. అలాగే మనదేశంలో బంగారం, వెండి, వజ్రాల గనుల అన్వేషణ ప్రభుత్వాలే చేపట్టాలి. వెలికి తీసిన సంపదను పేదరికం పోగొట్టడానికి ఉపయోగించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### గ్రూప్ 2 డిఎస్సీ పోస్టులు పెంచాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల ప్రధాన డిమాండ్ పోస్టులు పెంచాలని చాలా రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. వారు ఆశించిన విధంగా ఆలోచిస్తూ కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చినహామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాల దిశగా ప్రభుత్వం ముందుకు పోవాలని నిరుద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తెలంగాణలో రంగులు మారుతున్న రాజకీయం



డాక్టర్ తిరునాహరి శేషు

రాజకీయాలు పదవులంటే బాధ్యత సేవా అనే దృక్పథం నుండి అవకాశం అధికారం అనే భావనగా నాయకులు వ్యవహారశైలి మారిపోయింది. రాష్ట్రం, పార్టీ అనే తేడా లేకుండా నాయకులు ఎక్కడ అధికారం, అవకాశాలుంటే అక్కడికి మారిపోవడం కండువాలు పార్టీలు మార్చడం సర్వసాధారణమైపోయింది. ఒకనాడు సిద్ధాంతాలు, భావజాల ప్రాతిపదికన పార్టీలు నాయకులు రాజకీయాలు చేస్తే నేడు మాత్రం అధికారం అవకాశాల కోసమే రాజకీయాలు చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. పార్టీ ఫిరాయింపులు రాత్రికిరాత్రే కండువాలు మార్చడం పతనమైపోతున్న రాజకీయ విలువలకు అద్దంపడుతుంది. తెలుగు రాష్ట్రాల్లో రాష్ట్రవిభజన తరువాత పార్టీలు మారేసంస్కృతి ఫిరాయింపులు మరింత పెరిగినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఫిరాయింపుల సంస్కృతి పెద్దఎత్తున పెరిగిపోయిందనే చెప్పాలి. 2014శాసనసభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, తెలుగుదేశం,వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, సిపిఐల నుండి దరిదాపు 29 మంది శాసనసభ్యులు అధికార పార్టీలోకి ఫిరాయించారు. అలాగే 2018లో రెండో పర్యాయం జరిగిన శాసనసభ ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ నుండి 13మంది శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నుండి గెలిచిన ఇద్దరు శాసనసభ్యులు పార్టీ ఫిరాయించారు. ఈ దశాబ్దకాలంలో ఒక్క కాంగ్రెస్ పార్టీనుండే 23 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన రెండు పర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ అధికార బిఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీలో విలీనం అయిపోవటమే కాదు 2018 తర్వాత కాంగ్రెస్ పార్టీ శాసనసభలో ప్రతిపక్ష హోదాని కూడాకోల్పోయింది. గత పదిసంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎంపార్టీ నుండిబిజెపి నుండి గెలిచిన శాసనసభ్యులు మాత్రమే పార్టీ ఫిరాయింపులకు పాల్పడలేదు అనే విషయాన్ని కూడా గమనించాలి. తెలంగాణ రాష్ట్రంలో పార్టీఫిరాయింపులే కాదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా కేటాయించి ఫిరాయింపులను తారాస్థాయికి తీసుకెళ్లారనే చెప్పాలి. పార్టీ ఫిరాయింపులు ఒక్క తెలంగాణరాష్ట్రంలోనే కాదు ఆంధ్రప్రదేశ్ పాండిచ్చేరి లాంటి రాష్ట్రాలలో కూడా ఫిరాయింపులు జరిగాయి. అలాగే శాసనసభ్యుల ఫిరాయింపువలన కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్ లాంటిరాష్ట్రాలలో ప్రభుత్వాలే పడిపోయిన సందర్భాన్ని చూసాం. ఒక దశాబ్దం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అప్రతిహతంగా పాలించిన బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాజకీయంగా గడ్డుపరిస్థితినే ఎదుర్కొంటుంది. శాసనసభ ఎన్నికలలో ఓటమి,లోక్‌సభ ఎన్నికలలో ఒక్కస్థానాన్ని కూడా గెలవలేకపోవడం, చేజారిపోతున్న క్యాడర్, పార్టీ ఫిరాయిస్తున్న ఎమ్మెల్యేలు, పార్టీ ఫిరాయించడానికి సిద్ధంగా ఉన్న ఎమ్మెల్సీలతో బిఆర్ఎస్ పార్టీ ఒకరకంగా అయోమయ స్థితిలో ఉందనేచెప్పాలి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దఎత్తున ఇతర పార్టీల నుండి వలసలను ప్రోత్సహించిన నేపథ్యంలో నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్న తరహాలో అధికారంకోల్పోయిన తరువాత కారు దిగుతున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. ఇప్పటికే ఐదుగురు శాసనసభ్యులు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మరొక 20మంది శాసనసభ్యులు కూడా కారు దిగడానికి సిద్ధంగా ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. 25మంది శాసనసభ్యులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోతేపార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంనుండి అనర్హతవేటు పడకుండా తప్పించుకోవడమే కాదు బిఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీని అధికారికంగా కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీలో విలీనం చేయడానికి అవకాశం దొరుకుతుంది. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంచి అవకాశాలు పొందిన మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాజీ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి వాళ్లే పార్టీ మారితే మిగతా శాసనసభ్యులు పార్టీమారకుండా ఎలా ఉండగలుగుతారనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. శాసనసభ లోక్‌సభ ఎన్నికలలో వరుస ఓటమి తర్వాత బిఆర్ఎస్‌పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలాగా మారిపోయింది. శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ 37శాతం ఓట్లను సాధిస్తే లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ ఓట్లు 17 శాతానికి పడిపోయింది. ఒకవైపు బిఆర్ఎస్ ఓట్లని బిజెపి ఎగరేసుకపోతుంటే మరొకవైపు బిఆర్ఎస్ శాసనసభ్యులను కాంగ్రెస్‌పార్టీ తన్నుకుపోతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీ పరిస్థితి మరింత దయనీయంగా మారే అవకాశం లేకపోలేదు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని పార్టీగా ఎదిగింది. కానీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రెండు జాతీయపార్టీలమధ్యలో బిఆర్ఎస్ నలిగిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. శాసనసభలో ప్రభుత్వ బలాన్నిపెంచడం, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచడానికి కాంగ్రెస్‌ద్విముఖ రాజకీయ వ్యూహాన్ని అమలుచేయడంలో భాగంగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటుంది. అనూహ్యంగా ఎనిమిదిమంది శాసనసభ్యుల బలంఉన్న బిజెపి కూడా కాంగ్రెస్ పార్టీతో సమానంగా లోక్‌సభ స్థానాలలో గెలవటం కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఆలోచనలో పడవేసింది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ బలహీనపడాలి. కానీ బిజెపి బలం పుంజుకోకూడదనేది కాంగ్రెస్‌పార్టీ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కాబట్టి బిజెపి బలంగా ఎదుగుతున్న ఉత్తర తెలంగాణలోనూ, కాంగ్రెస్‌పార్టీ బలహీనంగా ఉన్నగ్రేటర్ హైదరాబాద్‌లోనూ హైదరాబాద్ శివారు ప్రాంతాలలోనూ వలసలను ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తుంది. గత రెండు శాసనసభలలో కాంగ్రెస్‌పార్టీకి ఎదురైన అవమానానికి బదులు తీర్చుకోవడంతోపాటు బిఆర్ఎస్ శ్రేణులు బిజెపివైపునకు మళ్లకుండా వలసలను కాంగ్రెస్‌పార్టీ ప్రోత్సహిస్తున్నట్లుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వలసలతో పార్టీల బలం పెంచుకోవాలనే ఎత్తుగడని సందర్భంగా సక్సెస్‌కాకపోవచ్చు. గత పదిసంవత్సరాలలో 41మంది శాసనసభ్యులను చేర్చుకున్న బిఆర్ఎస్‌పార్టీ ఇటీవల జరిగినశాసనసభ ఎన్నికలలో ఎందుకు ఓడిపోయింది. రెండు పర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్‌పార్టీ అప్పటి అధికారపార్టీలో విలీనమై బలహీన పడి నా తిరిగి ఎలాపుంజుకొని గెలవగలిగింది. కాబట్టి వలసల ద్వారా తాత్కాలికంగా రాజకీయ ప్రయోజనాలు నెరవేరినా పార్టీలు ప్రభుత్వాలు బలపడాలంటే ప్రజలకు మంచిపాలన అందించాలి. ప్రజలఅభిప్రాయాలు ఆకాంక్షల మేరకు అవినీతిరహిత పారదర్శకమైన పాలన అందించాలి. ఇటీవల శాసనసభఎన్నికలు జరిగిన ఆంధ్రప్రదేశ్‌లో, ఒడిశాలో, తెలంగాణలో, కర్ణాటకలో, రాజస్థాన్‌లో,చత్తీస్‌గఢ్‌లో ప్రజలఅంచనాల మేరకు ప్రభుత్వాలు పనిచేయకపోవడం వలన ఆయారాష్ట్రాలలో అధికార పార్టీలు ఓటమిపాలయ్యాయి. పాలనను, ప్రజలను గాలికివదిలేసి రాజకీయాలలో మునిగితేలితే ఆపార్టీలు ప్రభుత్వాలుకూడా ప్రజలనుండి వ్యతిరేకత ఎదుర్కొకతప్పదు. ●

# బెంగాల్‌లో జెసిబి న్యాయం!

## నడివీధిలో మహిళ, పురుషుడిని ఈడ్చికొట్టిన ఎమ్మెల్యే అనుచరుడు



**చోప్రా(బెంగాల్), జూన్ 30:** పశ్చిమబెంగాల్‌గ్రామీణప్రాంతంలో ఆటవికరాజ్యం ఇంకా నడుస్తోంది. తప్పులుచేసినా, దాడులు ఘర్షణలకు దిగినా ఎమ్మెల్యే అనుచరులు వచ్చేస్తారు. చట్టాలు పోలీసులు అవసరం లేదు. నడివీధిలోపెట్టి ఆటవికంగా తప్పులుచేసిన వారిని చితక బాదేస్తారు. ప్రస్తుతం ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో ఇదే జరిగింది. ఎమ్మెల్యే అనుచరుడిగా చెపుతున్న తాజేముల్ అనే నేత ఒకమహిళ, ఒక పురుషుడిని పట్టుకుని వచ్చి వీధిలో పడేసారు. ఆమహిళను రోడ్డుపై పడేసి సన్నగా ఉన్న జూకలాంటి కర్రలతో పదేపదే కొట్టాడు. ఆ తర్వాత ఆ యువకుడిపైకి వెళ్లి అతడిని కూడా కిందపడేసి పదేపదే కొట్టారు. ఆక్రమంలోనే ఒక మహిళ వచ్చి ఆతడిని అడ్డుకుని ఇక చాలు అని చెప్పడం మళ్లీ ఆ యువతిపైకి వెళ్లి కాలుతో తన్నడం, జుట్టుపట్టి ఈడ్చి కిందపడేసి మళ్లీ కొడుతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఇదంతా చుట్టుమూగిన గుంపు ప్రజలు చూస్తున్నారే కానీ ఎవ్వరూ నిలువరించకపోవడం విచిత్రం. ఎక్కడికక్కడ తక్షణ న్యాయం అమలుపేరిట ఆటవిక న్యాయం అమలుచేస్తున్నారని బిజెపినేత అమిత్ మాలవీయ ఆరోపించారు. టిఎంసి ఆధ్వర్యంలోని బెంగాల్‌లో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో ఈ విడియో చెపుతోందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపి మహ్మద్ సలీమ్ మాట్లాడుతూ ఇది కంగారూ కోర్టు అని వెనువెంటనే విచారించడం శిక్షలు కూడా అమలయిపోతాయని ఈ తాజేముల్‌ను ఆప్రాంతంలో జెసిబి అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. అంటే బుల్‌డోజర్ న్యాయం అని అక్కడి ప్రజలు ఈతడిని విశ్వసిస్తారని సిపిఎం ఎంపి పేర్కొన్నారు. ఈ విడియో తీసిన వ్యక్తిని ఇంటినుంచి గెంటేసారని, ఇపుడు బెంగాల్‌లో నడుస్తున్న రాజ్యం ఇదేనని అన్నారు. తాజేముల్ స్థానిక వామపక్ష నేత హత్యకేసులో నిందితుడని ఎంపి అన్నారు. బెంగాల్‌లో తృణమూల్, బిజెపి రెండూ దొందూ దొందేనని బెంగాల్‌లో సువేందు మోడల్ నడుస్తోందన్నారు. హత్యలు భారీస్థాయిలో ఉన్నాయని, ఆటవిక న్యాయం నడుస్తోందని ఆయన విమర్శించారు.

# నీట్ లీకేజిపై పట్టుబడుతున్న ప్రతిపక్షాలు

## నేటి నుంచి మళ్లీ పార్లమెంటు సమావేశాలు



**న్యూఢిల్లీ,జూన్ 30:** పార్లమెంటు స్వల్పకాల సమావేశాలు సోమవారం నుంచి మళ్లీప్రారంభం అవుతున్నాయి. సభలో బలమైన ప్రతిపక్షం ఉండటం ఎన్డీయే సర్కారుకు తలనొప్పిగా మారనున్నది. నీట్‌పేపర్ లీకేజి, అగ్నిపథ్‌లో మార్పులు, నిరుద్యోగం తదితర అంశాలపై సభల్లో చర్చలు జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. సభ ప్రారంభం కాగానే తొలుత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ చర్చను ప్రారంభిస్తారు. తర్వాత మరో సభ్యురాలు బాన్సూరి స్వరాజ్ తీర్మానాన్ని బలపరుస్తారు. రాజ్యసభలో ఇదే అంశంపై చర్చకు 21 గంటలు కేటాయించారు. లోక్‌సభలో చర్చకు 16 గంటల సమయం కేటాయించగా మంగళవారం ప్రధాని మోడీ రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రసంగిస్తారు. ఇదిలా ఉంటే నీట్‌పేపర్ లీకేజిలపై పార్లమెంటు ఉభయసభల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. మే 5న ఎన్టీయే నిర్వహించిన నీట్ యుజి పరీక్షకు దాదాపు 24 లక్షలమంది అభ్యర్థులు హాజరయ్యారు. ఫలితాలు జూన్4న ప్రకటించారు. అయితే ఈ పరీక్షల్లో 60కిపైగా అభ్యర్థులకు ఫస్ట్‌ర్యాంక్‌రావడంతో పేపర్ లీకేజి జరిగిందని అనుమానాలు వచ్చాయి. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పేపర్ లీకేజి జరిగినట్లు నిర్ధారణ అయింది. నీట్ అంశంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా సభలో చర్చ జరగాల్సి ఉంది. నీట్‌పై చర్చకు ప్రతిపక్షాలు పిలుపునివ్వడంతో రాజ్యసభలో కూడా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే తోటి సభ్యులతో కలిసి వెల్ ఆఫ్ హౌస్‌లో నిరసన తెలిపారు. కాంగ్రెస్ ఎంపి ఫూలోదేవి నేతమ్ రాజ్యసభలో నినాదాలు చేస్తూ స్పృహ తప్పి పడిపోయారు. ఆమెనురామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. ఈసారి ఇండియా కూటమి అభ్యర్థులు మెజార్టీ సంఖ్యలో సభలోకి వస్తుండటంతో ఈసారి ఉభయ సభల్లోను విస్తృత చర్చలకు తావిచ్చే అవకాశం ఉంది.



## అలనాటి క్లాస్‌మేట్స్ నేడు ఆర్మీ, నేవీ చీఫ్‌లు!

**న్యూఢిల్లీ,జూన్ 30:** బాల్య స్నేహితులిద్దరు దేశ రక్షణ దళాల అత్యున్నత కమాండర్లుగా మారారు. దేశంలోని ఆర్మీ, నేవీ అధిపతులే ఈ బాల్యస్నేహితులు. అడ్మిరల్ దినేష్ త్రిపాఠి భారత నౌకాదల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా లెఫ్టినెంట్‌జనరల్ ద్వివేది ఆర్మీచీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. దినేష్ త్రిపాఠి, ఉపేంద్ర ద్వివేది 1970లో మధ్యప్రదేశ్ రేవాలోని సైనిక్‌స్కూలులో కలిసి చదువుకున్నారు. నాటినుంచే వారిద్దరి మధ్య బలమైన స్నేహబంధం ఉంది. ప్రస్తుతం వారు వేరువేరు దళాలకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ పరస్పరం సలహా సంప్రదింపులు జరుపుతుంటారు. రక్షణ మంత్రిత్వ శాఖ అధికారప్రతినిధి భరత్‌భూషణ్‌బాబు సోషల్‌మీడియాలో ఈ అంశంపోస్టు చేసారు. ఇద్దరుఅద్భుతమైన విద్యార్థులను మిలిటరీలో అత్యున్నత సేవలు అందించే అధికారులుగా తీర్చిదిద్దిన అరుదైన గౌరవం రేవాలోని సైనిక్ స్కూలుకు దక్కుతుందని అభినందించారు. 1964జులై 1న జన్మించిన లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది 1984 డిసెంబరు 15న సైన్యంలో చేరారు. అనంతరం వివిధ కీలకపోస్టుల్లో పనిచేసారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా సుదీర్ఘకాలం సేవలు అందించారు. రేవా సైనిక్ స్కూలులో వారిరోల్ నంబర్లు 931, 938 అని సంస్థ ప్రకటించింది.

# ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో మిశ్రమ ఓటింగ్!

## ఏ ఒక్కరికీ రాని మెజార్టీ



**టెహ్రాన్,జూన్ 30:** ఇరాన్ అధ్యక్ష పదవికి జరిగిన పోలింగ్‌లోప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. దేశచరిత్రలోనే అతితక్కువ ఓటింగ్ నమోదయిన క్రమంలో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న సంస్కరణవాది మసూద్ పెజెష్కియాన్‌కు గానీ ఛాందసవాది సయీద్ జలీలీకి గానీ మెజార్టీ దక్కలేదు. దేశ రాజ్యాంగంప్రకారం పోల్ అయిన ఓట్లలో 50శాతంపైగా సాధించినవారే అధ్యక్షుడవుతారు. కాగా ఫైనల్‌గా జరిగినపోలింగ్‌లో అతి తక్కువగా 39.9శాతం మందే ఓటేసారు. 60శాతం మందికి పైగా ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయారు. మొత్తం 2.45 కోట్లమంది ఓటు హక్కు వినియోగించుకోగా తర్వాతరోజు వెలువడిన ఫలితాల్లో పెజెష్కియాన్‌కు 1.04 కోట్లమంది జలీలీకి 90.4లక్షలమంది ఓటు వేసినట్లు అధికారులు ప్రకటించారు. వీరితోపాటే బరిలో నిలిచిన పార్లమెంటు స్పీకర్ వమ్మద్ బాఘెర్ ఖలిబాఫ్‌కు 30.3 లక్షలోట్లు, షియా మతపెద్దమొస్తాఫాకు 2.06లక్షలోట్లు వచ్చాయి. ఫలితాలు వెలువడిన తర్వాత అధ్యక్షబరినుంచి వైదొలుగుతున్నట్లుప్రకటించిన ఖలిబాఫ్ రెండో విడతపోలింగ్‌లో తన మద్దతు జలీలీకే ఉంటుందని చెప్పారు. ఈపరిస్థితుల్లో జులై 5వ తేదీ రెండోదశ పోలింగ్ జరగనుంది. ఈపోలింగ్‌లో ఎక్కువ మందిని తనవైపు తిప్పుకోగలిగితేనే పెజెష్కియాన్‌కు గెలిచే అవకాశాలుంటాయి. లేకుంటే సుప్రీం లీడర్ అయెుతొల్లా ఖొమైనా మద్దతున్న జలీలీదే పైచేయి అవుతుందని అంచనా. ఇరాన్‌లో మరోసారి ఛాందసవాదులే అధికారంలోకి వస్తారని అంటున్నారు. నిరసన తెలపడం అనేది ప్రజల హక్కు. ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండటం ద్వారా ఇరాన్ ప్రజలు నిరసన వ్యక్తం చేసారు. అధ్యక్ష అభ్యర్థులతోపాటుప్రస్తుత వ్యవస్థను సైతం వారు తిరస్కరించారని పరిశీలకులు చెపుతున్నారు. అక్కడ వ్యవస్థల పట్ల ప్రజల్లో ఏమేరకు ఉదాసీనత నిరాశ గూడుకట్టుకునే ఉన్నాయనేందుకు ఇదే ఉదాహరణ అని వారు అంచనావేసారు.




# నైజీరియాలో ఆత్మాహుతి దాడులు

**కనో, జూన్ 30:** నైజీరియాలో వరుస ఆత్మాహుతి దాడులు చోటుచేసుకుంటున్నాయి. మూడు చోట్ల జరిగిన ఈ దాడుల్లో 18 మంది మృతిచెందగా 19 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఈశాన్య నైజీరియాలోని గ్వోజా పట్టణంలో ఒక వివాహ వేడుకలో గుర్తు తెలియని మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. అదే పట్టణంలో మరో మహిళ ఓ ఆసుపత్రిలో ఆత్మాహుతి దాడి చేసింది. వివాహ వేడుకలో మృతిచెందినవారి అంత్యక్రియల కార్యక్రమంలో మరో దాడిచోటు చేసుకుంది. ఈ మూడు ఆత్మాహుతి దాడుల్లో ఇప్పటివరకూ 18 మంది మృతిచెందగా 42 మంది గాయపడినట్లు బోర్నో రాష్ట్ర ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అధికారులు తెలిపారు. మృతిచెందిన 18 మందిలో చిన్నారులు, మహిళలు, గర్భిణీలు కూడా ఉన్నట్లు తెలిపారు. 2014లో ఉత్తర బోర్నో ప్రాంతంలో ఉన్న గ్వోజా పట్టణాన్ని బోకోహరామ్ తీవ్రవాదులు స్వాధీనంచేసుకున్నారు. కెనడియన్ ఆర్మీసాయంతో నైజీరియన్ సైన్యం ఆపట్టణాన్ని తిరిగి 2015లో స్వాధీనంచేసుకుంది. అప్పటినుంచి ఆ పట్టణానికి సమీపంలోని కొండలనుంచి హరామ్ మిలిటెంట్లు దాడులకు తెగబడు తున్నారు. ఇప్పటివరకూ దాడుల్లో 40 వేల మంది చనిపోగా 20 లక్షలమంది వరకూ నిరాశ్రయులయ్యారు.

# హిందూ ఓటుబ్యాంకుపై బ్రిటన్ పార్టీల గురి

## స్వామినారాయణ్ మందిరాల్లో కన్సర్వేటివ్స్, లేబర్‌పార్టీ నేతలు

**లండన్, జూన్ 30:** బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. పోలింగ్‌కు ముందు చివరి వీకెండ్‌కావడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు విస్తృత ప్రచారంలో మునిగిపోయారు. ఈ క్రమంలో అక్కడ హిందూ ఓటర్లపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి పెట్టాయి. ఇందులోభాగంగా కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడు ప్రధాని రిషిసునక్, లేబర్‌పార్టీనేత కీర్ స్టార్మర్‌లు అక్కడ హిందూ దేవాలయాలు సందర్శించి తమ విధానాలతో ఆ వర్గం ఆకర్షించే ప్రయత్నంచేస్తున్నారు. జులై4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో లండన్‌లో ఉన్న శ్రీ స్వామి నారాయణ్ ఆలయాన్ని సందర్శించిన సునాక్ దంపతులు ప్రత్యేక పూజలు చేసారు. సునాక్ మాట్లాడుతూ టి20లో ప్రపంచకప్‌లో భారత్ విజయం మొదలు హిందూమతంపై విశ్వాసం వరకూ అనేక విషయాలు ప్రస్తావించారు. తానూ హిందువునేనని ఆ మతంనుంచి ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. బ్రిటన్ పార్లమెంటు సభ్యుడిగా భగవద్గీతపై ప్రమాణంచేయడం ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. హిందువులు గర్వించేలా విధానాలను కొనసాగిస్తానని ప్రవాసభారతీయులకు హామీ ఇచ్చేందుకు యత్నించారు. మరోవైపు లేబర్‌పార్టీ నాయకుడు కీర్ స్టార్మర్ కూడా కింగ్స్‌బరిలో ఉన్న మరో స్వామినారాయణ్ ఆలయం సందర్శించారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూనే హిందూ ఆలయాల రక్షణ ఈ వర్గంపై దాడులను ధీటుగా ఎదుర్కొనే చర్యలు తమ మేనిఫెస్టోలో ఉన్నాయన్నారు.



2021 గణాంకాలప్రకారం బ్రిటన్‌లో సుమారు 10లక్షలమంది హిందువులున్నారు. వీరిలో ఓటర్ల సంఖ్యకూడా ఎక్కువే. దీనితో ఈ వర్గం ఓట్లు ఆకర్షించేందుకు హిందూ మేనిఫెస్టో పేరుతో ప్రధానపార్టీలుముందుకు పోతన్నాయి. మరోవైపు తాజా ఎన్నికల్లో రిషిసునక్ కాస్త వెన కబడినట్లు పలు సర్వేలు చెపుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రవాస భారతీయుల ఓట్లవైపు ఇరువర్గాలు భారీ స్థాయిలో ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి.

# మాజీ గవర్నర్ తమిళిసైకి జాతీయ పదవి!



**చెన్నై,జూన్ 30:** బిజెపి అధిష్టానం ఆదేశాలను శిరసావహించి రెండురాష్ట్రాల గవర్నర్‌పదవిని వదలుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌కు జాతీయస్థాయి పదవి రానుంది. ప్రస్తుతం కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మునుపటిలా స్వీయ మెజార్టీతో కాకుండా మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం నడపాల్సి వచ్చినందుకుగల కారణాలపై బిజెపి హైకమాండ్ ఇప్పటికే సమీక్ష మొదలుపెట్టింది. ముఖ్యంగా తమిళనాట పార్టీ ఘోర పరాజయానికి గల కారణాలపై కూడా చర్చలు జరుపుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి తక్కువ సీట్లలో గెలిచినరాష్ట్రాలు, ఘోరపరాజయం చూసిన రాష్ట్రాలకు సంబందించి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జిలను మార్చేందుకు వ్యూహరచనలు చేస్తున్నారు. ఈక్రమంలో రెండురోజులకుముందు తమిళిసై ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలవడం కలకలం సృష్టించింది. తమిళిసైకి జాతీయ స్థాయి పదవినిచ్చే విషయంగా అమిత్‌షా ఆమెతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో ముమ్మరంగా పాల్గొంటున్న తమిళిసై జాతీయస్థాయి పార్టీ పదవికోసం పావులు కదుపుతున్నట్లు చెపుతున్నారు. అయితే అధిష్టానం తమిళిసైకి పార్టీపరంగా జాతీయ స్థాయి పదవిని ఇస్తుందా కేంద్ర ప్రభుత్వ అధికారంలోని నామినేటెడ్ పోస్టుఏదైనా ఇస్తుందా అనేదే ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది.

# పూరీ జగన్నాథుడి రథయాత్రకు 315 ప్రత్యేక రైళ్లు



**న్యూఢిల్లీ, జూన్ 30:** పూరీ జగన్నాథుడి విశ్వప్రసిద్ధ రథయాత్ర మహోత్సవాలు జూలై 6 నుంచి 19 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 315 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, డిప్యూటీ సిఎంలు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడలకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ సమాచారమిచ్చారు. ఒడిశాలో అన్ని ప్రధాన పట్టణాల మీదుగా రైళ్లు నడిచేలా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. బాదం పహాడ్, రూర్కెలా, బాలేశ్వర్, సోనేపూర్, దస్‌పల్లా, జునాగఢ్‌రోడ్, సంబల్‌పుర్, కేందుజుహర్‌గఢ్, పారాదీప్, భద్రక్, అనుగుల్, గుణుపుర్ నుంచి ప్రత్యేక రైళ్లు ప్రారంభమవుతాయని ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. సంధ్యా దర్శన్, బహుదాయాత్రకు వచ్చే భక్తుల కోసం కూడా ప్రత్యేక రైళ్లను నడిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొంది.
దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి కూడా కొన్ని ప్రత్యేక రైళ్లను నడిపే అవకాశం ఉంది. అయితే, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. వేడుకలు కొనసాగినన్నాళ్లు భక్తులతో పూరీ రైల్వేస్టేషన్ రద్దీగా మారే అవకాశమున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఫకువాల్ తెలిపారు. రైల్వే శాఖ తరఫున సుమారు 15 వేల మంది భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆనవాయితీ ప్రకారం జగన్నాథుడు సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి గుండిచా మందిరానికి మూడు వేర్వేరు రథాల్లో చేరుకుంటారు. ఆషాఢ శుక్ల పక్షమి హరిశయన ఏకాదశి రోజున నిర్వహించే అపురూప ఘట్టం కోసం లక్షలాది మంది ఎదురు చూస్తుంటారు. ఆ రోజుల పెద్ద మొత్తంలో రైళ్లు నడపాలని అధికారులు భావిస్తున్నారు.

## నా మరణానంతరం 'గేట్స్'కు విరాళాలు ఉండవు

### ప్రపంచ కుబేరుడు వారెన్ బఫెట్



**వాషింగ్టన్, జూన్ 30:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన వారెన్ బఫెట్ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌కు పెద్ద మొత్తంలో విరాళాలు ఇస్తూ వస్తున్నారు. ఇటీవల కూడా రూ. కోట్ల విలువైన షేర్లను కేటాయించారు. అయితే, తాను చనిపోయిన తర్వాత ఆ విరాళాలు ఉండవని చెప్పారు. వాటిని తన ముగ్గురు కుమారులు నిర్వహిస్తారని, ఇందుకు సంబంధించి వీలునామాలో మార్పులు చేసినట్లు తాజా నివేదిక వెల్లడించింది. 'నా మరణం తర్వాత బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు డబ్బులు రావు. నా పిల్లలకు వీటిని నిర్వహించగల సామర్థ్యం ఉందని విశ్వసిస్తున్నా' అని వారెన్ బఫెట్ తన వీలునామాలో పేర్కొన్నారు. ఇప్పటికే వారు వేర్వేరు దాతృత్వ సంస్థలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన మరణానంతరం ఆ వారసత్వాన్ని కొనసాగిస్తారని అన్నారు. సంపదలో 99శాతం తన కుటుంబానికి చెందిన నాలుగు దాతృత్వ సంస్థలతోపాటు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు కేటాయించినట్లు బఫెట్ గతంలో వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను వీలునామాలో పేర్కొన్నారు. అయితే, వీలునామాను ఇప్పటికే పలుమార్లు సవరించిన ఆయన.. తన మరణానంతరం గేట్స్ ఫౌండేషన్‌కు వాటిని నిలిపివేయనున్న విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో బఫెట్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి మాత్రం బిల్‌గేట్స్ సంస్థకు విరాళాలు కొనసాగుతాయన్నారు. బెర్క్‌షైర్ హాత్‌వే అధినేత వారెన్ బఫెట్ సంపద విలువ సుమారు 130 బిలియన్ డాలర్లుగా ఉంది.

# అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంవిఎ కూటమి సంయుక్తపోటీ!



**పూణె, జూన్ 30:** మహారాష్ట్ర అసెంబ్లీకి వచ్చే అక్టోబరులో ఎన్నికలు జరగనున్నందున అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎంవిఎ కూటమిగా ఏర్పడి పోటీచేస్తుందని నేతలుప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ, శివసేనథాకరేపార్టీ, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీలు సంయుక్తంగా కలిసి పోటీచేస్తామని ప్రకటించారు. పవార్ కూడా అదే రీతిలో స్పందిస్తూ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చిన్నపార్టీల శ్రేయస్సును పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉందని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని అసెంబ్లీలోకూడా ప్రజా ప్రయోజనాలు పరిరక్షించేందుకు ఎంవిఎ కూటమి మళ్లీ పోటీచేస్తుందని ప్రకటించారు. గతంలో 2019 నవంబరునుంచి 2022 జూన వరకూ ఎంవిఎ కూటమి పార్టీప్రభుత్వం ఏర్పాటుచేసింది. తదనంతరం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోజరిగిన తిరుగుబాటుతో బిజెపి షిండే వర్గం కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రాష్ట్రంలో మార్పు అనివార్యం అని అందుకు ప్రతిపక్షాలు ఆబాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని పవార్ అన్నారు. మహాభారతంలో అర్జునుడు ఒకచేపను ఎలా గురిపెట్టాడో ఇపుడు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనే మాకళ్లన్నీ గురిపెట్టి ఉన్నాయని అన్నారు. థాకరే మాట్లాడుతూ సీట్ల వాటాలు ఇవన్నీ కూడా సమీపించేకొద్దీచర్చలు జరుగుతాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్సీపీ ఎస్పీ, శివసేన యుబిటి, కాంగ్రెస్ పార్టీలపట్ల ఆదరణ పెరిగిందని ఈ మూడు పార్టీల తరహాలోనే వామపక్ష పార్టీలు, రైతులు, కార్మికుల పార్టీ కూడా మాతోనే ఉన్నాయని, వాటికి మేం లోక్‌సభలో సీట్లు ఇవ్వలేకపోయామని, ఇపుడు ఈ పార్టీలను కూడా తమలో భాగంచేసు కోవాలని, అందుకే వారినిసైతం కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈచిన్నపార్టీలతోకూడా కలిసి వెళతామన్నారు. రాష్ట్రబడ్జెట్‌పై స్పందించిన శరద్‌పవార్ ఖాళీ జేబుతో మార్కెట్‌లోకి వెళితే ప్రయోజనం ఏముంటుందని, ఇది కేవలం కొద్దిరోజులకేనని వాస్తవాలు మీకే తెలుస్తాయని అన్నారు. మహిళలకు నెలసరి 1500 రూపాయలు భృతితో పాటు మూడు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు, నిరుద్యోగ యువతకు పదివేల రూపాయల భృతి ఇచ్చి వృత్తినైపుణ్యంలో తర్ఫీదు వంటివాటితో ఏక్‌నాథ్ షిండేప్రభుత్వం 2024-25 బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది.

# అయోధ్యలో రామ్‌పథ్ రోడ్డుకు భారీ గుంతలు


**లక్నో,జూన్ 30:** అయోధ్యలో రూ.311 కోట్ల ఖర్చుతో నిర్మించిన రామ్‌పథ్ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ కుంగిపోతోంది. రామమందిరానికి దారితీసే 14 కిలోమీటర్ల ఈ వలయాకార రహదారిపై ఆలయ గేటుకు అరకిలోమీటరు దూరంలోనే ఒక మీటరు వ్యాసార్థం కలిగిన గొయ్యితోపాటు ఆలయానికి 1.5 కిలోమీటర్ల దూరంలో ఆరుమీటర్ల వ్యాసార్థంతో మరో రెండు భారీ గోతులు ఏర్పడ్డాయి. ఇక అయోధ్యధామ్ రైల్వేస్టేషన్‌లో నిర్మించిన 40 మీటర్ల పొడవైన ప్రహరీ సైతం కుప్పకూలింది. పలు ఇళ్లతోపాటు ప్రభుత్వ కార్యాలయాలను వాననీరు ముంచెత్తింది. పట్టణంలో కొత్తగా ఏర్పాటుచేసిన డ్రైనేజి వ్యవస్థ ధ్వంసం అయిందని, ఆలయ నిర్మాణానికి ముందు ఇలాంటి సమస్యలు ఎప్పుడూ లేవని స్థానికులు చెపుతున్నారు. రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వం హడావిడిగా నిర్మాణాలు పూర్తిచేయడమే దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. కాగా పలు ప్రాంతాల్లో రోడ్లు కుంగిపోయిననేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ పనుల కోసం రోడ్లను దిగ్బంధించడంతో యాత్రీకులు అవస్థలు పడుతున్నారు. రోడ్లనిర్మాణంపరంగా విదినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరుగురు మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేసింది. మరోవైపు భారీ వర్షాలతో రామమందిరం గర్భగుడిపైకప్పు లీకయిందని ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రదాస్ ఇటీవలే ఆరోపించిన సంగతి తెలిసిందే. అయోధ్య రామమందిరం నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు బిజెపిపైవిరుచుకుపడ్డారు. ప్రార్థనా స్థలాలు కూడా బిజెపికి దోపిడీ వనరులుగా మారాయని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు కూడా.



# డిప్యూటీ స్పీకర్‌పదవి ఆయనకే ఇవ్వండి..!

## ఫైజాబాద్ ఎంపి అవధేశ్‌కు టిఎంసి అధినేత్రి సిఫారసు

**న్యూఢిల్లీ, జూన్ 30:** 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా మరోసారి ఎన్నికైనసంగతి తెలిసిందే. ఈనరకమంలోనే డిప్యూటి స్పీకర్ పదవిపై అన్ని వర్గాల్లోను ఉత్కంఠ నెలకొంది. ఆపదవిని తమ కూటమి ఎంపికే ఇవ్వాలనికేంద్రంలోని బిజెపి యోచిస్తోంది. మరోవైపు విపక్ష కూటమిలోని భాగమైన తృణమూల్‌కాంగ్రెస్ మాత్రం సమాజ్‌వాదీపార్టీ ఎంపికే ఆ సీటు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తోంది. సమాజ్‌వాదిపార్టీకి చెందిన అవధేశ్‌ప్రసాద్ సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యలోని ఫైజాబాద్ నుంచి ఎంపిగా గెలుపొందారు. ఆయన మాత్రమే డిప్యూటీ స్పీకర్ పదవికి అర్హుడని భావించిన తృణమూల కాంగ్రెస్ ఆస్థానాన్ని ఆయనకు కేటాయించాలని కేంద్రాన్ని ఆదివారం కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. డిప్యూటి స్పీకర్‌పదవిపై అధికార విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో 48 ఏళ్ల తర్వాత ఈపదవికి ఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై విజయం సాధించి మరోసారి ఈపదవికి ఓంబిర్లా ఎన్నికయ్యారు. ప్రస్తుతం



డిప్యూటీ స్పీకర్ పదవిలో తమ కూటమిలోని లోక్‌సభ సభ్యుడికి ఇవ్వాలని ఎన్డీయే ఆలోచిస్తుండగా టిఎంసి మాత్రం ఆ పదవిపై భిన్నరీతిన స్పందించింది.

# ఆరోగ్యరీత్యా నువ్వు పోటీచేయకపోవడమే మంచిది

## జో బైడెన్‌కు బాల్యస్నేహితుడు జేపారిని లేఖ

**వాషింగ్టన్,జూన్ 30:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆరోగ్యరీత్యా బైడెన్ పోటీచేయకపోవడమే మంచిదని ఆయన బాల్యస్నేహితుడు ప్రముఖ రచయిత జెపారిని స్పందించారు. ఆయన రాసిన బహిరంగ లేఖ సిఎన్ఎన్ ఒపినియన్ పేజీలో ప్రచురించారు. అమెరికాలో చాలా కొద్దిమంది నాయకులు విశాల హృదయాన్ని మితవాద భావాలనుకలిగి ఉన్నారని వారిలో బైడెన్ కూడా ఉంటారన్నారు. కానీ ఇపుడు నువ్వుకూడా నాలాగా చాలా ముసలాడివి అయి పోయావు. రోజంతా పనిచేసేందుకు బలవంతంగాశక్తిని కూడదీసుకోవాల్సి రావడం ఎలా ఉంటుందో నాకు తెలుసు అని మనకు వయసు పైబడిపోయింది. ఒకప్పుడు సహకరించినట్టుగా శరీరాలు ఇపుడు సహకరించవని ఒక్కోసారి ఉదయం లేవడానికి కూడా ఇబ్బంది పడిపోతామని అన్నారు. అట్లాంటాలో గురువారం హాజరయిన డిబేట్ చూసాక నాకు ఏడుపొచ్చినంత పనైందని వేదికపైకి రావడానికే నువ్వు ఇబ్బంది పడడటం కనిపించిందన్నారు. వేదికపై నువ్వు తడబడడం అయోమయంగా చూడటం నాకు స్పష్టంగా అర్థమైందని, నువ్వు ఎప్పటివాడివో నీలో గట్టిదనంలేదు. పెళుసు బారిపోయావు. నీ పరిస్థితి చూసాక నాకు తెలియకుండానే ఏడ్చేశానని అన్నారు. నీకోసం దేశం కోసం కన్నీరుపెట్టాను అని జేపారిని తన బహిరంగ లేఖలో వెల్లడించారు.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## మానసిక దివ్యాంగుని పట్ల మంత్రి రామానాయుడు మానవత్వం....



పాలకొల్లు ప్రభాతవార్త: పాలకొల్లులో ఆదివారం రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆయన కార్యాలయానికి వచ్చిన మానసిక దివ్యంగుని పట్ల మానవత్వాన్ని చాటుకున్నారు. పూలపల్లికి చెందిన 17 సంవత్సరాల మానసిక దివ్యాంగుడు పామర్తి హేమంత్ సాయి పవన్ తో అతని తల్లిదండ్రులు మంత్రి ని కలిశారు. అతని మానసిక పరిస్థితిని స్వయంగా చూసి చలించిన మంత్రి అతన్ని ఎత్తుకున్నారు. సమస్య ఏమిటంటూ అడగగా ప్రస్తుతం దివ్యాంగుల పెన్షన్ మూడు వేలు ఇస్తున్నారని, మీ దయవల్ల రేపటి నుంచి ఆరు వేలు పెరుగుతుందని అయితే తమ కుమారుడికి పూర్తి వైకల్యం ఉండడం వలన పెన్షన్ సొమ్ము పెరిగేలా చూడాలంటూ అతని తల్లిదండ్రులు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి తప్పనిసరిగా వంద శాతం వైకల్యం వర్తించేలా పెన్షన్ సొమ్ము రూ 15000 వరకు అందేలా చూస్తానంటూ భరోసా ఇచ్చారు. శరీరం వేడిగా జ్వరం వచ్చినట్లుగా ఉందని కపం కూడా ఉన్నట్టుంది అని మంత్రి రామానాయుడు తెలిపారు. బృందావన్ ఆసుపత్రి డాక్టర్ వర్మ గారికి చూపించండి.వైద్యం చేసేలా నేను డాక్టర్ గారి తో మాట్లాడుతానని మంత్రి రామానాయుడు చెప్పగా అక్కడికి తీసుకెళ్లి వైద్యం చేయించారు.

## మార్టేరు శ్రీ వెంకన్న బాబుని దర్శించుకున్న పితాని దంపతులు



పెనుమంట్ర, జూన్-30, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆచంట శాసన సభ్యులు పితాని సత్యనారాయణ అనంత లక్ష్మి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు ఆచంట నియోజకవర్గం నాయకులు సన్నాయి డప్పులుతో బాణాసంచా తో స్వాగతం పలికారు. దేవస్థానం చైర్మన్ చినబాబు దగ్గరుండి స్వామీ వారి దర్శనం చేయిం చారు. అనంతరం పితాని సత్యనారాయణ దంపతులు కు పట్టు వస్త్రాలు తో సన్మానిం చారు. అనంతరం ఇరవై మంది ఆడవాళ్లు చే అనంత లక్ష్మి గారికి పసుపు కుంకుమ ఇప్పిం చారు. ఈ కార్యక్రమం లో నాయకులు అభిమానులు అధికారులు పోలోనారు

## నేడు ప్రజా పిర్యాదుల పరిష్కారకార్యక్రమం కలెక్టర్ నాగరాణి



భీమవరం జూన్ 30 ప్రభాతవార్త : నేడు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి. నాగరాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రజల నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్) ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10.00 నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## నేడే ఎమ్మెల్యే ఆరిమిల్లిచే పింఛన్లు పంపిణీ

అత్తిలి – జూన్ 30 ( ప్రభాత వార్త ): తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ అత్తిలి గోగులమ్మపేటలో పింఛన్లు పంపిణి చేస్తారని మండల తెలుగు దేశం అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ తెలిపారు. ఈ పంపిణి కార్యక్రమంలో మిత్ర పక్షాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

# నేడు పెన్షన్ల పండగ

- ఖజానా ఖాళీ.... అయినా
- మాట నిలబెట్టుకున్న చంద్రన్న
- సీఎం గొప్ప మానవతావాది
- జగన్ చేసిన అప్పులు 12 లక్షలు కోట్లు
- నేడు పెన్షనర్లకు వేలకు వేలు పంపిణీ
- మార్కెట్ జోష్ షురూ
- పాలకొల్లులో నిమ్మల ప్రెస్ మీట్

ప్రభాతవార్త.... పాలకొల్లు నర్సాపురం : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పెన్షన్లు పంపిణీ పండగ రానే వచ్చింది. వృద్ధులు వితంతువులకు 7000... దివ్యాంగులకు 15000 మరి కొంతమంది వ్యాధిగ్రస్తులకు 16000 దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగాపెన్షన్ అందుకోబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 65 లక్షల మందికి నాలుగు వేల కోట్ల రూపాయలు ఇంటికి తీసుకువెళ్లి మరీ ఇవ్వబోతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా ఏర్పాట్లు చేసింది. పెన్షన్ల పంపిణీ పై ఎవరికి ఎలాంటి రాయితీ అనే విషయాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆదివారం ప్రెస్మీట్లో వివరించారు. జగన్ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి 12 లక్షల కోట్లు అప్పు పెట్టిన పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా పెద్ద ఎత్తున పెన్షన్ సొమ్మును పెంచి పంపిణీ చేయబోతున్నామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జులై ఒకటో తేదీన పంపిణీ చేయబోయే పెన్షన్ల పెంపు సొమ్మును ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రతి లబ్ధిదారుని ఇంటికి నేరుగా వెళ్లి అందించేలా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో పెన్షన్ల పెంపు పంపిణీ గురించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ఆదరణ లేక నిరాధారణకు గురైన దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబు పెన్షన్ సొమ్మును పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న మానవతా వాదిగా నిలిచారన్నారు.జగన్ ఐదేళ్లు విడతలగా పెన్షన్ పెంచడం వలన దివ్యాంగులు వృద్ధులు వితంతువులు నష్టపోయారని మంత్రి రామానాయుడు తెలిపారు. దివ్యాంగులకు మూడు వేలు నుంచి ఆరు వేలు,వృద్ధులు వితంతువులకు మూడు వేలు నుంచి నాలుగు వేలు కు పెంచి పంపిణీ చేస్తున్నామన్నారు. రైతు బిడ్డగా 50 లక్షల పలికే ఎకరం పొలం ఆరుగాలం శ్రమించి ప్రకృతి కరుణిస్తే ఏడాదికి నలభై వేలు ఆదాయం ఉంటుందని ప్రస్తుత పెంచిన పెన్షన్ వల్ల దివ్యాంగులకు రూ 72వేలు, వృద్ధులు వితంతువులకు రూ 48వేలు ఆదాయం సమాకూరుతుందన్నారు. అంటే కోటి నుంచి కోటిన్నర వరకు స్థిరాస్తినిచ్చినట్లేనని మంత్రి రామానాయుడు తెలిపారు. పెద్ద ఎత్తున పెన్షన్ సొమ్ము పెంచడం వలన పాలకొల్లు నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో 8.79 కోట్లు అవసరం కాగా నేడు 20 కోట్లుకు పెరిగిందన్నారు రాష్ట్రంలో మొత్తం 65.18 లక్షల మందికి 4,404 కోట్లు పంపిణీ జరుగుతుందన్నారు. పెన్షన్ పథకం రాష్ట్రంలో తొలిగా అమలు చేసిన ఘనత ఆనాడు టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎన్టీఆర్ దే అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వృద్ధులు వితంతువులకు 200 పెన్షన్ను రెండు వేలకు,దివ్యాంగులకు 500 ఉన్న పెన్షన్ 3000కు పెంచారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దివ్యాంగులకు రూపాయి కూడా పెంచకపోవడం దారుణం అన్నారు. వృద్ధులు వితంతువులకు విడతలుగా పెంచడం వలన ఐదేళ్లలో 30000 నష్టపోయారు అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నేరుగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక రోజుగా అభివర్ణించారు. జగన్ రాజకీయ లద్దుకోసమే సచివాలయ ఉద్యోగులతో ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ వెసులుబాటు ఉన్న లబ్ధిదారులను ఇబ్బంది పెట్టేందుకే సచివాలయాల వద్ద, బ్యాంకు ఖాతా అందించారన్నారు. నేటి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులతోనే తొలి రోజున 100శాతం అందేలా అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారథి, ఎంపీడీవోలు అనుపమ,సుహాసిని,శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఐటి మంత్రి లోకేష్ ను కలిసిన కాపా



నూజివీడు, జూన్ 30 ప్రభాతవార్త: మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖ ల మంత్రి నారా లోకేష్ ను నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, ఏఎంసీ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్, రావిచెర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు ఇటీవల కలిశారు. మంత్రిగా ఎన్నికైన ఆయనకు అభినందనలు , హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిగా ఎన్నికైన లోకేష్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో ఆయా శాఖలకు వన్నె తీసుకురావాలన్నారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే లోకేష్ వంటి యువ నాయకులకు అధికారం తప్పనిసరి అన్నారు. ఆయనను కలిసిన తర్వాత నూజివీడు వచ్చిన కాపా శ్రీనివాసరావు విలేకరులతో నూజివీడులో మాట్లాడుతూ లోకేష్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు ఆ శాఖలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశస్థాయిలో మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నారా లోకేష్ ప్రజల శ్రేయస్సును కాపాడేందుకు చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు. తద్వారా రాష్ట్రం కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కీలకమైన విద్యాశాఖ లోకేష్ కు ఇవ్వడం కారణంగా విద్యావ్యవస్థలో పేరు మార్పులు తీసుకురానున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వినూత్న మార్పులు తీసుకొచ్చి పేదలకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. నూజివీడు నియోజకవర్గం కొన్ని సమస్యలను తీసుకెళ్లడం జరిగిందని వాటి పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ గంగానమ్మ జాతర, పి. అంకంపాలెంలో పండుగ వాతావరణం





జీలుగుమిల్లి–ప్రభాతవార్త :జీలుగుమిల్లి–ప్రభాతవార్త మండలంలోని పి అంకంపాలెంలో కొలువైయున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 16వవ తేదీ నుండి ప్రారంభమైన అమ్మవారు ఉత్సవాలు నేటితో ఘనంగా ముగియనున్నాయి. ఎంతో శక్తివంతమైన దేవతగా, తమ గ్రామ ఇలవేల్పుగా శ్రీ గంగానమ్మ అమ్మవారు ఎంతో ప్రత్యేకమని భావిస్తూ అమ్మవారికి గ్రామస్తులు అమ్మవారి మొక్కులు తీర్చుకుంటున్నారు.

**ఆలయ నిర్మాణం అదృష్టంగా భావిస్తున్నా:–**

పి. అంకంపాలెం గ్రామ వాసిగా శ్రీ గంగానమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ కర్తగా తన చేతులు మీదుగా ఆలయాన్ని నిర్మించడంపట్ల తన అదృష్టంగా భావిస్తున్నట్లు సీనియర్ నాయకులు రుద్రరాజు రంగరాజు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో అమ్మవారి గుడి ఉన్న అది చిన్నదిగా ఉండడంతో పాటు, 11 ఏళ్లకు ఒకసారి జరిగే అమ్మవారి కొలుపులు దగ్గర పడటంతో గ్రామస్తుల కోరిక మేరకు రూ. 7.00 లక్షల వ్యయంతో నూతన ఆలయం అమ్మవారి దయతో నిర్మించానని రంగరాజు ప్రభాతవార్తకు తెలిపారు.

**గ్రామం సుభిక్షంగా ఉండాలని:–**

11 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరను గ్రామం అంతా కలిసి, రాజకీయాలకు.. అతీతంగా పెద్దలంతా ఒక్కటై, గ్రామం అంతా సుభిక్షంగా ఉండాలని స్థానిక ఎంపిటిసి నాలి శ్రీనివాసరావు తెలిపారు , ఊరంతా పాడి పంటలతో, గ్రామస్తులంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అమ్మవారి జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నామన్నారు.

**ఊరంతా పండగే:–**

పి అంకంపాలెం గ్రామం శ్రీ గంగానమ్మ జాతరతో ఊరంతా పండగలా మారిపోయింది. గత 15 రోజుల నుండి మేళ తాళాల మధ్య జరుగుతున్న జాతరకు నేటితో ముగియ ఉండడంతో గ్రామ ఆడపడుచులు, బంధువుల రాకతో ప్రతి ఇల్లు జాతర శోభ సంతరించుముంది. అంతేకాకుండా జాతర చివరి రోజు అయిన సోమవారం ప్రతి ప్రతి ఇంట విందు భోజనాలతో జాతర ముగియనుందని గ్రామ పెద్దలు నాలి శ్రీనివాస రావు, పెద్ద గొల్ల ఎం జగ్గారావు, పెద్దకాపు డి పెద్ద లక్ష్మయ్య తెలిపారు.

## పోలవరం పనులు పరిశీలించిన అంతర్జాతీయ నిపుణుల బృందం



ప్రభాతవార్త.... ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా :పోలవరం ప్రాజెక్టు ఎందుకు నిలిచిపోయింది. ప్రాజెక్టు నిర్మాణంలో అడ్డంకులు ఏమిటి? పనులను తిరిగి ఎలా ప్రారంభించాలి అనే అంశాలపై అంతర్జాతీయ నిపుణుల బృందం పరిశీలిస్తోంది. 4 రోజుల పర్యటనలో భాగాంగా కాఫర్ డ్యామ్లు, డయాఫ్రమ్ వాల్ను పరిశీలించిన అనంతరం, పనుల పురోగతిపై నివేదిక ఇవ్వనున్నారు. పోలవరంలో కీలక సాంకేతిక సవాళ్లను పరిష్కరించేందుకు అంతర్జాతీయ జలవనరుల నిపుణుల బృందం ప్రాజెక్టును పరిశీలిస్తోంది. అమెరికా, కెనడాల నుంచి నలుగురు నిపుణులు వచ్చారు. కేంద్ర, రాష్ట్ర జలనరుల శాఖ అధికారులతో ఢిల్లీలో నిపుణులు బృందం సమావేశం అయ్యారు. అనంతరం రాత్రి రాజమండ్రికి చేరుకున్న నిపుణులు, పోలవరం ప్రాజెక్టు వద్ద అధికారులతో భేటీ అనంతరం ప్రాజెక్ట్ సైట్?ను పరిశీలిస్తున్నారు. అధికారులను అడిగి ప్రాజెక్టు వివరాలు తెలుసుకున్నారు. కెనడాకు చెందిన నలుగురు నిపుణులు శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. నేటి నుంచి వారు పోలవరంలో తమ పని ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు అంతర్జాతీయ నిపుణులు అక్కడే ఉంటారు. మొదటి రెండ్రోజుల పాటు ప్రాజెక్టును పూర్తిగా పరిశీలిస్తారు. ప్రతి కట్టడాన్ని క్షుణ్ణంగా పరిశీలించేలా పర్యటన షెడ్యూల్ సిద్ధమైంది. ఆ తర్వాత మరో రెండ్రోజుల పాటు సమస్యలను పరిష్కారాలపై మేధోమథనం చేయనున్నారు. ఇందులో పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్యులు, కేంద్ర జలసంఘం నిపుణులు, సీఎస్ఎంఆర్ఎస్ సంస్థ ప్రతినిధులు, వ్యాప్కోస్, బావర్, కెల్లర్, మేఘా కంపెనీ ప్రతినిధులు, అంతర్జాతీయ డిజైన్ సంస్థ అఫ్రి ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. ఆ తర్వాత నైపుణ్య ఏజెన్సీలు, నిపుణులతో అంతర్జాతీయ నిపుణుల బృందం చర్చించనున్నారు.

**అంతర్జాతీయ స్థాయి నిపుణులు**

పోలవరం ప్రాజెక్టులో ఏర్పడ్డ అనిశ్చిత పరిస్థితులు, పెను సవాళ్ల పరిష్కారానికి అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం అవసరమని కేంద్ర జలసంఘం నిర్ణయించిన క్రమంలో ఈ అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా డిజైన్లను రూపొందించేందుకు అంతర్జాతీయ డిజైన్ ఏజెన్సీ అఫ్రి సాయం తీసుకుంటున్నారు. వీరికి తోడు అమెరికాకు చెందిన డేవిడ్ బి పాల్, గియాస్ ఫ్రాంకో డి సిస్కో, సీస్ హించ్బెర్గర్, కెనడాకు చెందిన రిచర్డ్ డోన్నెల్లీలు నియమితులయ్యారు. పోలవరం ప్రాజెక్టులో సవాళ్లకు సంబంధించిన కీలక అంశాల్లో వీరంతా నిపుణులు. అంతర్జాతీయ డ్యాం భద్రత నైపుణ్యం, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్, స్ట్రక్చరల్ సొల్యూషన్స్, సివిల్ ఇంజినీరింగ్, హైడ్రాలిక్ నిర్మాణాలు, జియో టెక్నికల్ ఇంజినీరింగ్ వంటి అంశాల్లో వీరికి అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం ఉండటంతో వీరిని ఎంచుకున్నట్లు కేంద్ర జలసంఘం పేర్కొంటోంది.



## టిడ్కో నివాసియుల్లో ఏ ఒక్కరు రేషన్ అందలేదని అనకూడదు - మంత్రి రామానాయుడు



పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు టిడ్కో గృహాల సముదాయ కాలనీలో నివాసం ఉంటున్న ఏ ఒక్కరూ రేషన్ అందలేదని అనకూడదనే ఉద్దేశంతోనే రేషన్ దుకాణం ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన ఆదివారం కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణం ను ప్రారంభించారు. ముందుగా మంత్రి రామానాయుడుకు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. మంత్రి రామానాయుడు స్వాగత కటౌట్లు బెలూన్లు తో ప్రాంగణమంతా ముంచేత్తారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో పేదలు, మహిళల సొంత ఇంటి కల తీర్చేలా 7159 గృహాలను 90 శాతం పూర్తి చేయగా వైసీపీ ఐదేళ్లలో అర బస్తా సిమెంట్, రూపాయి ఖర్చు గాని చేయలేదన్నారు. ప్రభుత్వంపై ఐదేళ్ల పోరాటపలితంగా కొద్దిమందికి ఇంటి తాళాలు అప్పగించిన మౌలిక వసతులను పట్టించుకోలేదన్నారు .కాలనీ వాసులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రధానంగా తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, పరిశుభ్రత మెరుగుపడేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే రేషన్ వాహనం పనులకు వెళ్లే సమయంలో రావడం వలన సరుకులు అందడం లేదని కాలనీ వాసులు నా దృష్టికి తీసుకురాగా తాసిల్దార్ తో మాట్లాడి రేషన్ దుకాణం ఏర్పాటు చేశామన్నారు. దీనివల్ల వీలున్న సమయంలో బియ్యం పంచదార కందిపప్పు వంటి సరుకులు తీసుకునే అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జీవీ రాష్ట్ర టిడిపి కార్యదర్శి పిచ్చేట్టి బాబు,, కర్నెన రోజారమణి, కర్నేనా గౌరు నాయుడు, ధనాని సూర్య ప్రకాష్, కోడి విజయభాస్కర్ బొప్పన చిన్న సంగుల విజయలక్ష్మి కాసాని శశిరేఖ బందెల భాస్కరరావు అల్లం తాతాజీ పెందుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే పెంచిన 7 వేల రూపాయల పింఛన్ల పంపిణీ

**- ఏలూరు జిల్లాలో 2.68 లక్షల మందికి రూ.182.73 కోట్లు పంపిణీ**

**- రాష్ట్ర గృహనిర్మాణ , సమాచార శాఖ మంత్రి పార్థసారథి**



నూజివీడు,జూన్ 30 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలు లో వృద్ధాప్య పింఛన్లు జూలై మాసానికి సంబందించి రూ. 4వేలు ,గత మూడు నెలల ఏరియర్స్ రూ. 3వేలు కలిపి మొత్తం 7 వేల రూపాయలు పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ , సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.ఏలూరు జిల్లాలో 2.68 లక్షల మందికి రూ.182.73 కోట్లు పంపిణీ కి అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఉదయం 6 గంటలకు పార్టీ నాయకులు ,మండల, గ్రామ వార్డు నాయకులు, అభిమానులు అందరూ సమన్వయంతో సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి ఒక పండుగ వాతావరణంలో అవ్వ తాతలకు పింఛన్లు పంపిణీ చేసి పించనుదారుల కళ్ళలో ఆనందాన్ని నింపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అంతా కలిసికట్టుకొని పెద్ద ఎత్తున కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ,ఉదయం : 6 గంటలకు నూజివీడు రూరల్ మండలం, పోతురెడ్డిపల్లి గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమం, ఉదయం 7:30 నిమిషాలకు నూజివీడు పట్టణం గాంధీనగర్ లో పింఛన్ పంపిణీ కార్యక్రమం , ఉదయం 10 గంటలకు ఆగిరిపల్లి లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

## అన్నదానం మహాదానం - మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి



కైకలూరు జూన్ 30 (ప్రభాతవార్త) : అన్ని దానాల్లో కన్నా అన్నదానం మహాదానమని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు తెలిపారు. కైకలూరు నియోజకవర్గం లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు డొక్కా సీతమ్మ స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ఆదివారం 12 వ రోజుకు చేరింది. అన్నదాతగా కోరగంటి పాలెం గ్రామానికి చెందిన తూము రవి, రమాదేవిల పెళ్లిరోజు సందర్భంగా వారి ఆర్థిక సాయంతో సుమారు 400 మందికి అన్నదానం చేయడం జరిగింది. అన్నదానంలో పాల్గొన్న కమ్మిలి విఠల్ మాట్లాడుతూ దాతల సహాయంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 12 రోజుకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తూము రవి దంపతులు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ను అధికారికంగా ప్రారంభించేంతవరకు అన్నదానం చేస్తాం అని తెలిపారు. అనంతరం దాతల పెళ్లిరోజును పురస్కరించుకుని ఎన్డీఏ కుటమి నాయకులు కేకును కట్ చేయించి ఘనంగా సత్కరించారు. కైకలూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ ), తోట లక్ష్మి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పూల రామచంద్రరావు, పేరిచేర్ల ప్రసాద్ రాజు, పైడిపాటి శివశంకర్, తులసి పూర్ణ , తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే అల్లు సత్యనారాయణ నిమ్మల రామానాయుడు ని కలిసిన సందర్భంగా మంత్రి ఆయనను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ప్రభాతవార్త పాలకొల్లు

## పెద్ద కాలువ ప్రక్షాళన మొదలు నిధులు కోసం చూడకుండా నాయికర్ ముందడుగు





ప్రభాతవార్త నరసాపురం: ఎవరో వస్తారని... ఏదో చేస్తారని... అనుకోకుండా సర్కారు నిధులకై వేచి ఉండకుండా రైతుల కష్టాలను గుర్తించి పంట నష్టం ఆపడం కోసం నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నడుం బిగించారు. దొరికిన కాడికి తినేద్దామనుకునే రోజుల్లో జేబు డబ్బులు పెట్టుకొని ముందు చొరవ చేసి పది కిలోమీటర్ల మేర చిట్టడివిగా మారినా పెద్ద కాలువ భరతం పట్టడానికి చర్యలు చేపట్టారు. ఏం మాయలు మంత్రాలు లేకుండా ఈ కాలువపై ఎవరైనా హాయిగా నడిచి వెళ్ళిపోవచ్చు. అంతగా తూటు గుర్రపు డెక్క పెరిగిపోయాయి. రాత్రివేళ అయితే ఏదో గ్రీన్ రోడ్డు అనుకునే దానిపై వాహనాలు వెళ్లే పరిస్థితి. అప్పుడు గాని తెలియదు అది కాలువ అని . అంత దారుణంగా కాలువలో చూడు గుర్రపుడెక్క చెత్త చెదారం శవాలు పెరిగిపోయాయి. పైగా సాగునీరుకి తాగునీరుకి 31 వార్డుల నగరానికి 30 గ్రామాల ప్రజలకి ఏ నియోజకవర్గంలో ఇదే ముఖ్య కాలువ. అయినా సర్వనాశనం అయిపోయింది. సాగు కి తాగునీరుకి వీలుగా లేదు. అందుకే నాయకర్ ఈ సమస్యను ప్రధానంగా గుర్తించి చొరవ చూపెట్టారు. ఆదివారం పనులు ప్రారంభించారు. కేవలం నిధుల పంపిణీ కాకుండా పనులు కూడా మొదలు పెడుతున్నారు. రైతులు కూడా హమ్మయ్య అని ఊపిరి తీసుకుంటున్నారు.



## మానసిక రోగికి మానవత సేవా సంస్థ ఆర్థిక సహాయం

కైకలూరు జూన్ 30 (ప్రభాతవార్త) : కలిదిండి గ్రామానికి చెందిన మెండి శివభారత్ అనే వ్యక్తి మానసికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున రూ 17 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం కైకలూరు పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని రామకృష్ణ మఠం నందు అధ్యక్షురాలు కొండ్రెడ్డి చిట్టెమ్మ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన కార్యవర్గ నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసికంగా ఇబ్బంది పడుతున్న వ్యక్తికి మెడిసిన్ నిమిత్తం రూ 17 వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు పేర్కొన్నారు. నిస్వార్థ సేవలకు మారు పేరు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అని కొనియాడారు. అనంతరం పలువురు విద్యార్థులు తమ సమస్యలను మానవతా సేవా సంస్థకు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.



## కొవ్వలి సేవలు ఎనలేనివి



ప్రభాతవార్త.... నరసాపురం రూరల్ : సమాజానికి కొవ్వలి రామ్మోహన్ నాయుడు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని 31 వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ) అన్నారు. ఆదివారం నరసాపురం పట్టణం చినమామిడిపల్లి నాగారమ్మ ఆలయం వద్ద కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 52 వ ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ పాలూరి బాబ్జీ ప్రారంభించి మాట్లాడారు. దానం గుణంలో, గుప్త దానాలు చేయడంలో కొవ్వలి రామ్మోహన్ నాయుడుకు మించిన వారు లేరని అన్నారు. ఆయన సంపాదనలో ఎక్కువ మొత్తాన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించడం గొప్ప విషయమన్నారు. విద్యా, వైద్య పరంగా ఎంతోమందిని ఆర్థికంగా ఆదుకున్న ఘనత కొవ్వలి నాయుడుకే దక్కుతుందని అన్నారు. పేదల కోరిక మేరకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఆక్యుపంక్చర్ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి, ఆక్యుపంక్చర్ వైద్యులు కొండా శ్రీధర్ మాట్లాడుతూ సర్వరోగ నివారిణి ఆక్యుపంక్చర్ వైద్యమన్నారు. మన దేశ పురాతన వైద్యం ఆక్యుపంక్చరుని అందరికీ తెలియజేసి దీర్ఘకాలిక జబ్బుల నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశ్యంతో తమ కుటుంబ సభ్యుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు సహకారంతో వేలాదిమందికి ఆక్యుపంక్చర్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. రామ్మోహన్ నాయుడు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, కోటిపల్లి బ్రహ్మానందం, భోగి రెడ్డి ముత్యం, రేవు పద్మారావు, పులఖండం వీర రాఘవులు, కోటిపల్లి గీతా, పంజా దినేష్, వడ్డీ అకేష్, బాబా, వర్మ, భగవాన్, రాయుడు తదితరులు ఉన్నారు.

## మాన్ కీ బాత్ లో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



భీమవరం జూన్ 30 ప్రభాతవార్త : ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం లో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ భీమవరం అసెంబ్లీ కన్వీనర్ కాగిత సురేంద్ర ,యువ మోర్చ జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ కుమార్ వర్మ, షేక్ మొహిదీన్, రాయప్రోలు రాజశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

# దవఖానాల్లో ఆకస్మిక తనిఖీలు

- సుడిగాలిలా కొత్త కలెక్టర్ సందర్శన
- నిర్లక్ష్యానికి మూల్యం తప్పదని హెచ్చరిక
- పాలకొల్లు ఆచంట ఆసుపత్రులు తనిఖీ
- జిల్లా కలెక్టరు సి.నాగరాణి ...







ప్రభాతవార్త.. పాలకొల్లు పెనుమంట్ర :ఆదివారం పాలకొల్లు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టరు సి.నాగరాణి ఆకస్మిక తనిఖీ చేసి, పలు వైద్య విభాగాలను పరిశీలించారు. ఓపి వార్డులను, ప్రసూతి వార్డులను పరిశీలించి, అక్కడ ఉన్న రోగులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవలు సౌకర్యాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డులో ఒక శిశువును జిల్లా కలెక్టరు ఎత్తుకుని ముద్దాడి, కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది విధులకు హాజరయ్యే వారి పేర్లు, సమయాన్ని తెలిపే డిస్ ప్లే బోర్డును, రిజిస్టర్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే డెలివరీ కేసులు, ఒపీ కేసులు, హాస్పటల్లో ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్న వారి సంఖ్యను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని, హాస్పటల్ కి వచ్చిన ప్రతి రోగిని చిరునవ్వుతో పలకరించాలని, సగం రోగం నయమవుతుందని ఆమె అన్నారు. అతిసార వ్యాధి, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటివరకు మా హాస్పిటల్ కు ఒక్క డయేరియా కేసు రాలేదని వైద్యాధికారి తెలపగా, అయినా కూడా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, ఏటువంటి కేసు వచ్చినా వెనువెంటనే జాయిన్ చేసుకుని అవసరమైన వైద్య సేవలు, వైద్య చికిత్సలు అందించాలన్నారు. తాను తరచూ ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో లోపాలు కనిపించినా, రోగులు నుండి ఒక్క ఫిర్యాదు వచ్చినా సంబంధిత వైద్యాధికారులను, వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి అవసరమైన వైద్య సేవలు అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జూలై 01 తేదీ నుండి ఆగస్టు 31 వరకు డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వామ్యంతో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికీ డయేరియా, తదితర సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించవలసిన బాధ్యత మీపై ఉందని జిల్లా కలెక్టరు సి.నాగరాణి తెలిపారు. ఆకస్మిక తనిఖీలు సందర్భంలో హాస్పటల్ ఇంచార్చి సూపరెంటు డా.ఓ.రవికుమార్, డ్యూటీ వైద్యులు డా. రిచర్ను బూన్, హెడ్ నర్సు యస్.కె. ఫాతిమా, వివిధ విభాగాల వైద్య సిబ్బంది, నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆచంట హెల్త్ సెంటర్ తనిఖీ

ఆచంట ప్రభాతవార్త: ఆదివారం ఆచంట కమ్యూనిటీ హెల్త్ సెంటరును జిల్లా కలెక్టరు సి.నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు వైద్య విభాగాలను పరిశీలించారు. తొలుత డ్యూటీ రిజిస్టరును పరిశీలించి ఎంతమంది డ్యూటీలో ఉన్నారు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో వైద్యాధికారి విధులలో లేకపోవడం గమనించి విధుల్లో లేకుండా ఎక్కడకు వెళ్లారు అని సిబ్బందిని ప్రశ్నించారు. ఓపి వార్డులను, ప్రసూతి వార్డులను పరిశీలించి, అక్కడ ఉన్న రోగులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవలు సౌకర్యాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే డెలివరీ కేసులు, ఓపి కేసులు, హాస్పటల్లో ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్న వారి సంఖ్యను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలు చెందిన ప్రజలు ఎంతో నమ్మకంతో వైద్య సేవలకు వస్తారని, ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. అవసరమైన మందులను ఎప్పటికప్పుడు ఇండెంట్ ద్వారా తెప్పించుకొని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అతిసార వ్యాధి, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఏదైనా డయోరియా కేసు నమోదు అయితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. తాను తరచూ ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో లోపాలు కనిపించినా, రోగులు నుండి ఒక్క ఫిర్యాదు వచ్చినా సంబంధిత వైద్యాధి కారులను, వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. విధుల యందు నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని గట్టిగా హెచ్చరించారు. జూలై 01 తేదీ నుండి ఆగస్టు 31 వరకు డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వామ్యంతో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికీ డయేరియా, తదితర సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించవలసిన బాధ్యత మీపై ఉందని జిల్లా కలెక్టరు సి.నాగరాణి తెలిపారు. ఆకస్మిక తనిఖీలు సందర్భంలో హెడ్ నర్సు జి రుక్మిణి, ఫార్మసిస్ట్ రామకృష్ణ, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పెనుగొండ గురుకుల పాఠశాల తనిఖీ

## - పట్టుదలగా చదవాలని కలెక్టర్ హితవ్

ప్రభాతవార్త. పెనుమంట్ర :విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకునేలా పరిసరాలను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టరు సి.నాగరాణి తెలిపారు. ఆదివారం పెనుగొండలోని డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టరు సి నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేసి,వసతి గృహాన్ని, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, భోజన వసతి పై ఆరా తీశారు.విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి జిల్లా కలెక్టరు సమాధానాలను రాబట్టారు. విద్యార్థి దశ నుండే మంచిగా చదువుకుంటే భవిష్యత్తు గొప్పగా ఉంటుందని, అప్పుడే మీ కలలు సాకారం అవుతాయని ఉద్బోధించారు.అన్ని విషయాలపై పూర్తి పరిజ్ఞానం కలిగినప్పుడే చదువులో కూడా మరింత రాణించగలరని అన్నారు. చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వసతి గృహంలో ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని విద్యార్థిలను అడగగా త్రాగునీటి సమస్యను జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు.ప్రస్తుతం గృహం నందు 323 మంది విద్యార్థినులు వసతి పొందుతున్నారని, ఈ వసతి గృహం నందు ఐదవ నుండి పదవ తరగతి వరకు విద్యార్థినులకు వసతి కల్పించడం జరుగుతుందని,450 మంది వరకు కెపాసిటీ ఉందని, అడ్మిషన్ జరుగుతున్నాయని వసతి గృహ ఉపాధ్యాయులు జిల్లా కలెక్టరుకు తెలిపారు. 2o2 మహిళా సెక్యూరిటీ సిబ్బందిని 24 గంటలు గృహం నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వసతి గృహం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ వసతి గృహ నిర్వాహకులకు హాలో సూచనలు చేశారు. వసతి గృహం నందు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టి తీసుకురావాలని విద్యార్థినులకు జిల్లా కలెక్టరు సి.నాగరాణి తెలిపారు. గురుకుల పాఠశాల తనఖీ సందర్భంలో ఉపాధ్యాయులు పి.జయశ్రీ, వందన, ధర్మాని, విద్యార్థినులు, తదితర సిబ్బంది ఉన్నారు.



# పింఛన్ల పంపిణీలో పాల్గొనండి

## - తోట సీతారామలక్ష్మి.

భీమవరం జూన్ 30 ప్రభాతవార్త : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి బిజెపి టిడిపి జనసేనపార్టీల నాయకులు పాల్గొనాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి పిలుపునిచ్చారు. భీమవరం నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకుల సమావేశంలో తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించిన సామాజిక పెన్షన్లు 3000 నుండి 4000 రూపాయలకు పెంపు మరియు ఏప్రిల్ మే జూన్ నెలలకు సంబంధించి ఒక వెయ్యి రూపాయలను కలిపి మొత్తం 7 వేల రూపాయలను రేపు పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే రేపటి నుండి ఎన్డీఏ ప్రభుత్వం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. భీమవరం పట్టణంలో 11,384 మంది లబ్ధిదారులకు 7,88,37,500 రూ ప్రభుత్వ సిబ్బందితో పంపిణీ చేసే కార్యక్రమాన్ని భీమవరం పట్టణం 26 వార్డు నుండి రేపు ఉదయం 6 గంటలకు భీమవరం నియోజకవర్గ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ప్రారంభించనున్నారని పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో వీరవాసరం భీమవరం మండలాలు భీమవరం పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ రేపు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద బోధనలు ఎంతో ధైర్యాన్నిచ్చాయి: జిల్లా కలెక్టర్ సి. నాగరాణి

కాళ్ల జూన్ 30 (ప్రభాతవార్త) :స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస బోధనలు ఎంతో ప్రశాంతతనిస్తాయని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి అన్నారు. మండలంలోనిపెద అమిరంలో వివేకానంద సేవా సమితి ద్వితీయ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి. నాగరాణి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆధ్యాత్మికం అవసరమన్నారు. వివేకానంద సేవా సమితితో నాకు సుమారు 25 సంవత్సరాలు అనుబంధం ఉందనీ, హైదరాబాదులోని లోయర్ ట్యాంక్ బండ్ ప్రాంతంలో ఉన్న వివేకానంద సేవాసమితికి తరచూ వెళ్లడం జరిగేదని ఈ సందర్భంగా తెలిపారు. నేను ఎదుర్కొన్న క్లిష్టమైన పరిస్థితుల్లో వివేకానంద బోధనలు నాకు ఎంతో ధైర్యాన్నిచ్చాయని అన్నారు. వీలు అయినప్పుడల్లా వివేకానంద సేవ సమితికి వస్తానని తెలిపారు. వివేకానంద సేవా సమితి ఆవరణలో నూతనంగా నిర్మించిన నివేదిత భవనాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షులు వి.శివ వర్మ, కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగ సాయి, నందమూరి రాజేష్, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో పారిజాతగిరి ఉద్యోగి జోగినాథ్ మృతి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో రికార్డు అసిస్టెంట్గా ఉద్యోగం చేస్తున్న గండికోట సత్య వెంకట జోగినాథ్ (34) కొవ్వూరులో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. తన సొంత పని నిమిత్తం రాజమహేంద్రవరం వెళ్ళి తిరిగి జంగారెడ్డిగూడెం వస్తుండగా మార్గమధ్యలో కొవ్వూరు ప్రభుత్వ బీసీ విద్యార్థుల హాస్టల్కు ఎదురుగా ఉన్న డివైడర్ను కారు అదుపు తప్పి ఢీకొట్టి బోల్తా పడింది. దీంతో అతను తీవ్రంగా గాయపడి, దుర్మరణం పాలయ్యాడు. జంగారెడ్డిగూడెంలో ఉన్న ఆయన అమ్మ ఇంకాఇంటికి రాలేదేమిటా ? అని ఫోన్ చేయగా, మృతుడు ఎవరన్నది పోలీసులు గుర్తించారు. పారిజాతగిరి ఆలయ ఈవో మానికల రాంబాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతుని కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి, దేవాదాయ, ధర్మాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి రావలసిన అన్ని ప్రయోజనాలు వచ్చే విధంగా కృషి చేస్తానని ఈవో రాంబాబు తెలిపారు.



# గునుపూడి ఆలయంలో లక్ష బిల్వర్చన

భీమవరం జూన్ 30 ప్రభాతవార్త : జ్యేష్ఠ మాస నవమి పురస్కరించుకొని ఆదివారం గునుపూడి పంచారామ క్షేత్రం శ్రీ అన్నపూర్ణ పార్వతి సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి పురోహితులు మధిర అయ్యప్ప శర్మ బ్రహ్మత్వంలో వేలూరి సోమేశ్వర శర్మ కుటుంబ సభ్యులచే లక్ష బిల్వార్చన, అమ్మవారికి లక్ష కుంకుమార్చన ,రుద్ర హోమం, శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు కందుకూరి సోంబాబు చెరుకూరి రామకృష్ణ భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందించారు.



## ఆర్యవైశ్యులకు అన్ని విధాల సహకరిస్తా...!
### - ఎమ్మెల్యే రోషన్‌కుమార్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆర్యవైశ్యులందరికీ తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహకరిస్తానని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. ఆదివారం జంగారెడ్డిగూడెంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య ప్రముఖ/లు మహంకాళి రామ్మోహన్‌రావు అధ్యక్షతన ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు తనకు ఎన్నికల ముందు ముక్తకంఠంతో మాటిచ్చి, ఎన్డీయే కూటమి అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వ్యాపారస్తులకు తాను అన్నివిధాల సహకరిస్తానన్నారు. ఈ ఐదేళ్ళల్లో వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని నిరాటంకంగా నిర్భయంగా చేసుకోవచ్చున్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. ఏ సమస్య వచ్చినా ముందుగా స్థానిక నాయకులను సంప్రదించాలని సూచించారు. జంగారెడ్డిగూడెం పట్టణాభివృద్ధికి స్పెషల్ ఇంట్రెస్ట్ తీసుకుంటానన్నారు. సోమవారం జరగనున్న పింఛన్ల పంపిణీలో ఆర్యవైశ్యులు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే రోషన్‌కుమార్ స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈయనకు మహంకాళి రామ్మోహన్‌రావు, బాలకృష్ణ సోదరులు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణ ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌ను సత్కరించడానికి సుమారు రెండు గంటలు పట్టింది. పట్టణంలోని వ్యాపారస్తులు ప్రతినిధులు ఎమ్మెల్యేను సత్కరించారు. టీవీఏ. శ్రీనివాసరావు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. వేదికను అలంకరించిన ప్రముఖుల్లో కొనకళ్ళ సోమేశ్వరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ, నాయకులు పెనుమర్తి రామ్‌కుమార్, పారేపల్లి రామారావు తదితరులు ఉన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మహంకాళి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. ఎన్డీయే కూటమి విజయానికి ఎంతో కృషి చేశామన్నారు. ఆర్యవైశ్యులు సంఖ్యాబలం బట్టి నామినేటెడ్ పోస్టులలో తగు ప్రాధాన్యతనివ్వాలని ఎమ్మెల్యే రొషన్‌కుమార్‌ను కోరారు. చంద్రబాబులాగా ఎమ్మెల్యే రోషన్‌కుమార్ విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. లక్కవరం పరిసర గ్రామాల నుంచి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆక్వా రైతులకు రూ.1.50/- పై.కే విద్యుత్
### ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర, జూన్-30, ప్రభాతవార్త: ఆక్వా రైతులకు రూ. 1.50/- పై.కే విద్యుత్ అందిస్తామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని మార్టేరు శ్రీ వేణు గోపాలస్వామి ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో పితాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ని రాజధాని లేని రాష్ట్రంగా, పోలవరం ప్రాజెక్ట్ అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనుడు జగనేన అన్నారు. టిడిపి, జనసేన ,బిజెపి కూటమిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పరిపాలన కొనసాగుతుందని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తామని ఆయన అన్నారు. తెదేపా అధికారంలోనికి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పితాని ప్రత్యేక అభినందనలు తెలిపారు. జులై ఒకటవ తేదీన ప్రతి గ్రామంలోనూ, ప్రతి వార్డులోను పండగ వాతావరణంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి, జనసేన, టిడిపి, అధికార ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామాల్లో పెద్దలు, ఉద్యోగులు భాగస్వాములు కావాలని పితాని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు మట్టా కుమారి, మామిడి శెట్టి దుర్గా, ఎంపీటీసీ పెనుగొండ లక్ష్మీ,ఆచంట జడ్పీటీసీ ఉప్పలపాటి సురేషబాబు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, ఆచంట బీజేపీ కన్వీనర్ కె హెచ్ వి ప్రసాదరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, వెలిశెటి బాబూ రాజేంద్ర ప్రసాద్,కేతా మీరయ్య, జవ్వాది బాలాజీ నాయుడు, కొయ్య వెంకట కార్తిక్, ఎంపీడీఓ పద్మజ, తహసీల్దార్ కె లక్ష్మీ కళ్యాణి, ఎస్కె అలీ,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## ఆచంటలో రూ.19 కోట్ల 65 లక్షల రూపాయల పింఛన్ పంపిణీ
### ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర, జూన్-30, ప్రభాతవార్త: ఆచంట నియోజకవర్గంలోనే 29825 మంది కి రూ. 19 కోట్ల 65 లక్షల రూపాయల పింఛన్ పంపిణీ చేయనున్నట్లు మాజీమంత్రి ఆచంట ఎమ్మెల్యేపితానిసత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఉదయం పెనుమంట్ర మండలం మార్టేరుశ్రీ వేణుగోపాలస్వామి ఆడిటోరియం లో ఆచంట నియోజకవర్గ పింఛన్ పంపిణీ సంబరాల కార్యక్రమంలో నిర్వహించారు. ఈసందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెదేపా సర్పంచులకు కూడా ప్రాధాన్యం ఇవ్వకుండా అరాచక పాలన చేసిన ఘనత వైసిపి వారికే దక్కుతుందని పితాని సత్య నారాయణ అన్నారు. ప్రజలు సాధించిన ప్రభుత్వం తెదేపా అని ప్రతి కార్యకర్త నుండి ప్రతి ప్రజా ప్రతినిధికి గౌరవం తెదేపా ప్రభుత్వంలో ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పూర్తయితేనే గాని పూర్తి పెన్షన్ పంపిణీ చేయలేదని ఆయన గుర్తు చేశారు. అధికారంలోనికి రాగానే మొదటి సంతకం నిరుద్యోగ యువతకు భరోసాగా మెగా డీఎస్సీ పై సంతకం, రైతులకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన కూటమి ప్రభుత్వం.. మీ భూమికి మీరె పూర్తి హక్కుదారులుగా చేసిన ఘనత తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ కే దక్కుతుందని గుర్తు చేశారు. అధికారంలోనికి వచ్చిన వెంటనే పింఛన్ పెంచి పంపిణీ చేస్తున్న ఘనత తెదేపా ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 7000 రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని.. తెలుగుదేశం ప్రభుత్వం పేదల ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం, ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని పితాని అన్నారు.



## పగలే వెన్నెల చందంగా వెలుగుతున్న విధి దీపాలు.

అత్తిలి - జూన్ 30 ( ప్రభాతవార్త ):అత్తిలి మేకలవారి వీధిలో పట్టా పగలే విధి దీపాలు వెలగటంతో స్థానికులు విమర్శిస్తున్నారు. విద్యుత్ ను పొదుపు చేయాలంటూ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తుంటే అత్తిలి పంచాయతీ పరిధిలో పగలు 10 దాటినా విధి దీపాలు వెలిగి ఉ ండటంతో స్థానికులు ముక్కుమీద వేలేసుకుంటున్నారు. పట్టా పగలు విద్యుత్ వృధాగా ఖర్చుచేయటాన్ని విమర్శిస్తున్నారు. దీనితో వారు పగలు వెన్నెల కాస్తోందంటూ వ్యాఖ్యానిస్తున్నారు.



## ప్రతి విద్యార్థి బడికి వెళ్ళి చదువుకోవాలి

భీమవరం జూన్ 30 ప్రభాతవార్త : విద్యపై అవగాహన లేక తల్లిదండ్రులు తమ పిల్లలను పనుల్లో పెట్టి ధనార్జన చేయడం వారి భవిష్యత్ ను తుంగలో తొక్కటమేనని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ అన్నారు. గునుపూడిలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం (హాస్టల్) లో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బడికి పోదాం రా కార్యక్రమాన్ని నిర్వహించి హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించారు. వారు మాట్లాడుతూ నేటి తరంలో విద్య లేనిదే జీవితాలు శూన్యమని, ప్రతి విద్యార్థి చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం 70 మంది హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండ్రు శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్ భానుమణి విద్యార్థులు పాల్గొన్నారు.



## పెన్షన్లు పంపిణీకి సర్వం సిద్ధం
### - ఎండిఓ మంగాకుమారి



చాట్రాయి, జూన్ 30, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో అన్ని గ్రామాల్లో జులై 1వ తారీకునే ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు చాట్రాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి మంగా కుమారి చెప్పారు. పెన్షన్ల పంపిణీ కోసం 181 మంది సచివాలయం వైద్య ఆరోగ్య ఉద్యోగులు, అంగనవాడి ఆశా వర్కర్లను నియమించినట్లు ఆమె వివరించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి పెన్షన్ కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు. పెన్షన్లను పంపిణీ ప్రభుత్వం పండుగ వాతావరణంలో చేయాలని ఆదేశాలు జారీ చేసిందని అందువల్ల అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రతి పెన్షన్ దారుడు ఇంటికి వెళ్లి స్వయంగా పంపిణీ జరుగుతుందని ఎవరు ఎటువంటి అపోహలు కాని వదంతులు గాని నమ్మవద్దని ఆమె చెప్పారు. చాట్రాయి మండలంలో మొత్తం 8542 మంది పెన్షన్ దారులు ఉన్నారని ఇందుకుగాను 5.84 కోట్లు మంజూరైనట్లు ఆమె స్పష్టం చేశారు. పెన్షన్ పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.

## మానవత మండల అధ్యక్షులుగా
### కుక్కల లీల ప్రసాద్ నియామకం



పోదూరు (ఆచంట) , జూన్-30, ప్రభాతవార్త: ఆచంట మండల మానవత నూతన అధ్యక్షులుగా కుక్కల లీలా ప్రసాద్ నియామకం అయ్యారు. ఆదివారం మండల మానవత నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక కమ్మ సంఘ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా మానవత మండల కార్యదర్శిగా నిమ్మకాయల గంగారావ్, ట్రెజరర్ గా తమ్మిరెడ్డి సత్యనారాయణమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవం పెనుగొండ రీజియన్ కన్వీనర్ బుద్దిరాజు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా ఆడిట్ కమిటీ చైర్మన్ నెక్కంటి శివన్నారాయణ సమన్వయకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి, శ్రీనివాస్, కెరీర్ గైడెన్స్ చైర్మన్ కోడూరి రాధా పుష్పవతి, ఆహ్వాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 200 వారాలుగా అన్నదానం



అత్తిలి - జూన్ 30 ( ప్రభాత వార్త ):తణుకు పట్టణానికి చెందిన అన్నదాన బ్రదర్స్ వారిఆధ్వర్యంలో గత రెండు వందల వారాలుగా ప్రతి ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, రైల్వే స్టేషన్ సాయిబాబా గుడి దగ్గర 30 మంది పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. కరోనా సమయంలో కూడా భోజనం ప్యాకెట్ పంపిణీ చేస్తూ 200 వారాలు పూర్తి చేశారు. అన్నదాన బ్రదర్స్ . మండారాజేష్,ఉప్పరపల్లి బాలుగోల్డ్,సిల్వర్ ప్రసాద్ ల తో పాటు నక్క చరణ భవిష్యత్తులో శాశ్వతంగా నిర్వహించాలని నిర్ణయించారు.

## దేవులపల్లిలో భారీ చోరీ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని దేవులపల్లిలో మాఈజ సర్పంచ్ దోరేపల్లి లక్ష్మీనారాయణ ఇంటిలో శనివారం రాత్రి దొంగలు పడి భారీదొంగతనానికి పాల్పడ్డారు. ఇంటిలో ఎవరలూ లేని సమయంలో తాళాలు పగులకొట్టి రూ. 3.70లక్షలు నగదు, 10 కాసుల బంగారం, నాలుగు కిలోల వెండి వస్తువులను చోరీ చేశారు. లక్కవరం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు మీడియాతో మాటాల్డఉతూ ఇటీవల కాలంలో పుట్లగట్లగూడెం, దేవుపల్లి గ్రామాల్లో నాలుగు వరకు దొంగతనాలు జరిగాయని, ఇప్పటి వరకు లక్కవరం పోలీసులు వాటిని రికవరీ చేయలేదని ఆరోపించారు. జంగారెడ్డిగూడెం డీఎస్పీ, సీఐలు దొంగతనాలు అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పోలవరం చేరిన నిపుణుల బృందం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : పోలవరంప్రాజెక్టు పరిశీలనకు ఆదివారం అంతర్జాతీయ నిపుణుల బృందం పోలవరం చేరుకుంది. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులతో ఈ బృందం సమావేశమైంది. ప్రాజెక్టు ప్రాంతంలోని క్షేత్ర స్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా, పోలవరం విషయంలో ఈ బృందం ఇచ్చే నివేదిక కీలకం కానున్నది.

## టి20 ప్రపంచ కప్ విజేత - భారత్ కు అభినందనలు

భీమవరం 30 ప్రభాతవార్త : టి -20 క్రికెట్ ప్రపంచ చాంపియన్ గా విజయం సాధించిన భారత టీంపై హర్షాతిరేకాలు తెలియజేస్తూ భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు, క్రీడ సంస్థలతో సంబరాలను నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాల్కంపోల్ అసోసియేషన్ కార్యదర్శి జిపిసి శేఖర్ రాజు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన టి -20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ సౌత్ఆఫ్రికా పై భారత్ ఘన విజయం సాధించిందని, సుమారు 17 సంవత్సరాల నిరీక్షణ తరవాత రెండవసారి ఈ కప్ ని భారత గెలుచుకోవడం చాలా శుభపరిణామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, నందమూరి రాజేష్ మాట్లాడుతూ క్రికెట్ ప్రపంచ కప్ లో భారత దేశానికి గర్వించదగ్గ గొప్ప విజయమని, మన భారత ప్లేయర్లు కృషి అద్వితీయమని అన్నారు. మొట్టమొదటిసారిగా 2007లో టీ 20 ప్రపంచ కప్ విజయం సాధించిన తర్వాత రెండవ సారి ఈ విజయం సాధించడం చాలా ఆనందకరమైన విషయమని అన్నారు. స్టేట్ కరాటే ప్లేయర్ శుభాని, కుక్కల కృష్ణరావు మాట్లాడుతూ రాబోయేరోజుల్లో ఈ విజయాన్ని ఎంతో మంది యువత స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లోకి రావాలని, మన దేశానికి మరిన్ని విజయాలని అందించాలని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ ,బార్ ఛాంబర్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, అరసవల్లి సుబ్రహ్మణ్యం, అమూల్యరావు, చాన్ బాషా, చల్లా రాము, కోండ్రు శ్రీను పాల్గొని టీం ఇండియాకి శుభాకాంక్షలు తెలియజేశారు.



## డ్రైనేజీ సౌకర్యం లేక గ్రామాలలో ఇక్కట్లు

చాట్రాయి, జూన్ 30, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో అనేక గ్రామాలలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షపు నీరు బయటకు వెళ్లక రోడ్డు మీది నిల్వ ఉ ండటంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. మురికి నీరులోనే ప్రయాణం సాగిస్తూ అనేక రకాలైన వ్యాధులకు గురి అవుతున్నారు. మండలంలో ఆరుగొలనుపేట, జనార్ధన వరం, చిత్తపూరు, తుమ్మ గూడెం, పోలవరం, చాట్రాయి దాదాపుగా అన్ని పంచాయతీ పరిధిలో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఉ పాధి హామీ ద్వారా కచ్చ డ్రైన్లు మంజూరు ఇవ్వాలని ఆయా గ్రామాల సర్పంచులు ఉపాధి హామీ పథకం ఏపీఓను అడిగినప్పటికీ ఎప్పటికప్పుడు అంచనాలు తయారు చేస్తున్నారని చెప్పటం తప్ప పనులు మాత్రం చేసిన దాఖలాలు లేవు. ఉపాధి హామీ పథకం ద్వారా అనేక రకాలైన పనులు చేయించుకోవచ్చు అని ఏలూరు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాము ఇటీవల చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం లో చెప్పారు. కానీ చాట్రాయి మండలంలో మాత్రం ఎటువంటి పనులు జరగకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటి ముందు మురికి నీరు ఉండటంవల్ల దోమల బెడద అధికమైందని దీనివల్ల జ్వరాలు, కలరా మలేరియా డెంగ్యూ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రజలు బోరున వినిపిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో ప్రారంభం కావడంతో పాఠశాలకు వెళ్తున్న పిల్లలు కూడా మురికి నీటిలోనే నడిచి వెళ్లాల్సి వస్తుందని ప్రజలు తెలియజేస్తున్నారు. గ్రామాలలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



## పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం

పోడూరు,(పాలకొల్లు రూరల్ ) జూన్30, ప్రభాతవార్త: పాలకొల్లు రూరల్ మండల పరిధిలో 22 సచివాలయములకు సంబంధించి 9.215 నుంచి లబ్దిదారులకు ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు పంపిణీ నిమిత్తం ప్రభుత్వం రూ 6,17,26,500/-ల మంజూరు చేసినట్లు పాలకొల్లు ఎంపీడీవో శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళా పింఛను రూ. 3.00 వేలు నుండి రూ. 4,000/- లకు, దివ్యాంగులకు రూ. 3.00 వేల నుండి రూ. 6000/- తీవ్ర అనారోగ్యంతో బాధ పడేవారికి రూ. 5.00 వేలు నుండి రూ. 10,000/- లకు, ట్రాన్స్ టెండర్ లకు, గీత కార్మికులకు మత్స్యకార వర్గాలకు రూ. 4000/- లకు, పూర్తి స్థాయి దివ్యంగులకు రూ. 5.00 వేల నుండి రూ. 15000/- లకు ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు. పెంచిన మొత్తం ఏప్రిల్, మే, జూన్ (మూడు నెలలు) సొమ్ము ఈ నెల పింఛన్ తో కలిపి ఇవ్వబడును ఇంటింటికీ వెళ్ళి లబ్దిదారులకు జులై-0 1వ తేదిన పంచాయితీ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు 191 మందిని నియమించి వారి ద్వారా పింఛన్లు బట్వాడా చేస్తామని తెలిపారు.

## డా బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన అందించాలి

పోడూరు (పాలకొల్లు ),జూన్-30, ప్రభాతవార్త: డా బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన అందించాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధిశాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడును జై భీమ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాటిక రవికుమార్, అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు కోరారు. ఆదివారం పాలకొల్లులోని స్థానిక పార్టీ ఆఫీస్ లో మంత్రి నిమ్మల రామానాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అధ్యక్షులు డా. రవికుమార్ మంత్రి రామానాయుడు కు వినతి పత్రం అందజేశారు. ఎస్సీ ,ఎస్టీ వర్గాలకు ప్రయోజనం కలిగించే సబ్ ప్లాన్ నిధులు, బ్యాంకు రుణాలు, రాయితీలు, స్కాలర్షిప్ ప్రభుత్వ నుంచి సక్రమంగా అందేలా చూడాలని కోరారు. రద్దయిన దళిత స్కీములను పునరుద్ధరించాలని కోరారు. అదే విదంగా దళిత పేటల్లో రోడ్లు, డ్రైనేజీ సౌకర్యలను మెరుగుపరచాలనీ వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. దళితులకు విద్య, వైద్య, ఉద్యోగ అవకాశాలు మెండుగా కల్పించి దళితుల సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన అందించాలని వినతి పత్రం లో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ నాయకులు డా. గూడపాటి శాంతారావు, నక్కా శామ్యూల్ రాజు, యడ్ల ప్రసాద్, వల్లూరి శ్రీనివాస్ , దుండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతీ కార్యకర్త కు అండగా ఉంటా: ఎమ్మెల్యే ఆరిమిల్లి

అత్తిలి - జూన్ 30( ప్రభాత వార్త ): ఎన్నికలలో తన గెలుపు కోసం కష్టపడి పనిచేసినవారికి గుర్తింపు ఇస్తానని తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు లో జరిగిన నియోజకవర్గ స్థాయి తెలుగు దేశం కార్యకర్తల సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యునిగా పరిగణిస్తామన్నారు. భవిష్యత్తు లో ఇచ్చే పదవులు ఏకపక్షంగా ఇవ్వకుండా అందరితో సమన్వయము చేసుకుని ఇస్తామన్నారు. మండల స్థాయి లో ఒక ఇంచార్జి ని నియమించి వారి పనితీరును గుర్తిస్తామన్నారు. అధికారం లో లేనప్పుడు కార్యకర్తల త్యాగం మరిచిపోనన్నారు. తనను ఏ ఒక్క సామాజిక వర్గం కాకుండా అన్ని సామాజిక వర్గాలవారు ఆదరించారని ప్రశంసించారు. తణుకు నియోజక వర్గంలో మండలాలలో పోటాపోటీగా మెజారిటీ ఇచ్చారన్నారు. రాబోయే ఎన్నికలలో ఈ మెజారిటీ నిలుపుకొనేలా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. సూపర్ సిక్స్ పథకాలు అమలులో భాగంగా పింఛన్లు పంపిణి సమన్వయంతో లబ్ది దారులకు అందచేయాలని కోరారు. తణుకు మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూడి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ 1985 లో తనకు వచ్చిన 32 వేల మెజారిటీ ని ఆరిమిల్లి అధిగమించారని అభినందించారు. పార్టీని మరింత బలోపేతం చేసి తణుకు నకు గుర్తింపు తేవాలని కోరారు. కార్యక్రమం లో ఏఎంసీ మాజీ అధ్యక్షులు దొమ్మేటి సుధాకర్, బసవ రామకృష్ణ , పట్టణ టీడీపీ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ , పూతినీడి శ్రీనివాస్ , గోపిశెట్టి రామకృష్ణ , పితాని మోహనరావు , అబ్బదాసరి లాజర్ ,తామరపు రమణమ్మ , చుక్క సాయిబాబా , తదితరులు మాట్లాడారు . ఏఎంసీ మాజీ చైర్మన్ పోలిశెట్టి చంటి , దాసం బాబ్జి , ఆల్తి సత్యనారాయణ , మేడపాటి కృష్ణ కుమారి ,ఆరిమిల్లి వివేకానంద స్వామి ,పరిమి వెంకన్నబాబు , మంత్రిరావు బాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి ఆరిమిల్లి ముళ్ల పూ డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



## పోలవరం ఎమ్మెల్యే బాలరాజుకు కారు బహూకరణ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఆయన ఒక సామాజన్య చిన్నకారు గిరిజన రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చారు. 2019లో జనసేన తరపున పోలవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఓటమి పాలైనప్పటికీ రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసమస్యలపై అవిశ్రాంత పోరాటం చేశారు. 2024 ఎన్నికల్లో కరాటం రాంబాబు సూచనల మేరకు జనసేన రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆయన మీదున్న నమ్మకంతో ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి ప్రజాక్షేత్రంలోకి పంపారు. అడుగడుగునా అనేక ఆటంకాలు ఎదురైనప్పటికీ తనకు అండగా ఉన్న రాంబాబు ఆశీస్సులతో జనసైనికులు మొక్కవోని దీక్షతో అహర్నిశలు కష్టపడి ఆయను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. ఆయనే పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఒక సామాన్య గిరిజన రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో నిత్యం ప్రజల్లోకి తిరగడానికి ప్రజాసమస్యలు తెలుసుకోవడానికి, మారుమూల ఏజెన్సీ గ్రామాలను సందర్శించడానికి అనువుగా ఉండేందుకు డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు ఫ్యామిలీ, బుట్టాయగూడెం గ్రామ జనసైనికులు సేకరించిన కొంత మొత్తంలో ఫార్చునరల్ కారు నిమితత&ం డౌన్ పేమెంట్ చెల్లించి మిగిలినది ఎమ్మెల్యే బాలరాజు జీతంలో వాయిదా పద్ధతిలో చెల్లించే విధంగా ఏర్పాటు చేసి తాను అభిమాన ఎమ్మెల్యే బాలరాజుకు ఫార్చునర్ కారును బహుమతిగా అందజేసి, వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఒక సామాన్య నిరుపేద రైతును ఎమ్మెల్యేగా గెలిపించడమే కాక 175 ఎమ్మెల్యేలలో మా ఎమ్మెల్యే ఎంతమాత్రం తీసిపోడు అనే విధంగా కరాటం రాంబాబు వారి సోదరుల చేతుల మీదుగా ఆదివారం జనసైనికులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు కారును అందజేశారు.



# తొలి మహిళా హెలికాప్టర్ పైలట్



**అమ్మాయిలు ఆంక్షల సంకెళ్లు దాటి అన్ని రంగాల్లోనూ సత్తా చాటుతున్నారు.** ముఖ్యంగా దేశ రక్షణ వ్యవస్థలో భాగమైన త్రివిధ దళాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ఆ మధ్య అవనీ చతుర్వేది ఒంటరిగా యుద్ధ విమానాన్ని నడిపిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. తాజాగా ఐఎన్ఎస్ రాజాలిహ ఎలికాప్టర్ ట్రైనింగ్ స్కూల్లో శిక్షణ పొందిన అనామిక బీ రాజీవ్ అరుదైన ఘనతను సాధించారు. తమిళనాడు అరక్కోణంలోని నౌకాదళ ఎయిర్ స్టేషన్‌లో జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో సబ్-లెఫ్టినెంట్ హోదాలో ప్రతిష్ఠాత్మక 'గెల్డెన్ వింగ్స్'ను అందుకున్నారు. అనతరం భారత నౌకాదళంలో మొదటి మహిళా హెలికాప్టర్ పైలట్‌గా నియమితుల య్యారు. దీంతో అనామిక.. సీ కింగ్స్, ఏఎల్‌హెచ్ ధ్రువ్స్, చేతక్స్, ఎంహెచ్-60 ఆర్ వంటి హెలికాప్టర్‌లు నడపడానికి అర్హత సాధించిన మొదటి అమ్మాయి. ఈ విమానాలు యాంటీ వైరసీ, సెర్చ్ అండ్ రెస్క్యూ, నిఘా కోసం వాడతారు. ఇందుకోసం ఆమె 22వారాల కఠిన శిక్షణ పూర్తిచేసుకున్నారు.

# పిల్లలకు ప్రకృతిని పరిచయం చేస్తూ..

**మీ ఇంటి చుట్టుపక్కల ఉన్న పెద్ద చెట్ల గురించి చెప్పండి. గుర్తుకు రావడం లేదు కదూ! నగరాల్లో నివసించే వారికైతే అసలు ఉన్నాయో అన్న సందేహమూ కలుగుతుంది. ఇంత చిన్నవిషయమే తెలియకపోతే.. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో మాత్రం ఎలా తెలుస్తుంది అంటారు అశ్వతి జీరోమ్. తను ఆ జాబితాను తయారు చేయడమే కాదు.. పిల్లలకీ పెద్దవాళ్లకి ప్రకృతిని పరిచయం చేస్తున్నారామె. ఎలాగంటే..**



చిన్నప్పటి నుంచీ పచ్చని మొక్కలు మధ్యే పెరిగారు అశ్వతి. ఆ వయసులోనే మొక్కల పేర్లు వాటి శాస్త్రీయనామాలతో సహా చెప్పగలిగేవారట. వాళ్లమ్మ బోటనీ గ్రాడ్యుయేట్. ప్రతి మొక్క గురించి ఆమె కథలుగా చెప్పేవారట. ఇక సెలవులకు అమ్మమ్మ వాళ్ల ఊరెళితే ఆవిడ పిల్లలందరికీ ఒక్కో చెట్టు బాధ్యత అప్పగించేవారట. దాని పెంపకంలో జాగ్రత్తలన్నీ అర్థమయ్యేలా చెప్పేవారట. అలా అశ్వతికి పచ్చదనంపై ప్రేమ ఏర్పడింది. ఈమెది కొచ్చి. హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో పిజి చేసి, కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారు. 2018లో ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఫిఫ్టీట్రీస్' పేరుతో ఒక ఛాలెంజ్ చూశారామె. ఇందులో చెట్లతో ఫొటో దిగి, వాటి గురించి కొన్ని వాక్యాలు రాయాలి. అది ఆమెను బాగా ఆకట్టుకుంది. పైగా పరిచయం ఉన్నపనే. ఎక్కడ చెట్టు కనిపించినా ఫొటో దిగి, పోస్ట్ చేసేవారు. తెలియని వాటి గురించి ప్రత్యేకంగా తెలుసుకోవడమే కాదు, ఒక్కో కాలంలో వాటిలో వచ్చే మార్పులు, ఏ కాలాల్లో పూలు పూస్తాయో, కాయలు కాస్తాయో కూడా తెలుసుకునేవారు. ఓ రోజు తన దగ్గరున్న సమాచారానికి ఆమే ఆశ్చర్యపోయారట. పుస్తకాలు



నిండిపోవడమే కాదు, ల్యాప్‌టాప్‌లోనూ బోలెడు ఫైళ్లు ఫొటోలు. ఈ సమాచారం అందరికీ అందించాలి అనుకున్నారామె. దీంతో లాక్‌డౌన్‌లో 'నరటీస్ ఆఫ్ కొచ్చిన్' పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో పేజీ ఏర్పాటు చేసి, ఆ వివరాలను అందులో ఉంచు తున్నారు. కొచ్చిలో ఉన్న ప్రతి చెట్టు గురించీ ఆమె చెప్పేయగలరు. అంతేకాదు, అవి ఎక్కడ్నుంచి వచ్చాయో, వాటి చరిత్రనూ సేకరించి చెబుతారీమె. మొక్కలు, పర్యావరణంపై అవగాహన కలిగించడానికి 'నో యువర్ నైబర్‌హుడ్', ట్రీ వాక్, పార్క్ వాక్ వంటివీ నిర్వహిస్తున్నారు అశ్వతి. పిల్లలు, పెద్దలను అలా ప్రకృతిలోకి తీసుకెళ్లి మొక్కలు, చెట్ల వివరాలను చెబుతారు. ప్రకృతిలో సేదదీరేలా చేస్తున్నారు. నేను ముంబయిలో పనిచేశా. అయిదేళ్ల తరవాత కొచ్చికి వస్తే, నగర రూపమే మారిపోయింది. చెట్లు, వృక్షాల స్థానంలో రోడ్లు, బిల్డింగులు, వంతెనలు వగైరా వచ్చాయి. అభివృద్ధి మంచిదే కానీ.. అలా చెట్లను నరుకుతూ పోతే కాలుష్యం పెరిగి, మన ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది. దీనిపై అవగాహన ప్రతి ఒక్కరిలోనూ వచ్చినప్పుడే మార్పు సాధ్యమవుతుంది అనిపించింది. అందుకే వాక్‌లు నిర్వహిస్తున్నా అంటోన్న అశ్వతి ప్రయత్నం అభినందనీయమే కదూ!

# ఉప్పు ఏది వాడుతున్నారు?

**ఎంత గొప్ప వంట చేసినా చిటికెడు ఉప్పు వేయకపోతే** దాన్ని రుచి చూడలేం. అయితే, మనం ఒకప్పుడు కల్లుప్పునీ, ఈ మధ్యకాలంలో అయోడైజ్డ్ సాల్ట్‌నీ ఎక్కువ వాడుతున్నాం. కానీ, ఇందులోనూ బోలెడు రకాలున్నాయని తెలుసా?



**రాతి ఉప్పు:** హిమాలయన్ పిక్ సాల్ట్.. లేత గులాబీ రంగులో కనిపించే ఇందులో ఐరన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. అందుకే దీనికా ఛాయ వచ్చింది. సాధారణ ఉప్పులో కంటే ఇందులో సోడియం తక్కువ. ఉప్పు తక్కువ వాడాలనుకునేవారు దీన్ని ఎంచుకుంటే మంచిది. సూపులు, సలాడ్లలో ఎక్కువగా వినియోగిస్తారు.

**కోషెర్ సాల్ట్ :** ముతకగా ఉండే ఈ ఉప్పుతో ఆహార పదార్థాలు నిల్వ చేస్తారు. కాక్‌టెయిల్ గ్లాసుల చుట్టూ పూయడానికీ వాడతారు. వేపుళ్లు, గ్రిల్ వంటకా లకు ముందు చికెన్, కూరగాయలు వంటివాటిని మారినేట్ చేసేందుకూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు.

**సెల్టిక్ సాల్ట్ :** లేత బూడిద రంగులో ఉండే ఈ ఉప్పులో తేమ ఎక్కువ. సాధారణ ఉప్పుతో పోల్చితే దీనిలో ఖనిజాల గాఢత సోడియం పాళ్లు తక్కువే. రుచినీ పెంచుతుంది.

**నల్లఉప్పు:** దీనిలో ఇనుము, ఇతర ఖనిజాలు ఉండటం వల్ల దీనికా పేరు వచ్చింది. చాట్, పానీపూరి పదార్థాల తయారీలో ఎక్కువగా వాడతారు.

**సీ సాల్ట్ :** ఇందులో ఖనిజాల మోతాదు ఎక్కువ. దీన్ని సాస్‌లు, మసాలా, గ్రేవీ కూరల్లో ఎక్కువగా వాడతారు. టాపింగ్, డ్రెస్సింగ్‌ల్లోనూ వినియోగిస్తారు.

# ఇలా చేస్తే ఒత్తిడి దూరం..

**ఒత్తిడి మనకు** పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. నిద్రలేమి, నెలసరి **సమస్యలు..** ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటు మాయం. కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ ప్రక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మదింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది. చిన్న చిన్న **వార్మప్‌లు..** నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు



లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి. కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది.. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతుక్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడుతుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి.లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి, ఒత్తిడిని దూరం చేస్తుంది. మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని

## మొదటి మహిళ ..



సురేఖా యాదవ్‌ది మహారాష్ట్రలోని సాతారా జిల్లా. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పూర్తిచేసి, తొలి మహిళా లోకోపైలట్‌గా నియమితుల య్యారు. మొదటిసారి రైలుని నడిపి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులని అందుకున్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ని నడిపి మరో రికార్డునీ సొంతం చేసుకున్నారీమె

# ఆరోగ్యానికి ఇత్తడి








ఇత్తడి మూకిట్లో బియ్యప్పిండి ఉప్మా వండితే అద్భుతంగా ఉంటుంది. అందులో దిబ్బరొట్టే చేస్తే ఆ రుచి అమోఘం. కానీ ఇప్పుడెవరు ఇత్తడి పాత్రలు వాడుతున్నారని అంటారా? ఇప్పుడవే ట్రెండు. ఇత్తడితో చేసిన కుక్కర్లు, పోపుల పెట్టెల దగ్గర నుంచి క్యారేజీలు, గరిటెలు, గిన్నెలు, గ్రాసులు ఇప్పుడు ట్రెండుగా మారుతున్నాయి. ఇవి చూడ్డానికీ బాగుంటాయి. ఆరోగ్యానికి మంచిదన్న కారణంతో వీటికి ఆదరణా పెరుగుతోంది.

















## ఆధ్యాత్మికం

# నైవేద్యం



**ఒక విష్ణు భక్తుడు నిరంతరం** నారాయణ జపంలో మునిగి తేలు తుంటాడు. ఆ తాదాత్మ్య స్థితికి ఆనందించి.. అతడి ఎదుట ప్రత్యక్షమయ్యాడు స్వామి. భగవానుడి రాకను ఊహించని భక్తుడు ఆశ్చర్యపోయి, ఆయనకు ఏం సమర్పించాలా అని చుట్టూ చూశాడు. ఒకే ఒక్క అరటిపండు కనిపించగా పరవశించాడు. చిత్రంగా పండును పడేసి, తొక్కను భగవంతుడి నోటికి అందించాడు స్వామి పరమానందంగా తిని, క్షణంలో మాయమయ్యాడు. కొంతసేపటికి తెలివిలోకి వచ్చిన భక్తుడు తన తికమక పనికి చింతించాడు. మరోసారి నారాయణుడు ప్రత్యక్షమైతే ఇచ్చేందుకు వందల పండ్లు తెచ్చి, స్వామి కోసం సిద్ధం చేసుకున్నాడు. అతడి భక్తి చూసి, స్వామి ఇంకోసారి దర్శనమిచ్చాడు. ఈ సారి భక్తుడు జాగ్రత్తగా తొక్కను పడేసి, అరటి పండును మాత్రమే నోటికి అందించాడు. స్వామి వెంటనే ఉమ్మేయగా, భక్తుడు విస్తుపోయాడు. ఇంతకుముందు నువ్వు పారవశ్యంలో ఉన్నావు గనుక. తొక్కే అందించినా ఎంతో రుచిగా ఉండి, తినేశాను. కానీ ఇప్పుడు పండు నుంచి తొక్కను వేరుచేసే సాధనలో ఉన్నావే గానీ భక్తి లేదు. వేగంగా తొక్క తీసి, జాగ్రత్తగా అందించగలను అనే అతిశయం వల్ల.. ఇందులో రుచి లేదు. భక్తుడు ఏది ఇస్తున్నాడని కాదు, ఏ భావనతో ఇస్తున్నాడని చూస్తుంటాను. భక్తితో నివేదించింది నీళ్లే అయినా అమృత సమానం. నేను కోరేది ఆడంబరాన్ని కాదు, అచంచల భక్తిని అనేసి అంతర్ధానమయ్యాడు.

# ఇంటితోట పనితో ప్రశాంతత

**కొన్ని దశాబ్దాలుగా ఆహారం కోసం మాత్రమే పెంచే ఇంటి తోట,** ఆధునిక కాలంలో అలంకరణప్రాయంగానూ మారింది. ఏదేమైనప్పటికీ చిన్నాపెద్దా అంతా తోటపనిలో పాలుపంచుకుంటున్నారు. గార్డెనింగ్‌తో శారీరక ప్రయోజనాలతో పాటు, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అధ్యయనాలూ చెబుతున్నాయి.

.. మొక్కల చుట్టూ తిరుగుతూ పని చేయడం వల్ల మనకు తెలియకుండానే శరీరానికి చిన్నపాటి వ్యాయామం అయిపోతుంది. మట్టి తవ్వినప్పుడూ, వంగినపుడూ, మల్చ్ చేసేటప్పుడు, తేలికపాటి బరువు ఎత్తడం వంటివి అన్నీ మన శరీరానికి ఎంతో మేలుచేస్తాయి. ఇంటి తోటలో సమయం గడపడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో ఎక్కడైనా వాపులు ఉంటే తగ్గుతాయి కూడా.. స్వచ్ఛమైన గాలి పెరగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసన్ పేర్కొంటోంది. తోటపనివల్ల విటమిన్-డి శాతం పెరుగుతుంది. జీవక్రియ కూడా మెరుగవు తుంది. నాడీవ్యవస్థ బలంగా మారు తుంది. ఇది పిల్లల్లో ఎముకల అభివృద్ధికీ, పెద్దవారిలో ఎముకలను




బలోపేతం చేయంలోనూ తోడ్పడుతుంది. అంతేనా ఆరు బయట, బాల్కనీ, పోర్టి కోల్లో తోటను పెంచేవారిలో సూర్యకాంతి కారణంగా మెల టోనిన్ ఉత్పత్తవు తుందట. తద్వారా సెరటోనిన్ ఉత్పత్తి పెరిగి నిద్రకు దోహదపడుతుంది.. ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (పియన్‌ఎయస్) ప్రకారం తోటమట్టి నుంచి వచ్చే పరిమళాలకు కూడా కొన్ని దీర్ఘకాలిక రోగాలను నియంత్రణ చేయగల శక్తి ఉందట. పెద్దపేగు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుతుంది. తోటమట్టిలో ఉండే మంచి బ్యాక్టీరియా ఒత్తిడిని తగ్గిస్తుంది.

# నాణ్యతను తేల్చేస్తుంది !

**వర్షాకాలంలో.. ఆకుకూరలు, కాయగూరలు, చేపలు, మాంసాహారంపై** బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందుతూ ఉంటుంది. అందుకే ఫ్రిజ్‌లోంచి తీసిన వెంటనే లేదా బజారు నుంచి తెచ్చిన వెంటనే వండేయడానికి సిద్ధపడిపోకుండా కాస్త వాటి నాణ్యతను ఆరాతీయండి. అదెలా అంటారా? ఇందుకోసం డిజిటల్ ఫుడ్ టెస్టర్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మాంసం, పండ్లు, కాయగూరలని ఈ టెస్టర్‌తో గుచ్చి చూస్తే చాలు. ఇందులో మెతాదుకు మించి క్రిమిసంహారాల వాడకం ఉంటే ఆ విషయాన్ని తెరపై చూపిస్తుంది. అలాగే నీళ్ల పరిశుభ్రతనూ చిటికెలో చెప్పేస్తుంది. ఇవేకాదు బ్యాక్టీరియా వంటివి ఉంటే వాటినీ పసికట్టేస్తుంది.






## ఛాంపియన్ జట్టుపై కోట్ల వర్షం

### టీమిండియాకు రూ.20 కోట్లు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ఛాంపియన్‌కు ప్రైజ్ మనీ మొత్తాన్ని భారీగా అందుకుంది. విశ్వ విజేత టీమిండియాకు 20 కోట్ల రూపాయలు దక్కాయి. ఈ 9వ ఎడిషన్‌కు మొత్తం 11.25 మిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు 93.50 కోట్ల రూపాయలు) మేర ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రైజ్ మనీగా ఉంచింది. ఇందులో వరల్డ్ కప్ ఛాంపియన్ అయిన భారత్ జట్టుకు 2.45 మిలియన్ డాలర్లు (20 కోట్ల రూపాయలు) బహుమతిగా అందించింది. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఛాంపియన్ జట్టుకు ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందచేయడం ఇదే తొలిసారి. ఇక రన్నరప్ జట్టు, అంటే ఫైనల్‌లో ఓడిన దక్షిణాఫ్రికా జట్టుకు 1.28 మిలియన్ డాలర్లు (10.64 కోట్ల రూపాయలు) దక్కాయి. దీంతో పాటు సెమీ ఫైనల్స్‌కు చేరిన ఇంగ్లండ్‌కు 6.5 కోట్ల రూపాయలు లభించాయి. అదే సమయంలో ఫైనల్స్‌కు చేరిన ఆఫ్గనిస్థాన్‌కు అదే మొత్తంలో ప్రైజు మనీ లభించింది. కాగా టోర్నీలో పాల్గొనే జట్టుకు కనీసం 2 కోట్ల రూపాయలు అందచేస్తారు. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్లకు 6.54 కోట్ల రూపాయలు లభిస్తాయి. సూపర్-8 దశ నుండి నిష్క్రమించిన 4 జట్లుకు 3.17 కోట్ల రూపాయలు ఇవ్వనున్నాయి. 9,10,11,12 స్థానాల్లో అన్న జట్లకు 2 కోట్ల రూపాయలు, 13 నుండి 20వ ర్యాంక్‌లో నిలిచిన జట్లకు 1.87 కోట్ల రూపాయలు ఇస్తారు. సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మినహా తమ మ్యాచ్‌లలో గెలిచిన జట్లకు దాదాపు 26 లక్షల రూపాయలు అదనంగా ఇవ్వనున్నారు.

## తొలి ట్రోఫీతో ఎంటర్.. రెండో ట్రోఫీతో సెండాఫ్



### 17 యేళ్ల టీ 20 కెరీర్‌కు రోహిత్ గుడ్‌బై

### భారత్ క్రికెట్‌లో ముగిసిన ఒక శకం

**ఢిల్లీ:** విశ్వ విజేత టీమిండియా సారధి రోహిత్‌శర్మ 17 ఏళ్ల టీ 20 కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్ ఫస్ట్ టోర్నీ 2007లో జరిగింది. ఈ టోర్నీ మొదటి ఎడిషన్‌లో ధోనీ నేతృత్వంలోని టీమిండియా తొలిసారిగా వరల్డ్ కప్ సాధించింది. అప్పటి నుండి ఛాంపియన్ కోసం 2వ ఎడిషన్ నుండి 9వ ఎడిషన్ వరకూ నిరీక్షిస్తూనే ఉంది. ఈ నేపధ్యంలో ఇప్పుడు ఆ నిరీక్షణ ఫలించి టీ 20 వరల్డ్ కప్-2024, 9వ ఎడిషన్‌లో ప్రపంచ విజేతగా రోహిత్ శర్మ కెప్టెన్సీలోని టీమిండియా రెండో సారి నిలిచింది. అయితే టీ20 వరల్డ్ కప్-2007ల ప్రారంభమైన ఫస్ట్ టోర్నీ ఛాంపియన్‌గా టీమిండియా అవతరించి టైటిల్‌ను దక్కించుకోకా, ఆ జట్టులో తొలిసారిగా రోహిత్ శర్మ స్థానం సంపాదించి అంతర్జాతీయ టీ 20లో ఎంట్రీ ఇచ్చాడు. వరల్డ్ కప్‌లో టీమిండియా తరపున ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో రోహిత్ శర్మ ఆడాడు. అప్పటి నుండి ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ఇప్పటి వరకూ 9 ఎడిషన్లు జరిగాయి. ఈ 9 ఎడిషన్లలో నూ ఫస్ట్ నుండి ఇంత వరకూ రోహిత్ శర్మ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో టీమిండియా తరపున ఆడాడు. కాగా 2013 నుండి గత 11 ఏళ్లలో భార్ జట్టు ఒక్క ఐసీసీ టైటిల్ కూడా గెలవ లేదు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ కెప్టెనీసలో టీమిండియా జట్టు ఫైనల్‌కు చేరుకుంది. కానీ ఓడిపోయింది. ఇప్పుడు 2024 టీ 20 ప్రపంచ కప్‌లో, అదే రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. టీమిండియాను విశ్వ విజేతగా నిలిపిన తర్వాత హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అంతర్జాయ టీ 20లకు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చాడు. అంతకు ముందు విరాట్ కోహ్లీ కూడా ఈ మ్యాచ్ తర్వాత అంతర్జాతీయ టీ 20 నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఆలౌ రౌండర్ రవీంద్ర జడేజా కూడా అంతర్జాతీయ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంటే ఈ ఫార్మాట్‌లో భారత్‌కు ఇప్పుడు ఒక శకం ముగిసిందనేది అర్థమవుతోంది. ఇక అన్ని ఐసీసీ టీ 20 ప్రపంచ కప్‌లు ఆడిన ఏకైక భారత్ ఆటగాడు రోహిత్ శర్మ. అతను 2007 వరల్డ్ కప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆ తర్వాత ఇప్పుడు 2024లో అతని కెప్టెన్సీలో టీమిండియా టోర్నీని గెలుచుకుంది. అంటే 2007 వరల్డ్ కప్ ఛాంపియన్ సాధించిన టీమిండియా జట్టులో ఎంటరైన రోహిత్ శర్మ 2024లో కెప్టెన్‌గా టీమిండియాను నడిపించి మరోసారి వరల్డ్ ఛాంపియన్‌ను చేశాడు. ఈ దీంతోనే అంతర్జాతీయ టోర్నీలకు సెండాఫ్ చెప్పడం విశేషం. రోహిత్‌శర్మ తన లాంగ్ కెరీర్‌లో మొత్తం 159 టీ 20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 4,231 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధికంగా 5 సెంచరీలు చేసిన రికార్డు కూడా అతని పేరిట ఉంది. టీ 20 ఇంటర్నేషనల్‌లో రోహిత్ మొత్తం 32 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇప్పుడు ఈ చారిత్రక రికార్డుతో తన ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాడు.



## ప్రపంచ కప్‌లో హీరో హార్ధిక్

### ట్రోలింగ్ చేసిన వారే ప్రశంసలు.. ఎమోషనల్ జర్నీ

**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9లో టిమిండియా ఛాంపియన్‌గా నిలవడం వెనుక హార్ధిక్ పాండ్య కీలకమయ్యాడు. దీంతో ఇప్పుడు అతడే నిజమైన హీరో అంటూ అన్ని వైపుల నుండి ప్రశంలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ టీ 20 ప్రపంచ కప్‌లో భారత్ క్రికెట్ స్టార్, ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్యఎమోషనల్ జర్నీ చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. రోహిత్ శర్మ స్థానంలో ముంబై ఇండియన్ టీమ్‌కు కెప్టెన్‌గాపగ్గాలు చేపట్టిన హార్ధిక్ తొలిమ్యాచ్‌నుండే ట్రోలింగ్‌కు గురయ్యాడు. ఓవైపు కెప్టెన్‌గా, మరోవైపు బ్యాటర్‌గా ఘోరంగా విఫలమవుతున్నాడని పెద్ద ఎత్తున, దారుణంగా ట్రోల్ చేశారు. చివరకు తన జట్టులోనే కొందరు సహాయ నిరాకరణ కూడా చేశారు. దీనికి తోడు వ్యక్తిగతంగా హార్ధిక్ జీవితం అంత సాఫీగా లేదు. ఈ నేపధ్యంలో టీ 20 వరల్డ్ కప్-2024కు ముందు పాండ్య తీవ్ర ఒత్తిడిలో కనిపించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల విఫలం కావడంతో ఒక దశలో పాండ్యకు వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కడం అనుమానంగా మారింది. అయితే జట్టు యజమాన్యం అతని మీద నమ్మకం ఉంచడమే కాకుండా ఏకంగా వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. దీంతో మరో సారి నెటిజెన్లు పాండ్యపై నెగెటివ్ కామెంట్స్ చేశారు. వైస్ కెప్టెన్సీ ఇచ్చి తప్పు చేశారనే ట్రోలింగ్స్ ఎదుర్కొన్నాడు. అయితే వీటన్నింటినీ దిగమింగి, ధైర్యంగా ఎదుర్కొంటూ తనపై చేస్తున్న విమర్శలు, కామెంట్లు, ట్రోలింగ్‌కు చెక్ పేట్టేశాడు. టీ 20 వరల్డ్‌కప్‌లో అదరగొట్టాడు. కీలక సమయంలో బ్యాటింగ్, బౌలింగ్‌లో తన సత్తా చాటుతూ ఆల్ రౌండర్ పదానికి న్యాయం చేశాడు. బౌలింగ్‌లో 4 ఓవర్ల కోటా పూర్తి చేసిన పాండ్య, బ్యాటింగ్‌లోనూ రాణజంచి భారత్ వరల్ కప్ గెలవడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ముఖ్యంగా సూపర్-8లో హార్ధిక్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆఫ్గనిస్థాన్‌పై జరిగిన తొలి మ్యాచ్‌లో 24 బంతుల్లో 32 కీలకమైన పరుగులు చేశాడు. ఇక బంగ్లాదేశ్‌పై జరిగిన మాయచ్లఓ 27 బంతుల్లో 50 పరుగులు చేసి టీమిండియా భారీ స్కోర్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. బౌలింగ్‌లోనూ రాణిస్తూ 11 వికెట్లు పడగొట్టాడు. ఇక వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయే దశలో క్లాసన్ వికెట్ పడగొట్టి మ్యాచ్‌ను యూ టర్న్ చేశాడు. ఇక చివరి ఓవర్లో మిల్లర్ లాంటి బ్యాటర్‌ను కంట్రోలు చేసి 16 పరుగులను డిఫెండ్ చేశాడు. భాతర్ విశ్వ విజేతగా నిలిచిన తర్వాత ఎమోషనల్ కంట్రోల్ చేసుకోలేక చిన్న పిల్లాడిలా గ్రౌండ్‌లోనే కంట తడి పెట్టుకున్నాడు.

## ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌లో భారత్‌కు పతకాల పంట



**ఢిల్లీ:** ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్లు అసాధరారణ ప్రతిభను ప్రదర్శించి పతకాల పంట పండించారు. జోర్డాన్‌లోని అమ్మన్ వేదికగా అండర్‌న-23 విభాగంలో జరిగిన ఈ టోర్నీలో భారత్ రెజ్లర్లు తమ సత్తా చూపించారు. ఈ టోర్నీలో పోటీ పడ్డ ముగ్గురు మహిళలు 3 బంగారు పతకాలు సాధించగా, గ్రీక్ రోమన్‌లో బరిలోకి దిగిన పురుష రెజ్లర్లు, రజత, కాంస్యాలతో మెరిశారు. మహిళల 50 కిలోల విభాగంలో మీనాక్షి స్వర్ణం సాధించగా, పుష్ప యాదవ్, ప్రియా మాలిక్ పసిడి పతకాలు దక్కించుకున్నారు. కాగా అండర్-17 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లర్లు 4 స్వర్ణాలు, 2 రజతాలు, 5 కాంస్యాలతో సహా 11 పతకాలతో ఆకట్టుకున్నారు. మొత్తం 4 స్వర్ణ పతకాలను సాధించడం ద్వారా భారత్ మహిళల జట్టు ఆధిపత్యం చెలాయించింది. 46 కేజీల విభాగంలో దీపాంషి, 53 కేజీల విభాగంలో ముస్కాన్, 61 కేజీల విభాగంలో రజనిత, 69 కేజీల విభాగంలో మాన్సీ లూథర్‌కు స్వర్ణ పతాకాలు లభించాయి. అలాగే 40 కేజీల మహిళల విభాగంలో రాజా బాలా, 55 కేజీల పురుషుల విభాగంలో సమర్థ్ గజానన్ మ్హాకవేకు రజత పతకాలు, పురుషుల రెజ్లర్లలో 65 కేజీల విభాగంలో ఆకాష్, 71 కేజీల విభాగంలో సచిన్ కుమార్, 48 కేజీల విభాంలో బికాష్ కచ్చప్‌కు కాంస్య పతకాలు లభించాయి.

## టెస్టు మూడో రోజు 232 రన్స్‌తో దక్షిణాఫ్రికా

### టీమిండియా దెబ్బకు విలవిల్లాడిన సఫారీలు

**ఢిల్లీ:** సొంత గడ్డపై జరుగుతున్న ఏకైక మహిళా టెస్టులో టీమిండియా బౌలర్లు దక్షిణాఫ్రికా బ్యాటర్లను నియంత్రించారు. ఇందులో భాగంగా భారత్ మహిళా జట్టు దెబ్బక దక్షిణాఫ్రికా బ్యాటర్లు విలవిల్లాడారు. కెరీర్‌లోనూ సంచలన బౌలింగ్‌తో పర్యాటక జట్టును కుప్పకూల్చింది. స్పిన్నర్ రానా విజృంభణతో సఫారీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం టెస్టు మూడో రోజు ఆదివారం ఫాలో ఆన్ ఆడిన దక్షిణాఫ్రికా జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. అయితే సునే లస్ 109 పరుగులతో సెంచరీ చేసి కదం తొక్కగా, లారా వోల్వార్డ్ 93 పరుగులు, కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. దాంతో ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 232 పరుగులు చేసింది. ఇంకా 105 పరుగులు వెనకబడి ఉంది. రెండో రోజు బ్యాటర్లు కొండంత స్కోర్ అందించగా, బౌలర్లు తమ ప్రతాపం చూపించారు. స్పిన్నర్ స్నేహ్ రానా (8/77) కెరీర్ బెస్ట్ స్పెల్‌తో దక్షిణఫ్రికా నడ్డి విరిచింది. దాంతో ఫాలో ఆన్ ఆడిన సఫరీలు రెండో ఇన్నింగ్స్‌లో పట్టుదల కనపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో అర్థ శతకంతో మెరిసిన సునే లస్ 109 పరుగులు చేసి మరోసారి దక్షిణాఫ్రికా జట్టుకు ఆపద్బాంధవురాలైంది. టీమిండియా బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న సునే సెంచరీతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. ఆమె అండగా కెప్టెన్ లారా వోల్వార్డ్ 93 పరుగులతో నాటౌట్‌గా కీలక భాగస్వామ్యం నిర్మించింది. రెండో వికెట్‌కు 190 పరుగులు చేసిన ఈ జోడీని హర్మన్ ప్రీత్ విడదీసింది. ఆ తర్వాత ఆల్ రౌండర్ మరిజానే కాప్ 15 పరుగులతో నాటౌట్‌గాకు తోడు, లారాలు జాగ్రత్తగా ఆడారు. దీప్తి శర్మ రెండు క్యాచ్‌లు నేలపాలు




చేయడంతో బంతికి పోయిన ఈ ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. కాగా తొలి ఇన్నింగ్స్‌ను హర్మన్ ప్రీత్ కౌర్ సేన 603 వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. సఫారీలను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ 205 పరుగులతో డబుల్ సెంచరీ చేసి రికార్డులు బద్దలు కొట్టింది. వన్డే సిరీస్‌లో రెండుసెంచరీలతో మెరిసిన స్మృతి మంధానా 149 పరుగులతో సుదీర్ఘ ఫార్మాంట్‌లోనూ సఫారీలను బాదేసింది. ఈ జోడీ 192 పరుగుల రికార్డు భాగస్వామ్యంతో బిత్తరపోయిన దక్షిణాఫ్రికా బౌలర్లను జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 69 పరుగులు, రీచా ఘోష్ 86 పరుగులతో మరింత మైండ్ వాష్ చేశారు. క్రీజులో పాతుకుపోయిన ఈ ముగ్గురూ అర్థ సెంచరీలతో జట్టుకు కొండంత స్కోర్ అందించారు.

## లిస్టెడ్ కంపెనీల లాభాలు ఓకే..డివిడెండ్లు నో..

**ముంబై, జూన్ 30:** దేశీయ లిస్టెడ్ కార్పొరేట్లు గతేడాది (2023-24)కి డివిడెండ్లను ప్రకటించడంలో ఆచితూచి అడుగేస్తున్నాయి. దీంతో సగటున అంతకుముందుతో పోలిస్తే డివిడెండ్ చెల్లింపులు 4.7శాతం తగ్గింది. రూ.4.03లక్షల కోట్లను పంచిపెట్టాయి. అయితే 2022-23లో సరికొత్త రికార్డును లిఖిస్తూ చెల్లించిన రూ.4.23 లక్షల కోట్లతో పోలిస్తే తక్కువే. ఇక నికర లాభాల విషయానికి వస్తే గతేడాది వార్షికంగా 30శాతం వృద్ధితో రూ.14.75 లక్షల కోట్లను ఆర్జించాయి. ఇవి చరిత్రాత్మక గరిష్టం కాగా, 2022-23లో రూ.11.36 లక్షల కోట్ల నికర




లాభాన్ని సాధించాయి. కరోనా మహమ్మారి తదుపరి గత మూడేళ్లుగా దేశీయ కార్పొరేట్ లాభాలు రెండంకెల స్థాయిలో వృద్ధి చెందుతూ వస్తున్నాయి. దీంతో డివిడెండ్ చెల్లింపులు కూడా 2020-23 కాలంలో వార్షిక పద్ధతిన 29.5 శాతం చొప్పున ఎగశాయి. వార్షిక చెల్లింపులు 2023కల్లా 4.23లక్షల కోట్లకు జంప్ చేసింది. 2020లో ఇవి రూ.1.95లక్షల కోట్లు మాత్రమే. ఇదే కాలంలో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికర లాభం దాదాపు 34శాతం దూసుకెళ్లాయి. అయినప్పటికీ గతేడాది లాభాల పంపకం డీలాపడడం విశేషం. గత మూడేళ్లతో పోలిస్తే ఈక్విటీ డివిడెండ్ల చెల్లింపులు కొవిడ్-19కు ముందు తక్కువగానే నమోదయ్యాయి. 2017-20 కాలంలో లిస్టెడ్ కంపెనీల ఈక్విటీ డివిడెండ్ల పంపకం వార్షికంగా కేవలం 3శాతం వృద్ధిని అందుకుంది. దీంతో 2017లో నమోదైన రూ.1.78 లక్షల కోట్ల డివిడెండ్లు 2020 కల్లా రూ.1.95 లక్షల కోట్లకు మాత్రమే బలపడ్డాయి. ఇందుకు నికర లాభాలు నీరసించడం కారణ మైంది. 2017లో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికరలాభం రూ.4.81లక్షల కోట్లుకాగా, 2020కల్లా రూ.4.75లక్షల కోట్లకు పరిమితమైంది. కాగా ప్రస్తుతానికి వస్తే గత ఐదేళ్లలో తొలిసారి వార్షికంగా డివిడెండ్ పేఔట్ రేసియో గతేడాది తగ్గింది. ఇది ఇంతకుముందు 2019లోనూ పేఔట్‌లో క్షీణత నమోదైంది. 2018లో రూ.1.87 లక్షల కోట్లు కాస్తా 2019లో రూ.1.85 లక్షల కోట్లకు బలహీనపడింది. గతేడాది లాభాలు, డివిడెండ్లు వ్యతిరేక దిశలో నమోదయ్యాయి. గత 9యేళ్లలోనే కనిష్టంగా డివిడెండ్ పేఔట్ నిష్పత్తి 27శాతానికి పరిమితమైంది. 2023లో ఇది 37శాతం కాగా, 2020లో ఆల్‌టైమ్ గరిష్టం 41శాతానికి చేరింది. సగటున పేఔట్ రేషియో నీరసించడానికి మార్కెట్ విశ్లేషకులు కొన్ని కారణాలను ప్రస్తావిస్తున్నారు. గతేడాది కొన్ని కీలక రంగాలలో కార్పొరేట్ ఆర్జన మందగించింది. దీంతో కొన్ని కంపెనీలు నగదును అంతర్గత వనరుల కోసం పక్కన పెట్టుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నిపుణులు తెలియచేశారు. పిఎస్‌యూ బ్యాంకులు, చమురు కంపెనీలు అధిక లాభాలను ఆర్జించగా, అధిక డివిడెండ్లు పంచే ఐటి, ఎఫ్‌ఎంసిజి తదితర రంగాలలో డిమాండ్ తగ్గింది.

## టెక్ కంపెనీల్లో కొనసాగుతున్న లేఆఫ్స్..

**న్యూఢిల్లీ, జూన్ 30:** దేశీయ ఐటి కంపెనీల్లో బయటకు తెలియకుండా చాలా తంతు కొనసాగుతోంది. దీంతో చాలా మంది టెక్కీలు ప్రభావితం అయ్యారని తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇది మిగిలిన టెక్ ఉద్యోగులను కూడా ఆందోళనల్లోకి నెట్టేస్తోంది. దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీలైన టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ సహా మొదలైన కంపెనీల వ్యాపారం ఆందోళనకర స్థాయిలకు దిగజారింది. కొత్త ప్రాజెక్టులు, పెద్ద ప్రాజెక్టులు లేకపోవడంతో ఉద్యోగుల తొలగింపులు గుట్టుచప్పుడు కాకుండా టెక్ కంపెనీలు 2023-24ఆర్థిక సంవత్సరంలో కొనసాగించాయి. గ్లోబల్ టెక్ కంపెనీల్లో తొలగింపుల మ్యాటర్ పెద్ద చర్చకు దారితీయగా, దేశీయ ఐటి కంపెనీల్లో ఇది సైలెంట్‌గా జరిగిపోయింది. గడచిన ఆర్థిక సంవత్సర కాలాన్ని పరిశీలిస్తే గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలు కూడా సిలికాన్ వ్యాలీలో భారీ ఎత్తున తమ ఉద్యోగుల తొలగింపులు చేపట్టాయి. దీంతో వేలాది మంది తమ ఉద్యోగులను కోల్పోయిన విషయం విదితమే.




ఆర్థిక మందగమనం, ఆటోమేషన్, కంపెనీల ఖర్చుల మదింపు తొలగింపులకు దారితీశాయని తెలుసోనతంది. ఇక్కడ గ్లోబల్ కంపెనీలు లేఆఫ్స్ బాహాటంగా చేపడుతుంటే, ప్రముఖ భారతీయ టెక్ కంపెనీలు వీటిని రహస్యంగా కొనసాగిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. తమకు అక్కర్లేదు అనుకున్న ఉద్యోగులను సదరు కంపెనీలు తొలగించడం లేదా వారిని రాజీనామా చేయాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దాదాపు 20వేల మంది టెక్ నిపుణులు ఉద్యోగాలను కోల్పోయినట్లు ఆల్ ఇండియా ఐటి అండ్ టెక్ ఎంప్లాయిస్ యూనియన్ అంచనా వేసింది. తగ్గింపుకు ముందు తమ కంపెనీలో ఇతర చిన్న ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. దీంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. అలాగే చాలా కంపెనీలు తమ తమ కార్యాలయసమయాన్ని 10-12గంటల నుంచి 14-16 గంటలకు పెంచాయి. దీంతో ఉద్యోగులపై ఒత్తిడి పెరిగిపోతోంది. అంతేకాకుండా ఉద్యోగులు భరించలేని పనిభారాన్ని కంపెనీలు మోపుతున్నాయనేఆరోపణలున్నాయి. ఇలాంటి చర్యల వల్ల ఉద్యోగులే విధులకు దూరమవుతున్నారని అంటున్నారు.

## వాణిజ్యం

## ఎలక్ట్రిక్ వాహనాలకు బిఐఎస్ కొత్త ప్రమాణాలు..

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రస్తుతం భారతీయ ఆటోమొబైల్ మార్కెట్ అంతా ఎలక్ట్రిక్ వాహనాల వైపు చూస్తోంది. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు కూడా పెద్ద ఎత్తున మన రోడ్లపై చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ వాహనాల భద్రత విషయంలో చాలా మందికి అనుమానాలున్నాయి. ముఖ్యంగా బ్యాటరీలు పేలుతున్న సంఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో అందరికీ వీటి భద్రతపై సందేహాలు నెలకొన్నాయి. అంతేకాకుండా ఇప్పటి వరకూ వాటికి క్రాష్ టెస్టులు కూడా ఎప్పుడు నిర్వహించలేదు. ఈ క్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) చర్యలకు ఉపక్రమించింది. ఎలక్ట్రిక్ వాహనాల భద్రత, నాణ్యతను పెంచే లక్ష్యంతో రెండు కొత్త ప్రమాణాలను తీసుకొచ్చింది. అవి 'ఐఎస్ 18590:2024' 'ఐఎస్ 18606:2024. ఇవి ఎలక్ట్రిక్ వాహనాల కీలకమైన భాగాల భద్రత, నాణ్యతతో పాటు పవర్ ట్రెయిన్‌పై దృష్టిసారిస్తాయి. ఈ రెండు కొత్త ప్రమాణాలు మూడు విభాగాల్లోని వాహనాలకు వర్తిస్తాయి. అవి ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, గూడ్స్ ట్రక్కులు మూడు కేటగిరీల కింద ఉన్న అన్ని ఈవీలు కఠినమైన భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని బిఐఎస్ నిర్ధారిస్తుంది. ఈ కొత్త ప్రమాణాలు బ్యాటరీల భద్రత, పనితీరును నొక్కి చెప్పారు. అవి శక్తివంతమైనవి, సురక్షితమైనవి అని నిర్ధారిస్తాయి. దేశవ్యాప్తంగా ఈ-కార్ట్‌లు, ఈ-రిక్షాలకు ఆదరణ పెరుగుతుండడంతో ఇవి ఈవీలకు వేగంగా మారుతున్నాయి. ఇవి క్రార్లు, ట్రక్కుల కన్నా ఎక్కువగా ఉంటాయని బిఐఎస్ అభిప్రాయపడింది. దీనిని పరిష్కరించడానికి, బిఐఎస్ ఐఎస్ 18294: 2023ని ప్రవేశపెట్టింది. ఇది ప్రత్యేకంగా ఈ-రిక్షాలు, ఈ-కార్ట్‌ల భద్రతా ప్రమాణాల కోసం ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రమాణాలు నిర్మాణం నుంచి కార్యాచరణ వరకు వివిధ అంశాలు కవర్ చేస్తాయి. డ్రైవర్లు, ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయి. తాజా చేర్పులతో, బిఐఎస్ ఇప్పుడు ఛార్జింగ్ సిస్టమ్‌లతో సహా ఎలక్ట్రిక్



వాహనాలు, వాటి ఉపకరణాలకు సంబంధించి మొత్తం 30అంశాలలో కొత్త ప్రమాణాలను నిర్ధారించింది. బిఐఎస్ గతంలోనే ప్రమాణిక ఛార్జింగ్ ప్రొటోకాల్‌ని ప్రవేశపెట్టింది. అంతకుముందు సెప్టెంబర్ 1, 2022, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలకు ఈవీ బ్యాటరీ పరీక్ష ప్రమాణాల ఏఐఎస్-156, నాలుగు చక్రాల కోసం ఏఐఎస్-038కి సవరణలను జారీచేసింది. కొత్త ఏఐఎస్-156, ఏఐఎస్-038 ప్రమాణాలను వాహన తయారీకి అవసరమైన సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది.

## ఆన్‌లైన్ స్కామ్‌ల రక్షణకు 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్'

**ముంబై, జూన్ 30:** ప్రముఖ కాలర్ ఐడి సంస్థ ట్రూకాలర్ కొత్తగా ఒక ఫీచర్‌ను తీసుకొచ్చింది. వినియోగదారులను ఆన్‌లైన్ స్కామ్‌ల నుంచి రక్షించడానికి ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్' పేరుతో పిలుస్తారు. ఈ కొత్త పాలసీని తీసుకున్న వారు, ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి రూ.10వేల వరకు కవరేజ్ లభిస్తుంది. అయితే ఇది ప్రస్తుతం ట్రూకాలర్ వార్షిక ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లకు మాత్రమే అందుబాటులో ఉందఇ. ఈ పాలసీని ఆండ్రాయిడ్,



ఐఓఎస్ రెండింటిలోనూ ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు. మొదట ఇది ఇండియాలో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలో మిగతా దేశాల్లో వినియోగదారులకు లభిస్తుంది. భారతీయ యూజర్లకు ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ కల్పించడానికి హెచ్‌డిఎఫ్‌సి ఎర్గోతో కలిసి ఈ పాలసీని తీసుకొచ్చినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. దీనిని నేరుగా ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు. వినియోగదారులు పాలసీని యాక్టివేట్ చేసుకున్న తర్వాత ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి కవరేజ్ కింద రూ.10వేలు లభిస్తాయని అధికారులు తెలిపారు. ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లను డిజిటల్ మోసాల నుంచి రక్షించడానికి ఇది బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## చిక్కుల్లో క్వాంట్ ఫండ్స్ హౌస్..

**ముంబై, జూన్ 30:** ఫైనాన్షియల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఇటీవల జరిపిన సెర్చ్ ఆపరేషన్స్‌లో క్వాంట్ ఫండ్ హౌస్ చిక్కుల్లో పడింది. సదరు సంస్థపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఈ నేపథ్యంలో పలువురు ఆయా స్కీమ్స్‌లో పెట్టిన తమ పెట్టుబడిని తిరిగి తీసుకునేందుకు ఎగబడుతున్నారు. ఇది కాస్తా మార్కెట్లలో గందరగోళానికి దారితీస్తోంది. పలువురు క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్స్ ప్రస్తుతం ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫ్రంట్ రన్నింగ్ కేసులో సెబి దర్యాప్తు తర్వాత 3 రోజుల్లోనే సుమారు 1,400 కోట్ల విలువైన పెట్టుబడులను రీడీమ్ చేసుకున్నారు. అంతేకాకుండా సంస్థకు చెందిన వివిధ స్కీమ్‌లలో తాజా పెటుట్బడులు, సిప్‌లను ప్రారంభించాలా లేదా అనే సందేహిస్తున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న వాటిని కూడా నిలిపివేసేందుకు సిద్ధమవుతున్నారు. పెట్టుబడులను




రిడీమ్ చేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం. అది ఇన్వెస్టర్ అవసరాలపై పూర్తిగా ఆధారపడి ఉంటుంది. అయితే ఇప్పటికే ఉన్న పెట్టుబడులను కొనసాగించడం మంచి విధానం. పరిస్థితిపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఇన్వెస్టర్లు సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు అని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ప్రతినిధి అన్నారు. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో ఇదే మొదటి ఫ్రంట్ రన్నింగ్ కేసు కాదని కూడా గుర్తుచేశారు. రెండేళ్ల క్రితం మరో పెద్ద ఎఎంసి విషయంలోనూ ఇలాగే జరిగినట్లు చెప్పారు. అయితే ఇప్పుడు ఆ ఫండ్ హౌస్ బలంగా బౌన్స్ అవుతుందని స్పష్టం చేశారు. ఎక్కువ కాలం ఇన్వెస్ట్‌మెంట్‌లో కొనసాగే వారు మంచి రాబడిని సొంతం చేసుకోవచ్చన్నారు. ఈ తరహా వ్యవహారాలు సర్వసాధారణమైనప్పటికీ, మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ భారీగా నియంత్రించబడుతుందని వివరించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.